ఆకాశంలో సగం / గత వారం రోజుల్లో వరల్డ్ న్యూస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నల్లగొండ : fb.com/vaartha
PUBLISHED FROM NALGONDA,HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 162 పేజీలు : 10+4 వెల : 6.50

పంచాయతి ఎన్నికల్లో తృణమూల్ జోరు 5లో
వ్యవసాయానికి 3 గంటల ఉచిత కరెంటు చాలు: రేవంత్ 7లో

# పంచాయతి కార్యదర్శుల క్రమబద్ధీకరణ

ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం కెసిఆర్ నిర్ణయం

**రాష్ట్రంలో 9,350 మంది జూ. పంచాయతి కార్యదర్శులు**

**ప్రొబేషన్ పూర్తయిన వారికి నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణ**



మంగళవారం సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై11:** తెలంగాణలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు గుడ్‌న్యూస్ చెప్పారు. పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అభినందనీయమని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామాలతో పోటీపడి తెలంగాణ పల్లెలు సాధించిన జాతీయ అవార్డుల్లో వారి కృషి ఇమిడి ఉన్నదని తెలిపారు. సాధించిన దానితో సంతృప్తిని చెంది అలసత్వం వహించకూడదని, తెలంగాణ పల్లెలు మరింతగా గుణాత్మక మార్పు చెంది,ప్రజల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చెందే దిశగా పంచాయతీ కార్యదర్శుల నిరంతర కృషి కొనసాగుతూనే ఉండాలని సిఎం ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో తమ నాలుగు సంవత్సరాల శిక్షణా కాలాన్ని పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను,నిర్దేశించిన నిబంధనల మేరకు వారి పనితీరును పరిశీలించి,క్రమబద్ధీకరించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారంనాడు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతను కాపాడేందుకు బాధ్యతాయుతంగా వ్యవహరించడం, మొక్కలు ≫2



# కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

## బండి, సోయం, లక్ష్మణ్‌లలో ఒకరికి ఛాన్స్!

## ఎపి నుంచి సిఎం రమేష్‌కు స్థానం!

## పరిశీలనలో జివిఎల్ పేరు కూడా..

### కేబినెట్ సమావేశం అనంతరం ప్రకటించే అవకాశం

**న్యూఢిల్లీ, జులై 11, ప్రభాతవార్త:** కేంద్ర కేబినెట్ సమావేశం మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన జరుగుతుంది. బుధవారం నుంచి మోది విదేశీ పర్యటనకు వెళ్లనున్న దృష్ట్యా మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. 2021 జులై 7వ తేదీన జావదేకర్, రవిశంకర్ ప్రసాద్ సహా 12 మంది మంత్రులును తొలగించి 36 మందికి స్థానం కల్పించారు. అప్పటి నుంచి మంత్రివర్గంలో ఎటువంటి మార్పులు చేయలేదు. దీనితో ఈసారి తప్పనిసరిగా మార్పులుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. ఈసారి 22 మందిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తారని తెలుస్తోంది. దీనికి అనుగుణంగానే మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాలు సుధీర్ఘ మంతనాలు సాగిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకుచెందిన నేతలతో సమావేశాలు నిర్వహించి మంత్రివర్గ మార్పులు, చేర్పులపై సమీక్షిస్తున్నారు. దీనితో ఎవరికి మంత్రివర్గంలో స్థానం లభిస్తుంది, ఎవరికి ఉద్వాసన పలుకుతారన్న దానిపై ఊహాగానాలు చోటుచేసుకుంటున్నాయి. ఆశావహులు తమకు ఈసారి ఛాన్స్ తప్పనిసరిగా లభిస్తుందని అంచనాలు వేసుకుంటున్నారు. ఇటీవల పలురాష్ట్రాల్లో పార్టీసంస్థాగత మార్పులు ≫2



## రాజయ్యపై కెటిఆర్ సీరియస్

**తీవ్ర పరిణామాలుంటాయని మంత్రి హెచ్చరిక**

ప్రగతి భవన్‌లోకి అపాయింట్‌మెంట్ ఇవ్వని సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై11:** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో సీనియర్ నేతల నడుమ జరుగుతున్న మాటల యుద్ధంపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్రంగా స్పందించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రగతిభవన్‌లో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యతో కెటిఆర్ సమావేశమై ఈ అంశంపైనే ప్రధానంగా చర్చించారు. గత ≫2

## 'స్థానిక' ఎన్నికలెప్పుడు?: ప్రశ్నించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై11:** తెలంగాణలో ఖాళీగా ఉన్న స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఎప్పట్లోగా ఎన్నికలు నిర్వహిస్తారో ఈనెల 28లోగా చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న పిల్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. 220 పంచాయతీలు,94 ఎంపీటీసీ, నాలుగు జెడ్పీటీసీ, 5364 వార్డులు, 344 ఉపసర్పంచి స్థానాలు ఖాళీగా ఉన్నాయని పిటీషనర్... ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై వివరణ ఇవ్వాలని మార్చిలోనే ప్రభుత్వానికి, ఎస్ఈడీసికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎప్పట్లోగా ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పేందుకు ప్రభుత్వం గడువు కోరడంతో విచారణను హైకోర్టు ఈనెల 28కి వాయిదా వేసింది.




## ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు

రేవంత్‌పై మండి పడ్డ మంత్రి కెటిఆర్ 7లో

**కాంగ్రెస్ వైఖరిపై భగ్గుమన్న మంత్రులు, బిఆర్‌ఎస్ నేతలు**

## ఇడి డైరెక్టర్ మిశ్రాకు 31తో ఉద్వాసన!

**'సుప్రీం' సంచలన ఆదేశం**

**న్యూఢిల్లీ, జులై 11:** దేశవ్యాప్తంగా విపక్షాల్ని కేంద్రం ఈడీ సాయంతో టార్గెట్ చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ సుప్రీంకోర్టు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చింది. ఈడీ డైరెక్టర్ ఎస్కె మిశ్రా పదవీ కాలం పొడిగిస్తూ కేంద్రం తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. చట్టప్రకారం ఇది చెల్లదని స్పష్టం చేసింది. ఇది2021లో తాము ఇచ్చిన తీర్పును ఉల్లంఘించేలా ఉందని తెలిపింది. జులై 31లోగా మిశ్రాతో రాజీనామా చేయించాలని కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసుల్ని ప్రధానంగా దర్యాప్తు చేస్తోంది. ఈడీ ప్రధానంగా విపక్షాల్ని టార్గెట్ చేస్తూ వరుసగా కేసులు నమోదు చేయడం, అరెస్టు చేయడం చేస్తోందని విపక్షాలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈడీ పరిధిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, ఆయాన పిటిషన్లను తోసిపుచ్చింది. దీనిపై విపక్షాల పోరాటం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో కేంద్రం ఈడీ డైరెక్టర్ ఎస్కె మిశ్రా పదవీకాలం పొడిగిస్తూఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి. మరోవైపు విచారణ ≫2



ఢిల్లీలోని యమునా నది పరిసరాల్లో భారీగా వరద నీరు చేరడంతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్న ప్రజలు

## హిమాచల్ వరదల్లో చిక్కుకున్న ఉస్మానియా డాక్టర్లు

**సురక్షితంగా రాష్ట్రానికి చేర్చాలని అధికారులను ఆదేశించిన మంత్రి హరీష్ రావు**

**క్షేమంగా ఉన్నట్లు మంత్రికి ఫోన్ చేసి చెప్పిన వైద్యులు**

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త** పర్యాటక ప్రాంతమైన కులు మనాలిని చూడటానికి వెళ్లిన ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు వరదల్లో చిక్కుకున్నారు.కులు మనాలితో పాటు ఇతర పర్యాటక ≫2

# ఇంకా తేరుకోని ఉత్తరాది

**భారీ వర్షాలతో వణికిపోతున్న హిమాచల్**

కొండచరియలు విరిగిపడి మరో నలుగురు మృతి

**ఢిల్లీలో మోకాలి లోతు నిలిచిన వరద నీరు**

**న్యూఢిల్లీ, జులై 11:** ఉత్తరభారతంలో మూడో రోజూ వర్షభీభత్సం కొనసాగింది. ఆకస్మిక వరదల్లో వాహనాలు, రహదారులు కొట్టుకుపోయాయి. పంటపొలాలు, నివాసప్రాంతాలు నీటమునిగాయి. వానల ప్రభావం హిమాచల్‌ప్రదేశ్‌పైనే ఎక్కువగా ఉంది. ఇళ్లుకూలి, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో ఇప్పటి వరకు 18 మంది, పంజాబ్, హర్యానాల్లో 9మంది, రాజస్థాన్‌లో ఏడుగురు, యూపిలో ముగ్గురు చనిపోయారు. దీంతో ఉత్తరాదివరదల్లో ఇప్పటిదాకా 37మంది చనిపోయారు. హిమాచల్‌లోని వివిధ ప్రాంతాల్లో 200 మంది ≫2





మంగళవారం హరిద్వార్‌లో రోడ్లపైకి చేరిన భారీ వరద నీటిలో అవస్థలు పడుతున్న జనం

## మిశ్రాకు 31తో ఉద్వాసన!

>> సందర్భంగా కేంద్రం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ ఆర్థిక అక్రమాలపై సమీక్ష నిర్వహిస్తున్న వేళ వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చీఫ్‌ను పదవి నుంచి తప్పిస్తే సమస్యలు వస్తాయని అభ్యంతరం తెలిపింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఆయన్ను ఈ నెల 31 వరకూ పదవిలో కొనసాగించేందుకు అభ్యంతరం లేదని పేర్కొంది. అలాగే మరో అధికారిని ఈడీ చీఫ్‌గా ఎంపిక చేయాలని సూచించింది. వాస్తవానికి 2018 నవంబర్‌లో మిశ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్‌గా నియమితులయ్యారు. రెండేళ్ల తర్వాత ఆయన 60 ఏళ్లు పూర్తికావడంతో పదవీ విరమణ చేయాల్సి ఉంది. కానీ 2020 నవంబర్‌లో కేంద్రం ఆయన పదవీకాలం పొడిగించింది. ఈడీ తీరుపై ఇప్పటికే పలు విపక్ష ప్రాంతీయ పార్టీలు, ప్రభుత్వాలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో ఈ నెలాఖరులోగా ఆయన తప్పుకోవడం ఖాయమైంది. అయితే కేంద్రం మరో అధికారిని నియమించేందుకు ప్రక్రియ చేపట్టాల్సి ఉంది.

# తేరుకోని ఉత్తరాది

>> పర్యాటకులు చిక్కుబడిపోయారు. ఢిల్లీలో యమునా నది ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తోంది. రికార్డు స్థాయిలో కురిసిన వర్షంతో ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో మోకాలి లోతు నీరు నిలిచిపోయింది. ప్రధాని మోదీ సీనియర్ మంత్రులు, అధికారులతో కలిసి ఉత్తరాదిన భారీ వర్షాలతో ఉత్పన్నమైన పరిస్థితులపై చర్చించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు స్థానిక యంత్రాంగాలతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ, సహాయక కార్యక్రమాలను చేపట్టాలని ప్రధాని కోరారని పీఎంఓ తెలిపింది. ప్రధాని మోదీ హిమాచల్, ఉత్తరాఖండ్ సీఎంలతో మాట్లాడి, అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపింది. హిమాచల్‌ప్రదేశ్‌లో కుండపోతగా వానలు కురుస్తున్నాయి. కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరో నలుగురు చనిపోయారు. సిమ్లా, కాల్కా హైవేలో కొంతభాగం కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సిమ్లా, కాల్కా మార్గంలో పట్టాలపై కొండచరియలు విరిగిపడటంతో రైళ్ల రాకపోకలను ఆపేశారు. రాష్ట్రంలో విద్యాసంస్థలకు మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. వాతావరణ శాఖ రాగల 24 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణంగా 120 రోడ్లపై రాకపోకలు బందయ్యాయని, 484 నీటి సరఫరా పథకాలపై ప్రభావం పడిందని అధికారులు తెలిపారు. జులై 1,9 తేదీల మధ్య సాధారణ వర్షపాతం 160.6మిల్లీమీటర్లకు మించి 69శాతం ఎక్కువగా 271.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎగువనున్న హర్యానాలోని హత్నికుండ్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో ఢిల్లీలో యమునా నదిలో వరద పెరుగుతోంది. నదిలో నీరు 206 మీటర్ల మార్కును దాటితే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చెప్పారు. ఎగువ రాష్ట్రాల నుంచి నీళ్లను విడిచిపెడుతుండడంతో దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది ప్రమాదస్థాయిని దాటి ఉప్పొంగి ప్రవహిస్తోంది. మంగళవారం నాటికి ఢిల్లీలోని పాత రైల్వే వంతెన వద్ద యమునా నది నీటి మట్టం 206.28 మీటర్లుగా ఉంది. ఇది మరింత పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. నది ఉధృతితో ఇప్పటికే కొన్ని లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. దీంతో ఢిల్లీ యంత్రాంగం అప్రమత్తమైంది. యమునా నది పరిసరాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను ఖాళీ చేయించే ప్రక్రియను నిన్నటి నుంచే చేపట్టారు. అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. ఢిల్లీలో ఈ నది అత్యధిక వరద ముప్పు స్థాయి 207.49 మీటర్లు. ప్రస్తుతానికి ఆ మార్కును చేరే అవకాశం లేదని, వర్షాలు తగ్గుముఖం పడితే నీటిమట్టం తగ్గుతుందని అధికారులు అంచనావేస్తున్నారు. మరో వైపు యమునా నది ఉధృతితో పాత రైల్వే బ్రిడ్జిపై రైల్వే, వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. రెండు శతాబ్ది , ఒక వందే భారత్ సహా పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. మరో 14 రైళ్లను దారి మళ్లించారు. అటు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలకు బియాస్ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. వంతెనలతో పాటు రోడ్లు కొట్టుకుపోయాయి. ఇప్పటికే పలు ప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. నేడు కూడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. అయితే బుధవారం నుంచి ఈ రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఉత్తరాఖండ్‌లో మాత్రం మరో 3 రోజులు భారీ వర్షాలు కురవనున్నాయని అధికారులు తెలిపారు. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్, దక్షిణ రాజస్థాన్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు తెలిపారు. దీంతో చార్‌ధామ్ యాత్రికులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి సూచించారు. అటు ప్రతికూల వాతావరణంతో జమ్ముకశ్మీర్‌లో అమర్‌నాథ్ యాత్రను నిలిపివేశారు. యమునానదికి అత్యంత సమీపంలో సుమారు 41 వేల మంది నివసిస్తున్నట్లు అంచనా. గత ఏడాది కూడా రెండుసార్లు యమునా నది ప్రమాదస్థాయిని దాటి ప్రవహించింది. పంజాబ్ రాష్ట్రం పటియాలా జిల్లాలోని రాజ్‌పుర విద్యుత్ ప్లాంట్‌లోకి వరద చేరడంతో 700 మెగావాట్ల యూనిట్‌ను అధికారులు మూసివేశారు. సట్లెజ్ యమునా లింక్ కెనాల్ పొంగిపొర్ల రాజ్‌పురలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలోకి నీరు చేరింది. రాజస్థాన్‌లోని 14 జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అజ్మీర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపైకి, జెఎల్ఎన్ ఆసుపత్రి వార్డులోకి వరద నీరు ప్రవేశించింది. టోంక్‌లోని లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. భారీ వర్షాలతో ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్, బదౌన్ జిల్లాల్లో ఇళ్లు కూలిన ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. షహరాన్‌పూర్‌లో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉత్తరాదిన మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం తెలిపింది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 475732
2nd Prize Rs.7000/- 16057
3rd Prize Rs.3500/-
02596 05848 32722 37375 45345
64380 71386 77189 90808 98059
4th Prize Rs.200/-
0070 2666 4759 6403 7407 7877 8287
8511 8659 9901
5th Prize Rs.100/-
0187 0299 0527 2895 3358 3489 3755
5736 6643 8476
6th Prize Rs.50/-
0125 1750 3337 4278 5385 6808 8559
0295 1787 3399 4281 5395 6856 8583
0323 2022 3476 4530 5511 6967 9025
0516 2152 3482 4554 5671 7068 9030
0546 2271 3512 4589 5810 7072 9044
0752 2333 3577 4629 5918 7376 9070
0971 2434 3600 4632 6044 7399 9246
1206 2447 3634 4740 6045 7641 9577
1233 2497 3699 4825 6207 7796 9869
1357 2789 3710 5123 6251 8021 9918
1448 2914 3784 5139 6267 8087
1478 2935 3797 5157 6272 8134
1621 2946 3856 5163 6630 8150
1703 3113 3971 5219 6677 8258
1716 3141 4033 5332 6767 8399

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 359819
2nd Prize Rs.7000/- 82838
3rd Prize Rs.3500/-
10525 17167 28580 38820 45996
71158 86664 90312 92930 95826
4th Prize Rs.200/-
0267 0426 1798 2421 5823 7496 7808
7899 8497 8681
5th Prize Rs.100/-
1182 2702 3371 3598 4087 4160 5655
7638 8985 9036
6th Prize Rs.50/-
0124 1318 2828 4083 6154 7626 8930
0140 1381 2908 4347 6247 7628 8964
0228 1441 2953 4412 6324 7774 9041
0368 1452 2979 4503 6391 7784 9124
0439 1648 3178 4545 6404 7868 9274
0617 1731 3306 4569 6423 8056 9380
0639 1944 3548 4608 6511 8089 9459
0664 2127 3668 5016 6550 8316 9570
0700 2204 3750 5108 6604 8348 9713
0835 2247 3804 5163 6621 8515 9875
0843 2292 3813 5367 6668 8534
0880 2446 3876 5422 6770 8602
0979 2639 3877 5735 6898 8618
1006 2681 3913 5810 7017 8722
1108 2730 3924 6034 7290 8909

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 263585
2nd Prize Rs.7000/- 21784
3rd Prize Rs.3500/-
00216 02174 05373 10413 12603
23817 35625 40269 48393 85339
4th Prize Rs.200/-
0646 2892 2970 4369 4510 4956 6007
6595 6649 8905
5th Prize Rs.100/-
1033 2565 3094 6185 6807 7566 8260
8452 8972 9312
6th Prize Rs.50/-
0040 1343 2670 4327 6165 7170 8963
0092 1421 2690 4382 6234 7500 9275
0103 1513 2708 4423 6272 7529 9284
0108 1653 2800 4597 6274 7531 9297
0172 1683 2805 4603 6281 7649 9453
0187 1715 3273 4625 6312 7702 9454
0429 1760 3458 4650 6396 7714 9582
0487 2020 3499 4829 6490 7900 9697
0514 2043 3599 4960 6623 8017 9840
0600 2054 3601 4994 6675 8072 9981
0630 2129 3693 5171 6823 8301
0665 2179 3697 5176 6847 8382
1024 2196 3815 5329 6928 8444
1277 2503 4109 6041 7074 8733
1330 2666 4257 6141 7154 8935

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 762247
2nd Prize Rs.7000/- 66844
3rd Prize Rs.3500/-
01026 14299 24632 27943 28973
40395 51865 64404 77397 81307
4th Prize Rs.200/-
0249 0284 1209 2994 3265 4292 5666
7428 7531 7948
5th Prize Rs.100/-
0590 2384 2618 2958 3667 4177 4770
5372 7333 7349
6th Prize Rs.50/-
0016 1395 2943 4542 6207 7277 8454
0085 1517 2962 5097 6216 7319 8491
0243 1558 2996 5140 6229 7376 8774
0535 1665 3021 5183 6459 7455 9112
0613 1694 3107 5335 6462 7465 9172
0615 1863 3263 5346 6658 7502 9177
0700 1874 3544 5367 6662 7541 9653
0705 2075 3839 5407 6684 7653 9719
0806 2094 3846 5500 6963 7823 9856
0851 2153 3992 5585 6988 7889 9892
0946 2397 4008 5691 7019 7902
0970 2448 4118 5978 7044 8241
0971 2554 4215 6017 7148 8279
0977 2708 4367 6048 7234 8298
1301 2869 4539 6082 7238 8333

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 565154
2nd Prize Rs.7000/- 50920
3rd Prize Rs.3500/-
02579 26354 40019 42645 46101
47381 67709 86035 95804 96228
4th Prize Rs.200/-
3146 3528 5099 5165 5461 7032 7347
7374 9392 9912
5th Prize Rs.100/-
0686 0988 2195 4354 4388 5821 6067
6657 8146 8315
6th Prize Rs.50/-
0075 1125 2757 4382 5592 7403 9356
0154 1172 2825 4497 5618 7513 9366
0183 1229 2983 4591 5633 7578 9378
0217 1671 3080 4602 5658 7783 9416
0397 1682 3143 4629 6031 7848 9431
0405 1741 3224 4696 6041 8031 9441
0420 1753 3300 4785 6128 8176 9660
0428 1863 3729 4994 6279 8268 9665
0491 1957 3789 5001 6307 8275 9685
0584 2075 3790 5063 6335 8478 9716
0678 2082 4004 5086 6344 8623
0764 2264 4110 5172 6656 8689
0933 2532 4112 5292 6879 8738
0993 2554 4201 5533 6985 9260
1017 2638 4260 5591 7351 9315

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 229996
2nd Prize Rs.7000/- 34777
3rd Prize Rs.3500/-
07891 08378 11249 14120 28639
29120 29974 59775 84331 99291
4th Prize Rs.200/-
1267 1796 3482 4330 5079 6001 7386
7950 8732 9218
5th Prize Rs.100/-
0215 0478 1968 2141 2821 3973 4111
8182 9600 9851
6th Prize Rs.50/-
0039 0649 2138 4087 6206 7538 9230
0055 0747 2442 4263 6319 7650 9493
0079 0779 2666 4283 6384 7657 9577
0115 0872 2685 4390 6597 7694 9592
0200 0891 2785 4643 6600 7895 9617
0254 0908 2925 4644 6610 7918 9810
0305 0911 3115 4753 6641 8312 9862
0378 0928 3135 4857 6665 8647 9954
0428 0944 3145 5085 6766 8738 9960
0438 1013 3146 5392 7234 8790 9967
0503 1136 3539 5531 7272 8802
0520 1253 3636 5740 7346 8809
0549 1460 3790 5911 7486 8818
0587 1535 3800 6018 7489 8867
0620 1999 4025 6198 7500 9036

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 936349
2nd Prize Rs.7000/- 22510
3rd Prize Rs.3500/-
08027 11855 22538 23520 30106
38162 60151 82550 92687 96855
4th Prize Rs.200/-
0412 0724 1783 2152 3379 4169 5082
6101 6970 6977
5th Prize Rs.100/-
0882 2013 2150 3255 3281 4253 4840
6356 7953 8807
6th Prize Rs.50/-
0094 1480 3187 4363 5664 7714 9512
0162 1544 3239 4405 5810 7844 9545
0217 1695 3586 4546 5852 7971 9643
0277 1911 3611 4599 5962 8279 9646
0348 1962 3658 4734 6010 8324 9706
0459 1964 3669 4750 6024 8363 9709
0638 2088 3892 4982 6136 8394 9828
0658 2324 3965 5071 6176 8441 9839
0665 2467 4004 5166 6212 8595 9952
0785 2584 4023 5228 6448 8749 9960
1111 2615 4045 5373 6645 8804
1233 2777 4248 5474 7053 9053
1355 2943 4287 5516 7350 9129
1359 3020 4328 5584 7581 9263
1465 3063 4362 5598 7675 9481

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 645350
2nd Prize Rs.7000/- 09956
3rd Prize Rs.3500/-
06886 11601 11831 42286 48599
53472 57464 68050 73615 73960
4th Prize Rs.200/-
2470 4100 4414 5292 6312 6648 6935
7455 9165 9222
5th Prize Rs.100/-
0668 1596 1988 2508 4472 6279 7937
8798 9008 9710
6th Prize Rs.50/-
0093 1445 3643 5325 6389 7664 9032
0118 1482 3857 5352 6551 7844 9039
0296 2102 3959 5394 6623 7865 9059
0316 2133 4035 5581 6681 7874 9231
0529 2169 4055 5600 6774 7888 9261
0532 2427 4136 5772 6815 8073 9475
0650 2497 4205 5835 6818 8090 9553
0739 2723 4376 5849 6848 8215 9580
0758 3090 4537 5864 6933 8336 9757
0840 3172 4683 5920 6940 8350 9868
1183 3255 4684 5954 6995 8367
1204 3427 4972 5965 7409 8505
1332 3480 5009 6053 7422 8784
1409 3503 5045 6137 7479 8792
1421 3505 5123 6302 7577 8878

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 469876
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
18022 28052 33038 40427 57937
58563 72103 76828 78235 78626
4th Prize Rs.200/-
0989 2390 2480 4376 5641 5803 6610
7262 8370 8934
5th Prize Rs.100/-
3860 4189 4570 5124 5330 7234 7722
8067 8369 8942
6th Prize Rs.50/-
0044 1940 3379 5205 6853 8106 9301
0242 2042 3499 5208 6923 8123 9328
0312 2149 3533 5268 6998 8181 9372
0333 2205 3582 5285 7055 8334 9718
0878 2246 3598 5603 7060 8356 9743
0973 2277 3797 5665 7196 8450 9756
0977 2450 3851 5806 7337 8461 9757
1111 2610 3874 6049 7361 8536 9811
1233 2807 4156 6188 7545 8557 9835
1299 2825 4322 6199 7554 8633 9991
1316 2972 4603 6248 7625 8648
1411 3088 4645 6283 7631 8685
1507 3095 4739 6389 7660 8703
1797 3114 5063 6548 7911 9213
1837 3265 5092 6628 7967 9244

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 235998
2nd Prize Rs.7000/- 43752
3rd Prize Rs.3500/-
01969 11913 19142 25447 43670
57033 64906 77385 84508 89218
4th Prize Rs.200/-
1428 2114 2896 3218 5745 7257 7496
8477 9159 9200
5th Prize Rs.100/-
0368 1436 2338 3137 3996 4242 6301
7198 7525 7860
6th Prize Rs.50/-
0192 1384 2955 4238 5612 7361 8526
0208 1549 2967 4278 5896 7401 8922
0217 1568 3031 4453 5973 7674 9039
0458 1702 3085 4566 6042 7704 9162
0554 1928 3174 4658 6175 7852 9173
0567 1989 3272 4840 6294 7915 9280
0609 2276 3308 4875 6318 7942 9282
0726 2445 3381 4895 6443 8049 9317
0827 2547 3398 4929 6445 8108 9839
0946 2628 3470 4959 6464 8282 9844
1004 2640 3576 5105 6647 8313
1131 2742 3615 5150 6773 8356
1174 2763 4026 5227 7046 8383
1183 2765 4140 5349 7215 8502
1262 2814 4217 5496 7279 8520

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 139502
2nd Prize Rs.7000/- 52981
3rd Prize Rs.3500/-
17417 28913 39741 41806 52508
63620 74702 85417 96114 96438
4th Prize Rs.200/-
1268 1536 3830 3858 3999 4704 5492
5887 8359 9277
5th Prize Rs.100/-
0438 0902 1515 1838 4753 5011 6487
7612 8652 8953
6th Prize Rs.50/-
0033 1370 2858 3975 5408 7372 9171
0093 1507 3137 4197 5794 7465 9317
0390 1527 3212 4199 6041 8041 9368
0394 1655 3354 4207 6222 8068 9530
0440 1748 3413 4244 6343 8105 9647
0523 1903 3433 4542 6414 8151 9663
0717 2075 3437 4671 6498 8303 9699
0774 2079 3443 4932 6591 8391 9700
0794 2313 3588 4964 6995 8461 9754
0822 2332 3694 4988 7113 8766 9885
0857 2389 3697 5023 7285 8775
0999 2408 3750 5164 7297 8820
1083 2468 3856 5346 7299 8848
1140 2625 3871 5394 7332 8863
1212 2643 3891 5405 7358 8934

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 527692
2nd Prize Rs.7000/- 62292
3rd Prize Rs.3500/-
16967 27334 38383 49421 51586
62833 73190 84316 84789 95559
4th Prize Rs.200/-
1234 3129 3263 3468 4711 6359 7615
8496 8648 9576
5th Prize Rs.100/-
1261 1403 1831 5944 6098 6432 7122
8169 8198 8787
6th Prize Rs.50/-
0043 1733 3054 5077 5842 7483 9399
0338 2044 3282 5113 5870 7587 9495
0406 2200 3696 5123 5915 7620 9525
0701 2222 3747 5160 6019 7712 9551
0850 2412 3779 5297 6224 7752 9809
0963 2468 4082 5304 6420 7839 9813
1063 2538 4342 5316 6621 7891 9854
1082 2582 4366 5336 6690 7910 9881
1095 2665 4467 5367 6749 7943 9915
1253 2735 4478 5390 6994 7947 9964
1338 2744 4606 5454 7008 8338
1474 2758 4639 5492 7040 8759
1560 2809 5024 5535 7047 9203
1568 2956 5036 5633 7388 9311
1657 2992 5058 5706 7412 9352

# పంచాయతి కార్యదర్శుల క్రమబద్ధీకరణ

>> నాటించడం,వాటిని కాపాడే దిశగా పర్యవేక్షించడంతో పాటు పలు రకాల బాధ్యతలను చేపట్టాలనే నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం వారికి విధిగా నిర్ణయించింది. ఈ నేపథ్యంలో తమ ప్రొబేషన్ పీరియడ్‌ను పూర్తి చేసుకున్న కార్యదర్శులను జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలిస్తుంది. కమిటీ పరిశీలనలో నిర్దేశించిన లక్ష్యాలను మూడింట రెండు వంతులు చేరుకున్న వారికి రెగ్యులరైజ్ చేయాలని ఉన్నత స్థాయి సమావేశంలో నిర్ణయించారు.. ఇందుకు సంబంధించిన చర్యలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా,కమిషనర్ హన్మంతరావులను సిఎం కెసిఆర్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. తమను క్రమబద్ధీకరించాలంటూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జేపీఎస్‌లు ఆందోళనకు దిగారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం జేపీఎస్‌ను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు సిఎం కెసిఆర్ మంగళవారంనాడు నిర్ణయం తీసుకున్నారు.

**ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రులు**

మంగళవారం సచివాలయంలో సిఎం కెసిఆర్ నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాల్లో మంత్రులు కెటి రామారావు, జగదీష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్,ఎమ్మెల్సీలు మధుసూదనచారి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యేలు బాల్క సుమన్,ఎ.జీవన్‌రెడ్డి,సుంకె రవిశంకర్, ప్రభుత్వ సలహాదారులు రాజీవ్‌శర్మ, సిఎస్ శాంతికుమారి,సిఎంఓ ముఖ్య కార్యదర్శి నర్సింగరావు, సిఎంఓ కార్యదర్శులు స్మితా సభర్వాల్, భూపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రెవెన్యూ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయతీరాజ్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ కమిషనర్ హన్మంతరావు, ఆర్ అండ్ బి ఈఎన్సీ గణపతిరెడ్డి,ఈఈ శశిధర్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నరేందర్‌రావు, వేద పండితులు గోపికృష్ణ శర్మ, కల్వకుంట్ల వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

>> జరిగాయి. ఈ సమయంలో ఆయా రాష్ట్రాల్లో పార్టీపరంగా అసంతృప్తి చెలరేగకుండా మంత్రివర్గాన్ని పునర్ వ్యవస్థీకరించాలని పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో కూడా మంత్రుల మార్పులు చేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. కేబినెట్ సమావేశం ఉండటంతో అన్ని రాష్ట్రాల నుంచి మంత్రులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. వీరితో పాటు ఆశావహులు కూడా సుమారు నాలుగైదు రోజుల నుంచే ఢిల్లీలో మకాం వేసి ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతం మంత్రులుగా ఉండి ఎన్నికల ఇన్‌ఛార్జిలుగా నియమించబడ్డ ప్రహ్లాద్ జోషి, భూపేంద్ర యాదవ్, అశ్వనీ వైష్ణవ్, మన్సుక్ మాండవీయాలను కేబినెట్ నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమించే అవకాశాలు ఉన్నందున ఆయనను కూడా మంత్రివర్గం నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డిని తాజాగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమించారు. ఆయనను కూడా కేబినెట్ కొనసాగించవచ్చని తెలుస్తోంది. మహారాష్ట్రలో తాజాగా జరిగిన పరిణామాలతో అజిత్ పవార్ బిజెపిలోకి చేరారు. ఆ రాష్ట్రంలో ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడంతో పాటు ఆయన అనుచరులు 8 మందిని మంత్రివర్గంలో తీసుకున్నారు. ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం అజిత్‌పవార్ వర్గానికి చెందిన ఒక ఎంపీకి కేంద్ర మంత్రి హోదా కల్పించే అవకాశం ఉంది. ఎల్‌జెపీ నుంచి చిరాగ్ పాశ్వాన్‌కు ఈసారి మంత్రి పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజులతో సహ పలువురు మంత్రులు పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో సమావేశం అయ్యారు. వీరిలో కొందరిని మంత్రివర్గం నుంచి తొలగిస్తారని భావిస్తున్నారు. మొత్తం మీద రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఒకపక్క పార్టీని బలోపేతం చేయడానికి సీనియర్ నేతలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి వీలుగా వారిని మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, పలు రాష్ట్రాలో కొత్తవారిని మంత్రులుగా నియమించడం ద్వారా పార్టీ కేడర్‌ను ఉత్తేజం చేసేందుకు వీలుగా మంత్రివర్గంలో భారీ మార్పులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇక తెలంగాణలో బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్షుడి స్థానం నుంచి తొలగించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నియమించారు. తెలంగాణాలో అంతగా ఉనికి లేని బిజెపిని బండి సంజయ్ ఒకస్థాయికి తీసుకువచ్చారని పార్టీ అధిష్టానం కూడా భావిస్తోందని చెబుతున్నారు. దీనికి అనుగుణంగా బండి సంజయ్‌ను కేంద్ర కేబినెట్‌లో తీసుకుంటారని. అయితే తాజాగా బండిని పార్టీ జాతీయ కార్యవర్గంలో తీసుకోవడంతో మంత్రివర్గంలో స్థానం దక్కుతుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, సోయం బాబూరావుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరో ఒకరికి స్థానం కల్పించే అవకాశం ఉంది. సోయం బాబూరావు పార్టీ మారుతున్నారనే ప్రచారం జోరుగా సాగింది. ఆయన పార్టీని వీడుతున్నారని అధిష్టానానికి కూడా సమాచారం అందింది.

దీనితో ఆయనకు బెర్త్ రిజర్వ్ చేస్తారా అన్న విషయం కూడా అనుమానస్పదంగా మారింది. ప్రస్తుతం కిషన్‌రెడ్డి కేంద్ర కేబినెట్ మంత్రి హోదాలో ఉండటంతో ఆయన స్థానంలో తెలంగాణ నుంచి ఇద్దరు సహాయ మంత్రిపదవులను ఇచ్చే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు కేంద్ర మంత్రివర్గంలో ఎవ్వరినీ తీసుకోలేదు. అక్కడ కూడా బిజెపి బలపడాలని యోచిస్తున్న తరుణంలో ఏపీకి మంత్రిపదవి వరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందు వరుసలో సిఎం రమేష్ పేరు పరిశీలనలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఏపీకి చెందిన జివిఎల్ ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన కూడా పార్టీ అధిష్టానంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన జాతీయ కార్యవర్గంలో ఉన్నారు. ఈయన పేరు కూడా పరిశీలనలో ఉందని తెలుస్తోంది. సిఎం రమేష్ కొన్ని రోజులుగా ఢిల్లీలో మకాం వేసి ఉన్నారు.

# రాజయ్యపై కెటిఆర్ సీరియస్

>> కొంతకాలంగా రాజయ్య వర్సెస్ కడియం మధ్య మాటల యుద్ధ కొనసాగుతోంది. రాజకీయ పరంగానే కాదు... వ్యక్తిగత విమర్శలకు సైతం ఇద్దరూ వెనుకాడటం లేదు. ఈ తరుణంలో పార్టీ పరువును బజారుకీడ్చడాన్ని అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. కడియం శ్రీహరిపై రాజయ్య చేసిన వ్యాఖ్యలను కెటిఆర్ మంగళవారంనాటి భేటీలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంలో రాజయ్యను మందలించిన ఆయన.... ఇంకోసారి అలాంటి పని చేయొద్దని వారించినట్లు తెలుస్తోంది. పార్టీ లైన్ దాటి మాట్లాడకూడదని, ఎవరూ ఆ పనిచేసినా సహించేది లేదని హెచ్చరించినట్లు సమాచారం. ఇద్దరి వల్ల పార్టీకి నష్టం కలుగుతుంది. ఇంతటితో ఈ వివాదం ముగించాలని, ఎన్నికల సమయం దగ్గరపడుతోంది కాబట్టి ఇద్దరూ కలిసి పని చేసుకోవాలని... లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని కెటిఆర్.. రాజయ్యను హెచ్చరించినట్లు సమాచారం. కాగా, మంత్రి కెటిఆర్ పిలిస్తే ప్రగతి భవన్‌కు వచ్చానని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య చెప్పారు. కెటిఆర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనవసర వివాదాలు వద్దని మంత్రి చెప్పారన్నారు. సిఎం కెసిఆర్ ప్రకటించక ముందే ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తనకే టికెట్ అని ప్రచారం చేసుకుంటున్నారని, నియోజకవర్గంలో తిరుగుతున్నారని అన్నారు. ఎమ్మెల్సీల పర్యటనలు ఎమ్మెల్యేలను బలోపేతం చేసేదిగా ఉండాలని, కానీ శ్రీహరి పర్యటనలు అలా లేవన్నారు. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని, కడియం మీద తాను చేసినవి అభియోగాలు మాత్రమేనని రాజయ్య పేర్కొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మధ్య వివాదం జరిగిన నేపథ్యంలో మంగళవారం మంత్రి కెటిఆర్ ఎమ్మెల్యే రాజయ్యను ప్రగతి భవన్‌కు పిలిపించి క్లాస్ తీసుకున్నారు. అయితే కడియంపై చేసిన వ్యాఖ్యలపై రాజయ్య వివరణ ఇచ్చారు. ఇంకోసారి రిపీట్ కావద్దని మంత్రి కెటిఆర్ హెచ్చరించారు. పార్టీ అంతర్గత గొడవల వల్ల ప్రభుత్వం నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా సిఎం కెసిఆర్‌ను కలిసేందుకు రాజయ్య ప్రగతి భవన్‌లో కొద్దిసేపు వెయిట్ చేశారు. అయినా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ దొరకలేదు. వచ్చే ఎన్నికల్లో టికెట్ వస్తుందో లేదో అన్న గందరగోళంలో రాజయ్య ఉన్నారు.

**కడియం-రాజయ్య వైరం ఈనాటిది కాదు**

మాజీ ఉపముఖ్యమంత్రులైన కడియం శ్రీహరి,తాటికొండ రాజయ్యలు... మొదటి నుంచి రాజకీయ ప్రత్యర్థు లు, దీంతో స్టేషన్ ఘన్‌పూర్‌లో అధిపత్య పోరు సహజంగానే కొనసాగుతూ వస్తోంది. 2019 సెప్టెంబర్‌లో వేర్వేరుగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన యాత్ర రెండు వర్గాల మధ్య విభేదాలకు ఆజ్యం పోయగా... ఆ తర్వాత పరిణామాలు కూడా మరింత దూరం పెంచాయి. ఎవరికీ వారుగా నియోజకవర్గంలో సభలు,సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఫ్లెక్సీలు,ప్రోటోకాల్ వివాదం... అంటూ ఇరువర్గాల మధ్యన తరచూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. అయితే 20 రోజుల వరకు కూడా పరోక్షంగా ఆరోపణలు చేసుకున్న ఇద్దరు నేతలు... ఈమధ్య కాస్త దూకుడు పెంచారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తు న్న నేపథ్యంలో స్వరం మరింత పెంచుకోవడంతో... అధిష్ఠానం ఈ విమర్శలను తీవ్రంగా పరిగణించింది.




మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన 50వ జిఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు ఇతర రాష్ట్రాల మంత్రులు

## వారం - వర్జ్యం

**12-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు

దశమి రా.08-37; భరణి రా.10-53

వర్జ్యం ఉ.08-40 ల 10-14

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

**మిథునం:** కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**కర్కాటకం:** శ్రమ అధికం. ఉద్యోగులకు పని వత్తిడి అధికం.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు గురవుతారు.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.చర్చలు వాయిదా.

**తుల:** పనులు సకాలంలో పూర్తి. ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. సంతోషంగా గడుస్తుంది.

**మకరం:** ఉద్యోగులకు బాగుంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వరదల్లో చిక్కుకున్న ఉస్మానియా డాక్టర్లు

>> ప్రాంతాలు చూడటానికి ఉస్మానియా హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ బానోత్ కమల్ లాల్, డాక్టర్ రోహిత్ సూరి, డాక్టర్ శ్రీనివాస్ వెళ్లారు. అయితే వారు వెళ్లిన తరువాత అక్కడ భారీ వర్షాలు పడటంతో వారు వరదల్లో చిక్కుకున్నారని వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు భావిస్తున్నారు. వారు ముగ్గరికి ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నించగా వారి ఫోన్లు స్విఛాఫ్ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారు వరదల్లో చిక్కుకుని ఉంటారని వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు జూనియర్ డాక్టర్ల సంఘం నేతలు భావిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు వారి ఏమీ జరిగిందోనని టెన్షన్‌తో ఉన్నారు. డాక్టర్ల ఆచూకీ కోసం జూనియర్ డాక్టర్ల సంఘం నేతలు ఢిల్లీలోని రెసిడెంట్ కార్యాలయాన్ని సంప్రదించారు. ఉస్మానియా ఆసుపత్రి డాక్టర్ల విషయం తెలుసుకున్న వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు వారి ఆచూకీ కోస ఆరా తీశారు. వారు ఎక్కడ ఉన్నారు.. ఎలా ఉన్నారు.. ఎక్కడైనా చిక్కుకుపోయారా? తదితర విషయాలను తణమే తెలుసుకోవాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశించారు. వారిని సురక్షితంగా రాష్ట్రానికి చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**క్షేమంగా ఉస్మానియా హాస్పిటల్ వైద్యులు..**

మంత్రి హరీష్ రావు చొరవతో వైద్య విద్యార్థుల ఆచూకీ తెలుసుకున్న అధికారులు. మనాలీలో అందరూ క్షేమంగా ఉన్నట్టు ఫోన్ ద్వారా మంత్రికి సమాచారం అందించిన అధికారులు. వైద్యులను క్షేమంగా హైదరాబాద్ తరలించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు.



ఒసిల్లో చేరిన వర్షపు నీరు

## 48 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి వర్షంతో అంతరాయం

### 1.85 లక్షల క్యూబిక్ మీటర్ల ఒబికి ఆటంకం

**సత్తుపల్లి, జులై 11, ప్రభాతవార్త:** అకాలవర్షం ప్రభావంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి జలగం వెంగళరావు ఉపరితల గని, కిష్టారం ఉపరితల గనుల నుండి రోజు ఉత్పత్తి అవుతున్న 48 వేల టన్నుల బొగ్గుకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే పై రెండు బొగ్గు గనులలో ఓవర్ బర్డెన్ 1 లక్షా 85 వేల క్యూబిక్ మీటర్ల మట్టి సైతం తీయకుండా నిలిచిపోయింది. అధికారుల లెక్కల ప్రకారం సోమవారం రాత్రి నుండి బుధవారం రాత్రి వరకు కురిసిన వర్షం 34. మి.మీటర్లగా నమోదైంది. ఈ వర్షం వల్ల ఓపెన్ కాస్టు గనులలో వరద నీరు చేరడంతో బొగ్గు వెలికి తీయడానికి తీవ్ర అంతరాయం ఏర్పడిందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి రోజు జేవీఆర్ ఓసీలో 40 వేల టన్నులు బొగ్గు వెలికి తీస్తున్నారు. అలాగే ఓబి లక్షా 40 వేలు క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికి తీస్తున్నారు. దీంతో పాటు కిష్టారం ఓపెన్ కాస్టు గనిలో రోజుకు 8 వేల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఓబీ రోజుకు 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టిని వెలికితీస్తున్నారు. ఈ వర్షం ప్రభావం మూలంగా పై రెండు ఓసీలలో ఉత్పత్తికి ఓబీ మట్టి వెలకి తీయడానికి తీవ్ర అంతరాయం కలిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఓసీలలో చేరిన వర్షపు నీరును పైప్‌ల ద్వారా వెలికి తీసే పనిలో నిమగ్నమయ్యారు..

## టిఎస్‌పిఎస్‌పి పేపర్‌లీక్ స్కాం.. మరో ముగ్గురి అరెస్టు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌పి) పేపర్ లీక్ స్కాంలో మరో ముగ్గురిని ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు అరెస్టు చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 77కు చేరింది. ఇదే కేసులో సోమవారం ఎనిమిది మందిని అరెస్టు చేయడం తెలిసి ందే. తాజాగా మంగళవారం మరో ముగ్గురిని కటకటాల్లో నెట్టారు. వీరంతా ఏఈఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజి ద్వారా పరీక్ష రాసిన విద్యార్థులు కావడం, ఆ పరీ క్షలో మంచి మార్కులు సాధించిన వారు కావడం గమనార్హం. పెద్దపల్లికి చెందిన విద్యుత్ విభాగం ఏఈ పూల రమేష్ వీరందరికి చైన్ లింకింగ్ సిస్టం ద్వారా ప్రశ్నా ప త్రాన్ని చేరవేశాడు. ఈ కేసులో రమేష్‌ను రెండు నెలల క్రితమే పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. సోమ, మంగళవారాల్లో అరెస్టయిన 11 మం దిని కూడా చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఇదే కేసుకు సంబంధించి మరో 10 మంది అనుమానితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఇందులో కొందరు నిందితులుగా తేలే అవకాశం వుందని సమాచారం.

## దేశంలో కరోనా తాజా కేసులు - 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 20 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,619కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,286మంది కోలుకోగా 1420 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,913కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,930కి చేరగా,80,21,304మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.

## నేటి నుంచి బీఆర్క్ ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభం

### 23 నుంచి 31 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చం (బీఆర్క్) కోర్సుల్లో ప్రవేశాల కోసం నేటి(బుధవారం) నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జేఎన్ఏఎఫ్ఏయూ మంగళవారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 10 కాలేజీల్లో ఉన్న 830 సీట్ల భర్తీకి నేటి నుంచి 22 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు స్వీకరంచనున్నారు. ఈ నెల 23 నుంచి 31 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేస్తారు. ఆగస్టు 5, 6 తేదిల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. ఆగస్టు 8న సీట్ల కేటాయింపు చేస్తారు. 13, 14 తేదిల్లో రెండో విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్తు 16న రెండో విడత సీట్ల కేటాయింపు చేస్తారు. అదే స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలను జారీ చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి తరగతులను ప్రారంభించాలని షెడ్యూల్‌న్ యూనివర్సిటీ జారీ చేసింది.

## ఉపాధ్యాయుల బదలీల కేసు 18కి వాయిదా

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల కేసును ఈ నెల 18కు హైకోర్టు వాయిదా వేసింది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కేసు ఈ నెల 3న విచారణ చేపట్టగా.. ఉపాధ్యాయుల బదలీల కోసం తొందరెందుకు ప్రశాంతంగా విచారణ చేపడదామని చెప్పిన హైకోర్టు ధర్మాసనం ఈ నెల 11కు వాయిదా ఏసిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం కేసు విచారణ సందర్భంగా వాదనలు ఏమీ లేకుండానే కేసును ఈ నెల 18కి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారని ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు. కనీసం 18వ తేదిన అయినా విచారణ చేపట్టి ఏదో ఒకటి తేల్చాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

# ఉత్తరాది వరదలు రాష్ట్రానికి ఓ హెచ్చరిక

- నదీ పరీవాహకాల్లో భారీగా కబ్జాలు..
- హైదరాబాద్‌లో కనుమరుగవుతున్న మూసీ
- మెరుపు వరదలు వస్తే భారీమూల్యం తప్పదంటున్న నిపుణులు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** ఉత్తరాది రాష్ట్రాల్లో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సంభవించిన వరదలు తెలంగాణకు హెచ్చరికగా నిపుణులు అభివర్ణించారు. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరఖండ్, హారియాణా, పంజాబ్, జమ్మూ కాశ్మీర్‌లలో వరదల వల్ల నదీ తీర ప్రాంతాలలోని బహుళ అంతస్తుల భవనాలతో పాటు అనేక ఇళ్లు పేకమేడలను తలపించే విధంగా కుప్పకూలి వరదనీటిలో కొట్టుకు పోవడం తెలిసిందే. రాష్ట్రంలో అంతటి వరదలు వచ్చే అవకాశాలు లేకున్నా భారీ వరదలు వస్తే ఇక్కడ కూడా కృష్ణా, గోదావరి సహా పలు నదీ తీరాల్లో వున్న భవనాలకు ముప్పువాటిల్లడం ఖాయంగా నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ వరకే వస్తే మూసీ నది నానాటికీ కుంచించుకు పోతూ కనుమరుగవుతున్న విషయాన్ని వారు ఉదహరించారు. గత ఏడాది అక్టోబర్ నెలలో మూడు రోజుల పాటు మూసీ నది ఉగ్రరూపం దాల్చిన విషయాన్ని వారు ఎత్తిచూపారు. రెండు వేల సంవత్సరంలో హైదరాబాద్‌లో సంభవించినట్లుగా భారీ వరదలు తలెత్తితే పరిస్థితులు భయంకరంగా వుంటాయని ని పుణులు హెచ్చరించసాగారు.

రాష్ట్రంలో గడచిన నాలుగేళ్లుగా జూన్ నెల నుంచే భారీ వర్షాలు కురవడం మొదలై అక్టోబర్ వరకు కొనసాగడం తెలిసిందే. అయితే ఈసారి జూలై మూడవ వారం ప్రా రంభమైనా ఇప్పటి వరకు గత ఏడాది కురిసట్లుగా భారీ వర్షాలు కురవక పోవడం విదితమే. అయితే ఉత్తరాది రాష్ట్రాలను నాలుగు రోజులుగా వణికిస్తున్న భారీ వరదలు రాబోయే రోజుల్లో తెలంగాణను కూడా ఇబ్బందిపెట్టే అవకాశాలు లేకపోలేదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో నైరుతీ రుతుపవనాలు ఇంకా చు రుకుగా పనిచేయక పోయినా వారం పది రోజుల్లో ఇది మరింత విస్తరించే వీలుందని వారంటున్నారు. ఇదే సమయంలో బంగాళాఖాతంలో వాయుగుండాలు ఏర్పడితే దాని ప్రభావం వల్ల రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే వీలుందని అధికారులంటున్నారు. ఇక రాష్ట్రంలో వానా కాలంలో వరదలు తలెత్తితే తట్టుకునేందు కు పౌర విభాగాలు సిద్దంగానే వున్నాయని సర్కారు చెబుతోంది. అంతవరకు భాగానే వున్నా ఉత్తరాదిలో సంభవించిన ఆకస్మిక వరదల తరహాలో రాష్ట్రంలో నదీ పరివా హక ప్రాంతాలలో తలెత్తితే పరిస్థితి భిన్నంగా వుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల్లో వున్నట్లుగానే రాష్ట్రంలో కూడా కృష్ణా, గోదావరి సహా అన్ని నదు ల పరివాహక ప్రాంతాలు, తీర ప్రాంతాలలో భారీగా ఆక్రమణలు జరిగిన విషయాన్ని నిపుణులు ఉదహరిస్తున్నారు. దీనివల్ల భారీ వరదలు సంభవిస్తే ఈ ప్రాంతాలన్నీ ముంపుబారిన పడే ప్రమాదం వుందని వారంటున్నారు. కొన్నిసార్లు ఆకస్మికంగా రాత్రివేళల్లో వరదలు సంభవిస్తే ప్రాణ నష్టం కూడా వుండే వీలుంటుందని వారంటునా న్నరు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల విషయం ఎలావున్నా హైదరాబాద్ మధ్య నుంచి వెళుతున్న మూసీ నది పరివాహక ప్రాంతం, తీర ప్రాంతం గురించి పరిశీలిస్తే ఈ నదికి రెండు వైపులా అంతటా కబ్జాలే కనిపిస్తున్న విషయాన్ని నిపుణులు ఉదహరించారు. మూసీ నదికి రెండు వైపుల కబ్జాలు అందరికి తెలిసిన విషయమే అయినా ఈ కబ్జాలు ఇప్పటికీ అప్రతిహతంగా కొనసాగుతూనే వుండడం మరో విశేషం. గండీపేట్, హిమాయత్‌సాగర్ మొదలుకొని హయత్‌నగర్ దాటే వరకు ఈ కబ్జాలు బహిరంగ రహస్యమే అయినా వీటిని ఎవరూ ఆపకపోవడం మరో విశేషం. గత ఏడాది అక్టోబర్ నెలలో జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, గండీపేట్‌కు భారీ వరదలు సం భవించి వరద నీటిని దిగువకు వదిలినపుడు మూసీ నది మూడు రోజుల పాటు ఉగ్రరూపం దాల్చక ఈ నదిలో వున్న కబ్జాలన్నీ కొట్టుకుపోయాయి. చాదర్‌ఘాట్ క్యాజ్ వేతో పాటు మలక్‌పేట్, మూసారాం బాగ్ బ్రిడ్జి చాలావరకు ధ్వంసమయ్యింది. దీంతో పాటు ఇతరచోట్ల మూసీ నదికి రెండు వైపులను కలిపి నిర్మించిన చిన్నపాటి వం తెనలు కొట్టుకుపోయాయి. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. మూసీ నదికి గడచిన కొన్నేళ్లుగా ప్రతీ ఏడాది వరదలు రావడం తెలిసిందే. ఈ సందర్భంగా నదిలోని ఆక్రమణలో



కొట్టుకుపోతుండడం విదితమే. అయితే వరదలు తగ్గిన తరువాత ఈ ఆక్రమణలు మళ్లీ ఏర్పాటవుతున్నా అధికారులు చోద్యం చూడసాగారు.

**రెండు వేల సంవత్సరం తరహాలో వరదలు వస్తే భారీ మూల్యమే: నిపుణులు**

ఇదిలా వుండగా ఉత్తరాది రాష్ట్రాలలో వచ్చినట్లుగా లేదా రెండు వేల సంవత్సరం తరహాలో భారీ వరదలు సంభవించినట్లుగా హైదరాబాద్‌ను భారీ వర్షాలు ముంచెత్తితే భారీ మూల్యం తప్పదని నిపుణులు హెచ్చరించసాగారు. ముఖ్యంగా రెండు వేల సంవత్సరంలో కురిసిన భారీ వర్షం వల్ల ట్యాంక్‌బండ్ ఉప్పొంగడంతో దాని దిగువన వున్న అశోక్‌నగర్ నాలా ఒక్కసారిగా పొంగి అనేక బస్తీలు దాదాపు వారం రోజుల పాటు నీట మునిగాయి. అప్పటి పరిస్థితి ఆ తరువాత నగరంలో పెద్దగా తలెత్తలే దని చెప్పుకోవాలి. అయితే టోలిచౌకితో పాటు శివార్లలోని మీర్‌పేట్, జల్‌పల్లి, సూరారం సహా అనేక చోట్ల వర్షాకాలంలో చెరువులు పొంగి దిగువన వున్న బస్తీలను ముంచుతుండడం పరిపాటిగా మారింది. ఇవన్నీ ఓ మోస్తరు వర్షాలకే జరుగుతున్నాయి. ఒకవేళ రెండు వేల సంవత్సరం తరహాలో లేదా ఉత్తరాదిలో ప్రస్తుతం కురు స్తున్న భారీ వర్షాల మాదిరిగా హైదరాబాద్‌లో వానలు పడితే పరిస్థితి ఏమిటనే దానికి అధికారులే సమాధానం చెప్పాలి.

## మెయిల్‌లో వచ్చిన ఫిర్యాదులను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** ఈ మెయిల్‌లో వచ్చిన రెండు పిల్‌లను సుమోటోగా తీసుకుని మంగళవారంనాడు హైకోర్టు విచారణ చేపట్టింది. అందులో రాష్ట్ర వ్యాప్తంగా 369 పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. మరో 293 పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. మరో 293 పోలీస్ స్టేషన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రక్రియ జరుగుతోందని నివేదించించింది. పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు లేవని... దానివల్ల లాకప్ డెత్‌లు, నిందితులపై దాడులు,వేధింపులు పెరుగుతున్నా యంటూ అందిన ఈమెయిల్‌ను హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించింది. అయితే ఇదే అంశంపై సుప్రీంకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉందని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించామని, ఈనెలలో విచారణ ఉందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఈ కేసు నడుస్తున్నందున... ఈ అంశంపై ఇక్కడ వాదనలు చేయడం అవసరం లేదంటూ పిల్‌పై విచారణను సీజే ధర్మాసనం ముగించింది. జిహెచ్‌ఎంసీలో పటిష్ట డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న పిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. హైకోర్టుకు వచ్చిన మెయిల్‌ను ప్రజా ప్రయోజన పిటీషన్‌గా హైకోర్టు పరిగణనలోకి తీసుకొని... విచారణను చేపట్టింది. ఇటీవల వరదల్లో ఇద్దరు పిల్లలు కొట్టుకుపోయారని ఒక వ్యక్తి హైకోర్టుకు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ మెయిల్‌లో వరద ముప్పుపై... జిహెచ్‌ఎంసీ డ్రైనేజీ వ్యవస్థలో పటిష్టమైన హెచ్చరిక వ్యవస్థ ఉండాలని సూచించారు. అలాగే ఈ వరదల్లో పిల్లల మృతి చెందారు. వారి మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని మెయిల్‌లో కోరారు. అయితే మెయిల్‌ను ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణించిన హైకోర్టు... ఈ విషయంపై పూర్తి సమాచారం కావాలని రాష్ట్ర ప్రభుత్వం, జిహెచ్‌ఎంసీ, జలమండలికి నోటీసులు పంపించింది. ఈ జిహెచ్‌ఎంసీ డ్రైనేజీ వ్యవస్థపై విచారణను ఆగస్టు 22కు హైకోర్టు వాయిదా వేసింది.

## సిఎం పదవిపై నాకు ఆశలు లేదు

### అమెరికా నుంచి సీతక్క వివరణ

**హైదరబాద్, జులై 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ రైతులకు సబ్సిడిలు, విత్తనరాయితీలు ఇచ్చేదని రైతులకు వ్యతిరేకంగా ఏలాంటి నిర్ణయాలు తీసుకోదని ములుగు ఎమ్మెల్యే సీతక్క వివరణ ఇచ్చారు. అమెరికా నుంచి ఆమె మాట్లాడుతూ భారత రాష్ట్రసమితి ఉచిత కరెంటుపై విషప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అనేక ఉచిత పథకాలు సంక్షేమ కార్యక్రమాలను మరింత మెరుగుగా అమలు పరుస్తుందని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. బిఆర్‌ఎస్ బిజెపి రెండు ఒకటేనని ఈ విషయం ప్రజలు గుర్తించకండా ఇలాంటి విన్యాసాలు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాల వ్యాఖ్యలకు ఇలా గతంలో ఏ ప్రభత్వమైన రోడ్లపైకి వచ్చి నిరసనలు చేశార అని ఆమె ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ పార్టీలలో ఎమ్మెల్యే అసమ్మతి, మరోవైపు టికెట్ల కోసం కొట్లాడుకోవడంతో ప్రజల దృష్టిమరలించడానికి ఇలాంటి విన్యాసాలు చేస్తునత్నారని ఆమె అన్నారు. రేవంతరెడ్డి మా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎక్కడ కూడా మూడుగంటల కరెంటు మాత్రమే ఇస్తామని ప్రస్తావించలేదని అమెరికాలో ఎవరో అడిగన ప్రశ్నకు సమాధానం చెబుతూ వ్యాఖానించారని ఆమె సమర్థించే ప్రయత్నం చేశారు. ఇక ముఖ్యమంత్రి పదవిపై తనకు ఏలాంటి ఆశలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి పదవి ప్రశ్నకు సమాధానం చెప్పేక్రమంలో ఆయన పక్కన నేను ఉండటంతో నన్ను చూపారు. నిజానికి ఆయన ఉద్దేశ్యం కాంగ్రెస్‌లో ఎవరైనా ముఖ్యమంత్రి కావొచ్చని సూచించారని ఆమె వివరించారు. ముఖ్యమంత్రి పదవి ఎవరనేది అంతిమంగా నిర్ణయించేది కాంగ్రెస్ అదిష్ఠానం మాత్రమేనని ఆమె గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడమే రేవంత్‌రెడ్డి లక్ష్యమని ఆమె వెల్లడించారు.

## మొహార్రం సందర్భంగా పటిష్ట బందోబస్తు

### నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



సమావేశంలో మాట్లాడుతున్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

**హైదరాబాద్ (చార్మినార్), జులై 11, ప్రభాతవార్త:** మొహర్రం సందర్భంగా నగరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ అన్నారు.మొహర్రం సందర్భంగా మంగళవారం సాలార్‌జంగ్ మూ్యజియంలోని ఆడిటోరియంలో మొహర్రం ఏర్పాట్లపై పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో జరిగిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.మొహర్రాన్ని పురస్కరించుకుని ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని సౌకర్యాలు కల్పించాలని షియా ముస్లిం మత ప్రముఖులు,యాకుత్‌పుర నియోజకవర్గం ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి,ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ ఎఫెందీలు కోరారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన మొహర్రం ప్రారంభం కానున్నదని,29వ తేదీన డబీర్‌పురలోని బీబీకాఆలం నుంచి మొహర్రం ఊరేగింపు ప్రారంభమై పలు ప్రాంతాలు మీదుగా కొనసాగి చాదర్‌ఘాట్ వరకు కొనసాగుతుందని తెలిపారు.మొహర్రం సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.ఈ సమావేశంలో జాయింట్ సిపి ఎం.శ్రీనివాస్,దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య,సౌత్ ఈస్ట్ డిసిపి సి.హెచ్.రూపేష్,సౌత్ వెస్ట్ డిసిపి కె.కిరణ్ ప్రభాకర్, ట్రాఫిక్ డిసిపి ఎన్.అశోక్ కుమార్,ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రి,జిహెచ్‌ఎంసి చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న,షియా ముస్లిం మత ప్రముఖులు హైదర్ ఆగాఖిబ్లా, వహీదుద్దీన్ హైదర్ జఫ్రీ ఖిబ్లా, డబీర్‌పుర కార్పొరేటర్ అలందార్ వాలాజహీ,ఫత్తర్‌గట్టి డివిజన్ కార్పొరేటర్ సోహెల్ ఖాద్రి, ఎడబ్ల్యుక్యూఎఫ్ కమిటి కార్యదర్శి అబ్దుల్లా ఖాద్రి, ప్రతినిధులు నజ్జాఫ్ అలీ షౌకత్,ముస్తాబా మూస్వీ,ఎజాజ్, రెహన్ రజ్వీతో పాటు జిహెచ్‌ఎంసి, విద్యుత్, వాటర్ వర్క్స్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గురునానక్, శ్రీనిధి ప్రైవేటు వర్సిటీల విద్యార్థుల సర్దుబాటు

### అవే సంస్థల్లోని ఇంజినీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు

### రెండేళ్లపాటు ఆయా సంస్థలకు మేనేజ్‌మెంట్ కోటా సీట్ల రద్దు

### కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుమతి లేకుండానే గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులను వివిధ ఇంజినీరింగ్ కాలేజీల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను ఆమోదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కమిటీ సిఫారసుల మేరకు రెండు రెండు యూనివర్సిటీల్లో చేరిన విద్యార్థులు ఆయా సంస్థలకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీల్లోనే సర్ధుబాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. అలాగే రానున్న రెండేళ్లల్లో ఆయా ఇంజనీరింగ్ కాలేజీలకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లను రద్దు చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీల్లో అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకున్న నేపథ్యంలో విద్యార్థుల అడ్మిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రితోపాటు ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డితోపాటు ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ మహమ్మద్ ఉన్నారు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో రెండు యూనివర్సిటీలకు సంబంధించిన విద్యార్థుల్లో ఇంజనీరింగ్‌లో చేరిన విద్యార్థులను ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేసే కంటే ఆయా సంస్థలకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీల్లోనే సర్దుబాటు చేయాలని.. మిగిలిన కోర్సుల్లో చేరిన వారిని ఇతర యూనివర్సి టీలు, కాలేజీల్లో చేరడానికి అనుమతి ఇవ్వాలని కమిటీ నప్రతిపా దించింది. కమిటీ నివేదికను ప్రభుత్వం యాధతథంగా ఆమోదిం చింది. అలానే అనుమతి రాకముందే అడ్మిషన్లను తీసుకున్నందుకు పెనాల్టీగా రానున్న రెండేళ్ల పాటు ఆయా సంస్థకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన మేనేజ్ మెంట్ కోటా సీట్లను రద్దు చేయాలని కమిటీ తన నివేదికలో ప్రతిపాదనలు చేసింది. అయితే ఇంజనీరింగ్ కాకుండా ఇతర కోర్సులు ఉన్నట ్టయితే వాటికి సంబంధించి ఆయా విద్యా సంస్థల్లో ఆ కోర్సులు కొనసా గితే.. వాటిలోనే సర్దుబాటు చేయా లని లేకపోతే.. సంబంధిత యూని వర్సిటీల అను మ తితో ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేసేలాగా చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది.

## ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మించాలి

**గ్రామీణప్రాంత ప్రభుత్వ వైద్యులకు నగదు ప్రోత్సాహకాలు ఇవ్వాలి**

**నిరసన వ్యక్తం చేసిన ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు**

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్), జులై 11, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే ప్రభుత్వ వైద్యులకు నగదు ప్రోత్సాహకాలు అందించాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఉస్మానియా శాఖ అధ్యక్షుడు డాక్టర్ రంగా అజ్మీరా డిమాండ్ చేశారు. సంఘం తెలంగాణ శాఖ లీగల్ అధ్యక్షుడు డాక్టర్ పల్లం ప్రవీణ్, ఉస్మానియా శాఖ ప్రతినిధులు వైద్యులు లక్ష్మీనారాయణ, రాణి, రవి, శివకరాం, అక్బర్ పాష, పవన్‌కుమార్, ప్రదీప్‌లతో కలిసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రభుత్వ వైద్యులు ఎంతో క్రియాశీలక పాత్ర పోషిం చారని గుర్తుచేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి సంబంధం లేని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యులను సన్మానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉద్యమంలో భాగస్వాములైన ఉస్మానియా, గాంధీ, వరంగల్‌లోని కాకతీయ భోదనాసుపత్రులకు చెందిన వైద్యులను ఆహ్వానించకుండా అవమానించడం తీవ్రంగా కలిచి వేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా వైద్యకళాశాలలు ప్రారంభిస్తున్న సర్కారు సరైన సదుపాయాలు, వైద్యులు, సిబ్బందిని నియమించక పోవడంతో పేదరోగులకు వైద్యసేవలు ఏవిధంగా అందించాలని ప్రశ్నిం చారు. పాత బకాయిల చెల్లింపుల కోసం ఆర్థిక శాఖ అమోదముద్ర వేసినా ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది అడ్డు పడడటంతో వైద్యులకు తీరని అన్యాయం ఏర్పడుతుందన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇప్పిం చాలని కోరారు. నెలలోపు వైద్యుల సమస్యలను తెలంగాణ సర్కారు పరిష్క రించాలని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామన్నారు. పేద ఆసుపత్రిగా పేరొందిన ఉస్మానియా ఆసుప త్రికు నూతన భవనం నిర్మిం చాలని డిమాండ్ చేశారు. అంతకుముందు పాతభవనం వద్ద ప్రభుత్వ వైద్యులు తిమ్మారెడ్డి, రంగా ఆజ్మీరా, రాణి, పల్లం ప్రవీన్‌లతోపాటు పిజి వైద్యులు నిరసన నిర్వహించారు.



మంగళవారం జగిత్యాలలోని ఇందిరాభవన్‌లోమీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్

- ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదే
- 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం
- వరంగల్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- బిఆర్‌ఎస్ పార్టీ నిరసనలు చేపట్టడాన్ని తప్పుబట్టిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అన్ని వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉన్నదని, ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ పార్టీ అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతుబంధు, ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్‌పార్టీ విధానాన్ని ఎన్‌ఆర్‌ఐలతో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ ఏ మేరకు అవసరమో వివరిస్తే దాన్ని బిఆర్‌ఎస్ నాయకులు వక్రీకరించారని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మండిపడ్డారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బిఆర్‌ఎస్ నాయకులు వక్రీకరించాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తప్పుబట్టారు. ఉచిత విద్యుత్ ఆలోచన కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. రైతుల ఆర్థిక భారం పడకుండా ఆదుకోవాలని సంకల్పంతో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా ప్రారంభించామని,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా మొట్టమొదటి సంతకం ఉచిత విద్యుత్ ఫైలుపై చేశారని గుర్తు చేశారు. తాను శాసనసభలో మాట్లాడి జగిత్యాలకు ప్రత్యేకంగా 200 ట్రాన్స్‌ఫార్మర్లు తెప్పించామని జీవన్‌రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పాలనలో పండించిన పంటను కల్లంకాడ తప్పా, తాలు లేకుండా కొనుగోలు చేశామని, ఏక మొత్తంలో రైతులకు రుణమాఫీ చేశామని ఆయన గుర్తు చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్నట్లు రైతుబంధు పటిష్టంగా అమలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్, పిసిసి సభ్యులు గిరినాగభూషణం, టిపిసిసి నేత బండ శంకర్, డిసిసి అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, బీర్‌పూర్ ఎంపిపి మసర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, భద్రాద్రి కొత్తగూడెం నిట్ నం. 01/SE/R&B/BKGM/2023-24 తేది: 05.07.2023 ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1 రోడ్ పని కొరకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడు తున్నవి. 2) ఆసక్తి గల బిడ్డర్లు, టెండర్ షెడ్యూల్‌ను www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేదీ: 18.07.2023 మ.3.30గం. వరకు.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు (R&B), సర్కిల్: భద్రాద్రి కొత్తగూడెం.
DIPR.No. 975-DP/CL/Advt/1/2023-24 తేదీ: 11.07.2023

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ ప్రకటన
నిట్ నం. DB/BNG/03/2023-24/1 నుండి 4 తేది: 10.07.2023
పనుల యొక్క సంఖ్య: 4 నం.లు. పనుల యొక్క పేరు: యాదాద్రి, భువనగిరి జిల్లాలో PHC సబ్ సెంటర్ పనుల యొక్క మొత్తం: రూ.36.21 లక్షలు. టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్‌కు మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలుకు: 10.07.2023కు 19.07.2023 మ.3.30 వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ: 19.07.2023 @ మ.3.30 గం. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: 19.07.2023 @ సా.4.00గం. 10.07.2023 నుండి 19.07.2023 మధ్య ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్‌లో టెండర్ డాక్యుమెంట్లు అందుబాటులో ఉంటాయి. టెండర్ వివరాలు: www.tender.telangana.gov.in లోనికి లాగిన్ అయి చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిల్లా (R&B) అధికారి, యాదాద్రి భువనగిరి.
DIPR.No.985-DP/CL/Advt/1/2023-24 తేదీ: 11.07.2023

వార్త

గుర్తుంచుకొని బాధపడే కంటే మరచిపోవడమే మేలు.

-లెటీషియా ల్యాండన్

# మాటల్లోనే మహిళా రక్షణ!


మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా నేరస్తులపై కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు.అయినా అవేమీ ఆగడంలేదు. అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం.మానవీయ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. నైతిక విలువలను పట్టించుకోవడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తే కాలయముడిగా మారి కర్కశంగా హత్యలు చేస్తున్నారు. సొంత కూతురిపైనే అత్యాచారానికి ప్రయత్నించి మట్టుపెట్టాడు మరొక కామాంధుడు.ఇక ప్రేమించలేదని, అన్నెంపున్నెంఎరుగని అమాయక యువతులను దారుణంగా చంపిన సంఘటనలు కోకొల్లలు. దాదాపు అన్ని సంఘటనల్లోనూ పోలీసులు నిందితులను ఒకటి, రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. కటకటాల వెనక్కి పంపుతున్నారు. అయినా మార్పురావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా జంకుగొంకులేకుండాపోయింది. మొన్న విశాఖపట్నంలో ఒక మైనర్ బాలికను అదే పాఠశాలలో ప్యూన్‌గా పనిచేస్తున్న ఒక కిరాతకుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆ బాలిక నగ్నంగా ఉన్న ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలువచ్చాయి. ఆ వ్యక్తితోపాటు మరికొందరు కూడా ఈనేరంలో పాలుపంచుకున్నట్లు అభియోగాలు వెలువడ్డాయి. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని అమాయకురాలైన ఆ బాలికను చికిత్స కోసం ఆస్పత్రికి పంపించారు. ఇటీవల వివిధ కేసుల్లో నేరస్తుడు అయిన ఒక యువకుడు శిక్ష అనుభవించి బయటకు వచ్చి మరుసటి రోజే ముక్కుపచ్చలారని ఒక బాలికపై అత్యాచారం చేశాడు. గతంలో చెన్నైలో ప్రేమించలేదని ఒక యువతిని అందరు చూస్తుండగా రైల్వేస్టేషన్‌లో కామాంధుడు పొడిచి దారుణంగా హత్యచేశాడు. మొన్న బెంగళూరులో శ్రీకాకుళానికి చెందిన ఒక ఉద్యోగిని ప్రేమ తిరస్కరించినందుకు పట్టపగలు నడిబజారులో పొడిచి చంపాడు. ఉన్మాదిలాగా మారి ఇష్టానుసారంగా కత్తితో ఎక్కడపడితే అక్కడ పొడవడంతో రోడ్డుమీదపడి అర్తనాదాలు చేస్తూ ఆ యువతి కన్నుమూసింది. దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు జరుగుతున్నాయి. ఇక వేధింపులకు హద్దే లేకుండాపోతున్నది. జాతీయ నేరవిభాగం గణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. కానీ ఒక్క 2020లోనే ఇరవైఎనిమిదివేల నలభైఆరు కేసులు చోటుచేసుకున్నాయంటే ఏ స్థాయిలో పెరిగిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు.ఇందులో రెండువందల ఇరవైఆరుకుపైగా సామూహిక అత్యాచార కేసులు రికార్డు అయ్యాయి. రికార్డుకు రాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. భారత్‌లో 2020లో నాలుగు లక్షల ఇరవైమూడువేల మంది మహిళలు అదృశ్యమయ్యారు.ఇందులో దాదాపు ఎనభై వేల మంది బాలికలు ఉన్నారు. వారిలో చాలా మంది ఆచూకీ లభించడం లేదు. వారు బతికి ఉన్నారో లేదో తెలియక కుటుంబ సభ్యులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నేరంజరిగిన తర్వాత రికార్డు సమయంలో నిందితులను పట్టుకోగలుగుతున్నారు కానీ జరక్కుండా చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలు కొట్టివేయలేం. నడిరోడ్డుపై మహిళల్ని దాడులకు పాల్పడుతున్నా ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. వీడియోలుతీసి సామాజికమాధ్యమాల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారే తప్ప అడ్డుకునేందుకు ఎవరూ సాహసించకపోవడం దురదృష్టకరం. చదువు సంధ్యలు పెరిగేకొద్దీ ప్రవర్తనలో కూడా మార్పు రావాలి. సభ్యత,సంస్కారం పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది విజ్ఞానం ఆర్జించేకొద్దీ మంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. చాలాసంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే, విద్యావంతులే.కానీ దురదృష్టవశాత్తు అలాంటి విద్యావంతులే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు.జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం,పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. మొత్తంమీద ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనే దానికి ఈసంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ముఖ్యఉద్దేశంతో ఎంతోకృషి జరుగుతున్నది.ఒక్క భారత్‌లోనేకాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి.ఎన్నెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి.అయినా అవి సరిపోవడంలేదు. ఇప్పటికీ మనచుట్టూ సమాజంలో కోట్లాది మంది మహిళలు పలురకాల హింసలకు గురవుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో స్త్రీ,పురుషుల మధ్య అసమానతలు లెక్కగడితే స్త్రీని దేవతలా కొలిచే సంప్రదాయం మన భారతావనిలోనే ఉంది.కానీ మహిళలపై జరుగుతున్న హింసలో కూడా భారత్ అగ్రస్థానంలో ఉండడం దురదృష్టకరం.ఏదిఏమైనా మహిళా రక్షణమాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ఈ భారం పాలకులపైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలి. సమాజం కూడా ఆలోచించాలి.అన్నింటికంటే ముందు పోలీసులు ఈ కేసుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తిరుగులేని సాక్ష్యాలుసేకరించి నేరస్తులు ఏ పరిస్థితుల్లోనూ తప్పించుకోకుండా కోర్టుల ముందు రుజువు చేసి శిక్షలు వేయించాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. దీనికితోడు ఇలాంటి కేసుల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

ప్రతి మతం చెబుతుంది. తన మీద తనకు నమ్మకం లేనివాడే నాస్తికుడు అని.



స్వామి వివేకానంద

దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్లే.



చాణక్యుడు

# రహదారి భద్రతపై అధ్యయనం అవసరం

**ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలు కౌమార దశకు చేరుకునే క్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి.ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి.**



డాక్టర్ నీలం సంపత్

దేశంలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ గతేడాదికి సంబంధించిన రోడ్డు ప్రమాదాల నివేదిక తాలూకు గణాంకాల ప్రకారం సరైన కూడళ్లు లేని మూలంగా మెట్రోనగరాల్లో జరుగుతున్నరోడ్డు ప్రమాదాలలో దేశంలో మన రాష్ట్ర రాజధాని హైదరాబాదే నెంబర్ వన్. అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణలేని కూడళ్లలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోసైతం దానిదే ద్వితీయ స్థానం. మద్యం మత్తులో వాహనాలు నడపడంతోపాటు వాహనాలు అదుపుతప్పడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో మూడోస్థానం. బ్లాక్‌స్పాట్స్‌ల మూలంగా, బోల్తాపడడం ద్వారా, టీ జంక్షన్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలలో నాలుగోస్థానం. ఎదురెదురుగా ఢీకొట్టడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో ఐదోస్థానం. కాగా మితిమీరిన వేగంతో నడుపుతున్న మోటారు కార్లు,లారీలు, ఇతర వాహనాలతోపాటు హెల్మెట్ లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనాల ప్రమాదాలలో ఆరో స్థానం. రోడ్లపై ప్రమాదకరమైన గుంతలతోపాటు లైసెన్సులు లేకుండానే వాహనాలు నడుపుతున్నవారి మూలంగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలలో ఎనిమిదో స్థానం. అదే విధంగా రాష్ట్రంలో విస్తరించి ఉన్న జాతీయరహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోనూ ఎనిమిదో స్థానంతో మన రాష్ట్రం అన్ని రకాలరోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే తానే తొలి పది స్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టను మూటగట్టుకోవడం దురదృష్టకరం. దేశ సరిహద్దుల్లో యుద్ధభూమిలో సిపాయిల కన్నా రహదారులపై ప్రయాణించే వ్యక్తులే ఎక్కువ ప్రమాదాల బారినపడి మృత్యువాతపడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.ఏతావాతా అన్ని ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణం మానవ తప్పిదాలే. అందులో మరీ ముఖ్యంగా అతివేగంతో వాహనాలను నడపడంతోపాటు మద్యంమత్తులో వాహనాలు నడపడం, ఏకాగ్రతను కోల్పోవడం, దృష్టిమరలడం, అలసిపోయి నిద్రలోకి జారుకోవడం, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతోపాటు రహదారుల నిర్మాణ,నిర్వహణలోపాలే కాకుండా డ్రైవర్లు, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడాలే ప్రధాన కారణాలుగా రుజువవుతున్నాయి. నిన్నటికినిన్న హైదరాబాద్ మహానగరంలో లైసెన్స్‌లేని ఓ యువకుడు అపరిమిత వేగంతో నడిపిన కారు మూలాన ఉదయం వాకింగ్ చేస్తున్న తల్లీకూతుళ్ల మరణంతోపాటు బైక్ అత్యంత వేగంతో ఢీకొట్టిన ఫలితంగా పాఠశాలకు వెళ్తున్న బాలిక మరణం.రహదారిపై తన స్కూటీపై తన మానాన తాను వెళ్తున్న జిహెచ్‌ఎంసి ఉద్యోగిని అతి వేగంగా వచ్చిన ఓ బిఎండబ్ల్యూ కారు ఢీకొట్టి ప్రాణాలు తీసిన ఉదంతాలేకాదు, హైదరాబాద్ మహానగరంలో ఫ్లైఓవర్లపై నుండి కిందపడడం ద్వారానే కాకుండా జనసమ్మర్దం అధికంగా ఉన్న రద్దీప్రాంతాలలో కూడళ్లలో జంక్షన్లలోనే కాదు జాతీయ రహదారులపై కంటైనర్లు,లారీలలాంటి భారీ వాహనాలు పదుల సంఖ్యలో అమాయకులైన పాదచారులు, ప్రయాణికుల ప్రాణాలను తీస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మొన్న వేకువ జామున నాలుగు గంటలకు పొరుగు రాష్ట్రంలో కడప శివారు ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌ల అధికారిక వాహనాన్ని అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టిన ఫలితంగా విధినిర్వహణలో సదరు అధికారులు మరణించడంగుండెల్ని పిండేస్తోంది. ఆదిలాబాద్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికుల హఠాన్మరణం. అత్యంత సురక్షిత ప్రయాణానికి హామీని కలిగించే ఓల్వో బస్సులు సైతం డివైడర్లను ఢీకొట్టి పదులసంఖ్యలో ప్రయాణికులను అగ్నికీలలకు ఆహుతి చేస్తున్నాయి. పత్రికలు, ప్రసార సాధనాలలో రోడ్డుప్రమాదాలకు సంబంధించిన వార్తలే పతాకశీర్షికలుగా కనపడుతున్న వైనం బాధాకరం. మిగతా అన్ని మౌలికాంశాలను గాలికొదిలి కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే



వారిపై భారీ జరిమానాలు విధించడం లాంటి చర్యలు తీసుకుంటే చాలు రోడ్డు ప్రమాదాల నివారణ దానంతటఅదే జరిగిపోతుందనే భ్రమతో ప్రభుత్వాలు పనిచేస్తున్న వైనంవిస్తుగొలుపుతోంది.నిజానికి రహదారులపై తిరుగుతున్న వాహనాలలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది కొరత మూలాన వారి వలలో చిక్కుకునే వారి శాతం సింగిల్ డిజిట్ దాటడం లేదు.మరోవైపు ట్రాఫిక్ విధులను నిర్వర్తిస్తున్న పోలీసుల్లో అధికశాతం మంది సదరు డ్యూటీని పనిష్మెంట్‌గా భావించే క్రమంలో చిత్తశుద్ధితో పనిచేయలేకపోతున్నారేమోననే భావన కూడా వ్యాప్తిలోఉంది. ఫలితంగా రోడ్డుపై తిరగాడుతున్న వాహన చోదకులలో ట్రాఫిక్ వలలో చిక్కుతున్న వారు కేవలం తొమ్మిది శాతం మందే అని సర్కారు లెక్కలే స్పష్టంగా చెబుతున్నాయి. వారిపై జరిమానాల కొరడా విధిస్తే మిగతా 91 శాతం మంది వాహన చోదకుల ప్రవర్తన ఎలామారుతుందో బోధపడడం లేదు. ఇకపోతే బ్లాక్‌స్పాట్లను గుర్తించి హెచ్చరికలు చేయడం కాదు. వాటిని తొలగించడం ద్వారా ప్రమాదాలకు ఆస్కారమే లేని రహదారులను నిర్మించాలి. రహదారులపై అనునిత్యం తిరగాడే వాహనాల ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టాలి. డ్రైవర్లుగా లైసెన్స్‌లను పొందగోరే అర్హులైన వ్యక్తుల నైపుణ్యాలను శాస్త్రీయంగా పరీక్షించి లైసెన్సులను జారీచేయాలి.కాలానుగుణంగా వాహనాల తయారీలో వస్తున్న మార్పులకనుగుణంగా డ్రైవింగ్ కళాశాలల్లో నిపుణులచేత డ్రైవర్ల సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసే శిక్షణాతరగతులు నిర్వహించాలి. ఇబ్బడిముబ్బడిగా రోడ్లపై తిరుగుతున్న వివిధరకాల వాహనాలకు,వాటి డ్రైవర్లకు సేఫ్ డ్రైవింగ్ స్కిల్స్‌ని నేర్పే ట్రాఫిక్ పాలసీని రూపొందించి అమలుపరచాలి. కాలానుగుణంగా మోటార్ వాహనాల నిర్మాణంలో అవి కలిగివుండే ఫీచర్లలో వస్తున్న మార్పులతోపాటు వాటినిఉపయోగిస్తున్న వినియోగదారుల డ్రైవింగ్ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేస్తూ,సదరు వాహన అవసరాలకు సరిపడే రహదారుల నిర్మాణంతోపాటు లైసెన్సింగ్ విధానాన్ని రూపొందించి అమలుచేసే క్రమంలో మోర్త్‌చేసుకున్న కృషి అభినందనీయమే. అయితే 68 లక్షల కిలోమీటర్ల రోడ్ల విస్తీర్ణతతో కొనసాగుతున్న అమెరికా తర్వాత 63.7లక్షల కిలోమీటర్ల రోడ్డు విస్తీర్ణతతో ప్రపంచంలో రెండవస్థానానికి చేరుకున్న మనదేశంలో 140కోట్లపైచిలుకు ప్రజలు రోడ్డు యూజర్లుగా మారి సదరు రహదారులపై ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ తమ ప్రయాణాన్ని కొనసాగించాలి. రెండేళ్ల క్రితం మోర్త్ మార్గదర్శకాలననుసరించి ప్రభుత్వం పారిశ్రామిక రంగం, అకాడెమియా పరిపూర్ణ భాగస్వామ్యంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా డేటా ఎనలటిక్స్ తోడ్పాటుతో 2025వ సంవత్సరం వరకు 50శాతం రోడ్డుప్రమాదాలను నివారించే లక్ష్యంతో మహారాష్ట్రలో ప్రారంభమైన ఐరాస్టే ప్రాజెక్టు అమలు ఊసేతీయడంలేదు.ప్రపంచబ్యాంకు ప్రాయోజిత ఐరాడ్ పథకం అమలు ద్వారా ప్రమాదాల డేటాబేస్ తయారీ అందనిద్రాక్షగా మారుతోంది.రాజస్థాన్,ఢిల్లీ లాంటి ఇతర రాష్ట్రాలలో అమలుపరుస్తున్నా మన రాష్ట్రం దానిని కాగితాలకే పరిమితం చేయడం గమనార్హం.మోర్త్ తన రహదారిభద్రత కేలండర్‌లో భాగంగా ప్రతియేడాది దేశంలో జనవరినెలలో రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్న వైనం ఓ సాంప్రదాయంగా కొనసాగుతోంది.అయితే సర్కారువారు యేటా తయారుచేసే నేరాల గణాంకాల ప్రకారం జనవరి మాసంలోనే అధికశాతం రహదారి ప్రమాదాలు జరుగుతుండడాన్ని పరిశీలించినప్పుడు డిసెంబర్ ఆఖరి వారంలో ప్రారంభమయ్యే క్రిస్మస్ పండగతోపాటు న్యూ ఇయర్ వేడుకలే అధికరోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నందున జాతీయరహదారి భద్రతా ఉత్సవాలను నవంబర్‌లేదా డిసెంబర్ మాసాలలో జరిపితే సదరుఉత్సవాల అవగాహనతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గింవచ్చనే రవాణా రంగనిపుణుల అభిప్రాయాన్ని పరిగణనంలోకి తీసుకోవాల్సిందే. ఐక్య రాజ్యసమితి నిర్దేశాలననుసరించి ప్రపంచబ్యాంకు ప్రాయోజిత పథకాల అమలు కోసం వందలకోట్ల రూపాయల నిధులను రహదారి ప్రమాదాల నివారణ కోసం ఖర్చుచేస్తున్నప్పటికీ ఘోర రోడ్డుప్రమాదాలను అరికట్టలేకపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఆధునిక మానవుల జీవనంలో అనివార్యమైన భాగంగా మారిన రహదారి ప్రయాణాన్ని పూర్తి భద్రతతో కొనసాగించడానికి అవసరమైన ట్రాన్స్‌పోర్ట్ పాలసీని రూపొందించడంతోపాటు దానిని అమలు పరచడానికి అవసరమైన స్థాయిలోయమ్.వి.ఐ, ఎ.యమ్.వి.ఐల నియామకాలను సత్వరమే పూర్తిచేయాలి. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలుకౌమార దశకుచేరుకునేక్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి.ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి. ●

## ప్రజావాక్కు



### పాడి రైతులకు మొండిచెయ్యి!

**అమూల్‌తో** రాష్ట్ర పాడి రైతులకు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి చెబుతున్న మాటల్లో నిజం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా అమూల్‌ని ప్రమోట్ చేయడం కోసం ప్రజాధనం వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది. అయినా పాడి రైతులకు ఒరిగింది ఏమీ లేదు. తాము అధికారంలోకి వస్తే సహకార పాల డైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు నాలుగు రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్న హామీని తుంగలో తొక్కి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. పశువుల బీమా అతీగతీ లేదు. పశువైద్యుల నియామకాల్లేవు.ప్రజల్లో ప్రతివర్గాన్ని మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారు. అందరినీ మోసగించారు. పాలకులకు రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రేషన్ కార్డులు అందివ్వాలి

**సంక్షేమ** పథకాలకోసం విధించిన నిబంధనల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది మంది పేద, కింది, మధ్యతరగతి ప్రజలు అర్హులుకాకుండాపోతున్నారు. దీంతో వార్డుగా, గ్రామసచివాలయాలు, ప్రజాప్రతినిధులు చుట్టూ సంవత్సరాలు తరబడి తిరిగినా ప్రయోజనం లేకుండాపోతుంది. రేషన్‌కార్డు లేకపోవడంతో ఉచితంగా ఇచ్చేరేషను బియ్యం,పింఛను, ఆరోగ్యశ్రీ లాంటి ముఖ్యమైన సంక్షేమపథకాలకు కూడా కొంతమంది సామాన్యులు దూరంగాఉంటున్నారు.జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షలాంటివి కార్యక్రమాలు చేసినాఅర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందడంలేదు. రేషన్‌కార్డులు లేక సంక్షేమ పథకాలు అందక సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వి.ఆర్.వో లాంటి వారితో సోషల్ ఆడిట్ ద్వారా ఆర్థిక పరిస్థితి నిర్ధారించి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి.

-బి.బి.రామకృష్ణరావు, కాకినాడజిల్లా

### చేపల చెరువుల నిర్మాణం

**తెలంగాణ** రాష్ట్రంలోకూడా చేపలచెరువు నిర్మాణం కోసం రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. రైతుల పంట పొలాల్లో నీటి వసతి ఉన్న రైతులకు చేపల పెంపకం తగిన శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి మార్గంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి చేపల చెరువులను నిర్మించాలి.తెలంగాణ రాష్ట్రంలోనిచెరువులలో ప్రభుత్వం చేప పిల్లల పెంపకం చేస్తుంది. చేపల మార్కెట్‌లో చేపలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి..

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ధరలను అదుపు చేయాలి

**దేశవ్యాప్తంగా** నిత్యావసర వస్తువుల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారం అవుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధరకిలో 100రూపాయలు పైగానే ఉంది. ఇదే టమోటా రెండు నెలల క్రితం మార్కెట్‌లో కిలో ధర ఒకరూపాయి కూడా లేకపోవడంతో రైతులు పొలాల్లోనే వదిలేయడం బాధాకరం. కూరగాయలు,పప్పుధాన్యాలు, పాలు,ఇతర నిత్యావసరాలధరలు అన్నీ ఆకాశాన్నంటాయి. అందువల్ల సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంతోపాటు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. తక్షణ ఉపశమన చర్యలతోపాటు సమగ్ర ప్రణాళికలు దీర్ఘకాలికంగా అమలు చేయాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

**రాష్ట్రంలో** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశచట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆచట్టంలో అనేకలోపాలు కేంద్ర న్యాయశాఖగుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతం అవుతుంది.మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు వేధింపులకు పోలీసులపైనే కేసులు నమోదు అవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అనిచెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎమ్మెల్యేలదే తప్పా?

**ఈ అవినీతి** ఎమ్మెల్యే మాకు వద్దు అని పలు నియోజకవర్గాల్లో అధికార వైకాపా కార్యకర్తలు గగ్గోలు పెడుతూ తమ అసమ్మతి తెలియచేస్తున్నారు.నిజానికి ఈ ఎమ్మెల్యేలందరూ చాలా డబ్బు ఖర్చుపెట్టి ఎన్నికల్లో విజయం సాధించారు. ఖర్చుపెట్టిన దానికి నాలుగు రెట్లు సంపాదించడానికి అవకాశం కల్పిస్తామన్న హామీతోనేవారుబరిలోకిదిగారు.మరలఎన్నికల్లో గెలవాలంటే మరింత ఖర్చుపెట్టాలి? ఇళ్లస్థలాల నుంచి మట్టి, ఇసుక, కొండలు, గుట్టలు అన్నీ కబళిస్తున్నారు. ఇందుకు పాలకులదే బాధ్యత కాదా? ఈ దోపిడీలో అసలు ముద్దాయి ఎవరో కార్యకర్తలు గుర్తించాలి.

- గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు

# పాఠశాల విద్యకు పట్టం కట్టేదెప్పుడు!


మధుపాళీ

ప్రపంచదేశాల్లో అతిపెద్ద విద్యావ్యవస్థగా పేరొందిన సువిశాల భారతంలో 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల ఉపాధ్యాయులు, 26.5 కోట్ల విద్యార్థినీవిద్యార్థులు ఉన్నారని తెలుస్తున్నది. 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించిన తాజా నివేదిక ఆధారంగా వివిధ రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల 'ఫెర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్, పిజిఐ'లను నిర్ణయించి పలు ఆసక్తికరమైన విశ్లేషణలను బహిర్గతపరచింది. పాఠశాల విద్యపట్ల స్పష్టమైన శాస్త్రీయ అధ్యయనానికి ఆధారంగా ఇండికేటర్లతోపాటు వాటి వెయిటేజీ పాయింట్లుగా బోధన ఫలితాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్, వెయిటేజ్ 240 పాయింట్లు) అందుబాటు (ఆక్సెస్, వెయిటేజ్ 80పాయింట్లు), మౌలిక వనరులు/ ఇతర వసతులు/ (ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ ఫెసిలిటీస్, వెయిటేజ్ 190 పాయింట్లు) సమాన అవకాశాలు (ఈక్విటీ వెయిటేజ్ 260 పాయింట్లు)పాలన పద్ధతులు(గవర్నెన్స్ ప్రాక్టీస్, వెయిటేజ్ 130 పాయింట్లు),ఉపాధ్యాయ విద్య, శిక్షణ (టీచర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రేనింగ్, వెయిటేజ్ 100 పాయింట్లు) అనబడే ముఖ్య అంశాలను తీసుకొని నివేదిక విడుదల చేశారు. వివిధ రాష్ట్రాలకు లభించిన పాయింట్లు ఆధారంగా వివిధ రాష్ట్రాలు యూటీలను దక్ష్, ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్, ప్రచేష్ట, అకాన్ష్ గ్రూపులుగా వర్గీకరించారు. పిజిఐ 2.0 ఆధారంగా లభించిన పాయింట్లను బట్టి 940పైగా అత్యున్నత పాయింట్లు పొందిన రాష్ట్రాలు/యూటీలకు 'దక్ష్'గ్రేడ్‌ను కనిష్టంగా 460 పాయింట్లు లోపు పొందితే అకాన్షీ-3 గ్రేడ్‌ను ఇవ్వడానికి నిర్ణయించారు. అత్యున్నత 'దక్ష్' ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్ గ్రేడ్‌లను ఏ ఒక్క రాష్ట్రంకూడా పొందలేకపోవడం విచారంగా ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 543.8 పాయింట్లతో ప్రచేష్ట-3 గ్రేడ్‌ను 479.9 పాయింట్లతో తెలంగాణ అకాన్షీ-1, గ్రేడ్‌ను పొంది జాబితా దిగువన చోటును పొందడం మనకు విచారకరంగా ఉన్నది. లెర్నింగ్ అవుట్‌కమ్స్‌లో ఎపికి 47.80,తెలంగాణకు 36.60 పాయింట్లు, విద్యాలయ అందుబాటు(ఆక్సెస్)లో ఎపికి 61.30,తెలంగాణకు 53.70 పాయింట్లు, మౌలిక వసతుల్లో ఎపికి 83.97, తెలంగాణకు 56.19 పాయింట్లు, సమాన అవకాశాల కల్పనలో ఎపికి 222.95, తెలంగాణకు 219.54 పాయింట్లు, ప్రభుత్వ పాలనలో ఎపికి 67.48, తెలంగాణకు 5330 పాయింట్లు, టీచర్ ఎడ్యుకేషన్ శిక్షణలో ఎపికి 60.29పాయింట్లు, తెలంగాణకు 60.58 పాయింట్లు లభించాయని నివేదికస్పష్టం చేసింది.ఉచిత పాఠశాల విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం, డ్రాప్ అవుట్లను తగ్గించడం, నమోదులు పెంచడం,ఉన్నత విద్యవైపు పయనించేలా చర్యలు తీసుకోవడం నిరంతరం జరగాలి. పాఠశాల పరిసరాల పరిశుభ్ర వాతావరణం, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా,ఆటస్థలం,కంప్యూటర్ ఉపకరణాలు,ఇంటర్నెట్ గ్రంథాలయం, పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్, వినోద వనరులు లాంటివి కల్పించడం అరుదుగా కనిపిస్తున్నది. సమాజంలోని అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను కల్పించడం, ఉన్నత విద్య నమోదును పెంచడం నిరంతరం జరగాలి. విద్యార్థులు హాజరు,అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకాలు, ఉపాధ్యాయ ఖాళీలనుపూరించడం లాంటిచర్యలు చేపట్టాలి. సమయానుకూలంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాల్లో తరచుగా ఉపాధ్యాయులకు సరైన శిక్షణలు ఇవ్వడంతోపాటు దేశవ్యాప్తంగా నాణ్యమైన ఉపాధ్యాయ విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి అని తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు గమనించి రానున్న రోజుల్లో పాఠశాల విద్యను దేశంలోనే అత్యున్నత దశకు చేర్చాలి. ●

# సమస్యల సుడిగుండంలో 'వృద్ధభారత్'

నేదునూరి కనకయ్య

మానవ సమాజంలో అనుభవం 'జ్ఞానం' వారసత్వ సంపదను, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే సమూహమే వృద్ధులు. మనదేశంలో 60 యేళ్లు పైబడిన వారిని వృద్ధులు, సీనియర్ సిటిజన్‌లు అంటారు. మానవ జీవితంలో వృద్ధాప్యం అనివార్యమైన, తప్పించుకోలేని దశ. ఈ వాస్తవాన్ని విస్మరించి అనేక కుటుంబాలు, సమాజం వృద్ధులను భారంగా భావిస్తున్నారు. వృద్ధులపై వేధింపులు ప్రపంచవ్యాప్త సమస్య. అభివృద్ధి చెందిన, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో వృద్ధులపై జరుగుతున్న పలురకాల హింసలు జటిల సామాజిక సమస్యగా పరిణమించిందని సామాజికవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక,ఆర్థిక,ఆరోగ్యం నిర్లక్ష్యం వృద్ధులకు శాపంగా పరిణమించింది.వృద్ధులకు ఆహారం, ఔషధాలు, భద్రత లేకపోవడం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్లవృద్ధులు అనాథలుగా మారుతున్నారు. పౌష్టికాహారం పరిశుభ్రత, సహాయం, సకాలంలో వైద్య ఆరోగ్య చికిత్సలాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేకపోవడం, వృద్ధులను బెదిరించడం, అరవటం, తిట్టడం, కొట్టడం మొన్నగు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణకు చర్యలు సమావేశాలు నిర్వహించి వృద్ధుల సంక్షేమం పునరావాసం హక్కుల రక్షణకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలి. ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధిసంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉచిత వైద్యసేవలు,రవాణా సౌకర్యాలు కల్పించాలి. ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పేర్కొనడం గమనార్హం. 2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియన్స్‌కు చేరుతుందని అంచనా వేయబడింది. జనాభాలో నాలుగు నుండి ఆరు శాతం వృద్ధులు ఏదోఒక రకమైన దుర్వినియోగానికి గురవుతున్నారని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో వృద్ధుల జనాభా 1951-1991 సంవత్సరాలమధ్య 20 మిలియన్లు ఉండగా 1991-2001 సంవత్సరాల మధ్య 57 మిలియన్లకు పెరిగింది. 2050 నాటికి వృద్ధులసంఖ్య దాదాపు 324మిలియన్లకు పెరుగుతుందనిఅంచనా. ప్రపంచంలో అత్యధికసంఖ్యలో వృద్ధులు ఉన్న దేశంగా భారతదేశం 'వృద్ధాప్యదేశం' అనే గుర్తింపు పొందింది. 2001 గణాంకాల ప్రకారం 75శాతం మంది వృద్ధులు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు.వృద్ధుల్లో 48.2 శాతం మహిళలు వీరిలో 55 శాతం మంది వితంతువులు మొత్తం 73 శాతం మంది వృద్ధులు నిరక్షరాస్యులు. శారీరక శ్రమపై ఆధారపడినవారు.రెక్కాడితే డొక్కాడని స్థితిలో జీవితాలను సాగదీస్తున్నారు. మూడింట ఒకవంతు మంది దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారని నివేదికలో తేలింది. 66 శాతంమంది వృద్ధులు తగిన ఆహారం దుస్తులు నివాసం లేకుండా



దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. 90శాతం మంది ప్రైవేట్ అసంఘటిత రంగానికి చెందినవారు సాధారణ ఆదాయ వనరులులేవు. కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. భారతదేశంలో 60యేళ్ళ వయసు పైబడిన వృద్ధులసంఖ్య దాదాపు 17కోట్లు వీరిలో 71శాతం గ్రామాల్లో 29శాతం. పట్టణాలలో నగరాలలో నివసిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మనదేశంలో ప్రజల సగటు జీవితకాలం 32 సంవత్సరాలు. దేశంలో ఆధునిక వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఆధునిక చికిత్సవిధానాలు అందుబాటులోకి వచ్చాయి. పౌష్టికాహారం ఆరోగ్యంపట్ల అవగాహనపెరిగింది. జీవన ప్రమాణాలు మెరుగుపడడంవల్ల నేడు ప్రజల సగటు జీవితకాలం 70ఏళ్లకు పెరిగింది. దేశంలో వృద్ధులు ద్వంద్వ వైద్యసమస్యలతో బాధపడుతున్నారు అనగా సంక్రమించే నాన్ కమ్యునికేబుల్ వ్యాధులతో బాధపడుతున్నారు. 70 శాతంకంటిచూపు సమస్య, 16శాతం వినికిడి సమస్య, 46శాతం గుండెజబ్బులు, 21 శాతం మధుమేహం, 12 శాతం నిద్రలేమి, ఒత్తిడి మానసిక సమస్యలతో బాధపడుతున్నారు.రోగనిరోధక శక్తి క్షీణత, సంబంధిత శారీరక మార్పులు అంటువ్యాధులు, క్షయలాంటి వ్యాధులను వృద్ధులు ఎదుర్కొంటున్నారు. శ్వాసకోశ రుగ్మతల వల్ల 10 శాతం మరణాలకు కారణమవుతున్నారు. 81శాతం వృద్ధులు ఆధునిక సమాజంలో పెరుగుతున్న ఒత్తిడి మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.77శాతం మందిఅత్తగారు కోడళ్ల మధ్య విబేధాలు ఉన్నట్లు సర్వేలో తేలింది. ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు 9శాతం ఉన్నారు.హెల్ప్‌ఏజ్ ఇండియా చేసినసర్వే ప్రకారం 47శాతం వృద్ధులు తమ ఆర్థిక ఆరోగ్య అవసరాల కోసం తమ సంతానంమీద ఆధారపడి జీవిస్తున్నారు.37శాతం ప్రభుత్వం అందించే పెన్షన్ల మీద ఆధారపడి జీవితాలను నెట్టుకొస్తున్నారు. వృద్ధులో సగం మంది తీవ్రమానసిక ఒత్తిడితో జీవితాలను గడుపుతున్నారు. విదేశీ చదువు, విదేశీ కొలువుపై మోజుతో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంవల్ల దేశజనాభాలో 12 శాతంఉన్న వృద్ధుల్లో మహిళలు, పురుషులు వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్నారు. వృద్ధుల సంరక్షణ కొరకు చట్టాలు,పలు పథకాలు రాజ్యాంగపరమైన హక్కులున్నాయి.రాజ్యాంగంలోని 41,46 ప్రకరణలు వృద్ధుల సౌకర్యం గురించి తెలియచేస్తున్నాయి. భారతీయ హిందూ వివాహ చట్టం 1956లోని 20వ సెక్షన్ వృద్ధుల తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత గురించి చెబుతుంది. సిపిసిలోని 125వ సెక్షన్ తల్లిదండ్రులు తమ సంతానంనుండి జీవనభృతి కోరవచ్చు. వృద్ధులు, తల్లిదండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం 2007 ప్రకారం వారసులు తమ సంతానం వృద్ధుల కనీస అవసరాలు తీర్చాలి. వృద్ధుల దుర్వినియోగం, వృద్ధులపై వేధింపులు జరిగినప్పుడు పోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగం నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధుల వేధింపులు నివారణకు కావలసిన సమాచారాన్ని అందించే నేషనల్ సెంటర్ ఆన్ లాఅండ్ ఎల్డర్స్‌రైట్స్ లాంటి పోర్టర్లు అందుబాటులో ఉన్నాయి.వృద్ధుల వేధింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. తల్లిదండ్రులను పోషించని ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

(రచయిత: అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం)

# బంగారం స్మగ్లింగ్: ఎస్ఐ అరెస్టు

## ఆయన ఇంటి నుంచి బ్లాంక్ చెక్ స్వాధీనం



**సూరత్, జులై 11:** దాదాపు 25 కోట్ల విలువైన బంగారం స్వాధీనానికి సంబంధించి ఓ పోలీసు అధికారిని డీఆర్ఐ అధికారులు అరెస్టు చేసినట్లు మంగళవారం అధికారి ఒకరు చెప్పారు. సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పేస్ట్ రూపంలో బంగారాన్ని స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.సూరత్ విమానాశ్రయంలోని ఇమ్మిగ్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎస్ఐ పరాగ్‌దవే 48.2 కిలోల బంగారం ముద్ద ను స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తూ దొరికాడని డిఆర్ఐకి చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాయన్ సుఖద్వాలా తెలిపారు. అయితే సదరు ఎస్ఐ, ముగ్గురు విమానప్రయాణికులు తెచ్చిన బంగారంలో కొంతభాగాన్ని విమానాశ్రయంలోని శౌచాలయంలో దాచి ఉంచి స్మగ్లింగ్‌కు పాల్పడ్డాడని ఆయన అన్నారు. ఎస్ఐ దవేను విచారణ నిమిత్తం రెండురోజులపాటు డీఆర్ఐ కస్టడీకి మంగళవారం స్థానిక కోర్టు రిమాండ్ చేసినట్లు చేసినట్లు సుఖద్వాలా అన్నారు. షార్జా నుంచి సూరత్ విమానాశ్రయంలో దిగిన ముగ్గురు ప్రయాణికులను బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడినందుకు అరెస్టు చేశారు. వీరు బంగారాన్ని పేస్ట్ రూపంలో తెల్ల రంగు ప్యాకెట్లలో దాచి తెచ్చారని సుఖద్వాలా అన్నారు. సదరు ప్రయాణికులు ఆ బంగారాన్ని ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ వద్ద స్క్రీనింగ్ నుంచి తప్పించేందుకు దాన్ని ఆక్యుపేషనల్ దాచి ఉంచాలని బంగారం ఉన్న పార్సెళ్లను నిందితుడు ఎస్ఐకి అందజేశారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరించారు. అయితే ఎప్పుడైతే ఆ ముగ్గురు ప్రయాణికులు అరెస్టయిన విషయం తెలియగానే ఎస్ దవే.. తనకు అనారోగ్యంగా ఉందని చెప్పి విమానాశ్రయం నుంచి వెళ్లిపోయాడని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. బంగారం స్మగ్లింగ్‌లో ఎస్ఐ దవేకు సంబంధం ఉందని తెలియగానే పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి రూ. 12 లక్షల విలువైన బ్లాంక్ చెక్కు స్వాధీనం చేసుకున్నారు. బంగారం స్మగ్లింగ్‌తో సంబంధం ఉన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐపై అంతర్గత విచారణకు ఆదేశించామని సూరత్ పోలీసు కమిషనర్ అజయ్ తోమర్ తెలిపారు.

## బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు విచారించదగినవే: పోలీసుల వెల్లడి



**న్యూఢిల్లీ, జులై 11:** బిజెపి ఎంపి, మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మహిళా రెజ్లర్లు ఆరోపించిన విషయం విదితమే. దీనిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టి ఛార్జిషీట్ దాఖలు చేశారు. నమోదైన ఆరు కేసుల్లో ఆయన వేధింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. నేరం రుజువైతే ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 180 మందిని విచారణ జరిపి ఛార్జిషీట్ తయారుచేశామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ కోర్టు బ్రిజ్ భూషణ్‌కు సమన్లు జారీచేసింది. కేసును విచారించదగినదని తగినసాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంది. జులై 18నకోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఒక మైనర్‌తో సహా ఏడుగురు రెజ్లర్లు, తమను బ్రిజ్ భూషణ్ లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వినేష్ ఫోగాట్, సాక్షి మలిక్, బజరంగ్ పునియా లాంటి ప్రముఖ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేపట్టారు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం రోజున ర్యాలీ నిర్వహించేందుకు యత్నించగా, పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలిసిన తర్వాత వారు తమ నిరసనను విరమించారు. జూన్ 15లోగా ఈ కేసులో ఛార్జిషీటు దాఖలు చేస్తామని ఠాకూర్ వారికి హామీ ఇచ్చిన విషయం విదితమే.



## మళ్లీ ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం..

**ఇస్లామాబాద్, జులై 11:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కష్టాలు ఇప్పట్లో తీరేట్టు లేవు. కొన్నాళ్ల క్రితమే అరెస్ట్, కోర్టు ఆదేశాలతో బయటపడ్డ ఆయన్ను ఇప్పుడు ఎన్నికల కమిషన్ వేటాడుతోంది. తాజాగా ఈసీపీ మంగళవారం ధిక్కార అభియోగాలపై ఇమ్రాన్‌కు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను జారీ చేసింది. ఆయనతోపాటు పాక్ మాజీ సమాచార శాఖ మంత్రి ఫవాద్ చౌద్రీ పేరిట వారెంటును జారీచేసింది. గతేడాది ఇమ్రాన్, ఆయన సహచరులు ఫవాద్, అసద్ ఉమర్‌లు ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషనర్‌పై అభ్యంతరకరమైన భాషను వాడినట్లు ఆరోపణలున్నాయి. పలుమార్లు హెచ్చరించినా వీరిద్దరూ ఈసీపీ ఎదుట హాజరుకాకపోవడంతో చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా తాజా అరెస్టు వారెంట్లను ఈసీపీ నలుగురు సభ్యుల బెంచ్ జారీచేసింది. మరోవైపు అసద్ మాత్రం తాను మరో కోర్టులో హాజరు కావాల్సి ఉందని పిటిషన్ దాఖలు చేయడంతో ఈసీపీ అంగీకరించింది. ఓ ట్రస్టుకు సంబంధించిన కేసులో ఇప్పటికే ఇమ్రాన్‌ఖాన్ మే నెలలో అరెస్టయ్యారు. అప్పుడే ఆయన అరెస్టు దేశం మొత్తాన్ని కుదిపేసింది. సైనిక కోర్ కమాండ్ కార్యాలయాలపై, లెఫ్టినెంట్ జనరల్ ఇంటిపై దాడులు జరిగాయి. భారీ ఎత్తున ఆస్తినష్టం సంభవించింది. ఆ తర్వాత ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈ హింసకు సంబంధించి పాక్ సైన్యం ఒక లెఫ్టినెంట్ జనరల్ సహా పలువురు సీనియర్లను విధుల నుంచి తొలగించింది. గతేడాది ప్రధాని పదవి నుంచి వైదొలగిన నాటి నుంచి ఇమ్రాన్‌ఖాన్ పలు కోర్టుల్లో కేసులను ఎదుర్కొంటున్నారు.

## మహారాష్ట్రలో ఏటిఎంను ఎత్తుకుపోయిన దొంగలు

**ముంబై, జులై 11:** మహారాష్ట్రలోని నాసిక్‌లో కొంతమంది దొంగలు ఏకంగా ఏటిఎం మెషిన్‌నే ఎత్తుకెళ్లారు. దర్జాగా లారీ తీసుకొచ్చి, మెషిన్ అందులోకి ఎక్కించి తీసుకెళ్లారు. ఈ ఏటిఎం ఉన్న చోటుకు కూతేటు దూరంలోనే పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఉండడం విశేషం. నిత్యం పోలీసులు, అధికారులు ఈ ఏటిఎంలో డబ్బులు తీసుకునేందుకు వస్తుంటారని, అలాంటి చోటుకువచ్చి మెషిన్‌నే ఎత్తుకెళ్లారని తెలిసి నమ్మలేకపోయామని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత కానీ విషయం బయటకు రాలేదు. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు, దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నలుగురు దుండగులు ఏటిఎంలోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నించారు. ముఖాలు కనిపించకుండా మాస్కులు వేసుకుని, రెయిన్ కోట్లు ధరించి ఏటిఎం మెషిన్‌ను తెరిచేందుకు విఫలయత్నం చేశారు. ఆపై తమ వెంట తెచ్చుకున్న లారీలోకి ఏటిఎం మెషిన్‌ను ఎక్కించి తీసుకెళ్లారు. ఇదంతా



అక్కడున్న సిసిటివి కెమెరాలలో రికార్డయింది. మరుసటి రోజు ఉదయం ఏటిఎం సెంటర్‌లో మెషిన్ లేకపోవడం గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఎత్తుకెళ్లిన ఏటిఎంలో సుమారు రూ.10 లక్షలు ఉన్నాయని బ్యాంకు అధికారులు చెప్పారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సిసిటివిల ఫుటేజీని సేకరించి, విజువల్స్ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో తృణమూల్ జోరు

# 13 వేల స్థానాల్లో విజయం



**కోల్‌కతా, జులై11:** పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ జోరు కనబరుస్తోంది. సాయంత్రం వరకు ఎన్నికల కమిషన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం మొత్తం 63,329 గ్రామ పంచాయతీల్లో టిఎంసి పార్టీ 12,518 స్థానాల్లో విజయం సాధించగా మరో 3,620 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక బిజెపి 2,781 స్థానాల్లో గెలుపొంది, మరో 915 స్థానాల్లో ముందంజలో ఉంది. లెఫ్ట్‌ఫ్రంట్ 959 స్థానాల్లో గెలిచి మరో 550 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 625 స్థానాలను దక్కించుకుని, మరో 276 స్థానాల్లో ముందంజలో కొనసాగుతోంది. ఇక, 928 జిల్లా పరిషత్ స్థానాల్లో టిఎంసి 16 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. పంచాయతీ సమితిల్లోనూ తృణమూల్ హవా కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 74 వేల పంచాయతీ స్థానాలకు గత శనివారం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 339 కేంద్రాల వద్ద కౌంటింగ్ కొనసాగుతోంది. ఈ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ విధించారు. రాష్ట్ర, కేంద్ర బలగాలను రంగంలోకి దింపారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మరో రెండు రోజులు పట్టే అవకాశముందని రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. ఆ ఎన్నికల్లో చెలరేగిన హింసతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణల నేపథ్యంలో కొన్ని చోట్ల పోలింగ్‌ను నిలిపివేశారు. అలా 696 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34 శాతం సీట్లలో టిఎంసి ఏకగ్రీవంగా ఎన్నికైంది. మిగతా స్థానాల్లో 90 శాతం విజయం సాధించింది.

# సిఎస్‌కెలో చోటిస్తారా? కమెడియన్‌కు అదిరిపోయే రిప్లై ఇచ్చిన ధోని

**చెన్నై:** సిఎస్కే కెప్టెన్ ఎంఎస్ ధోని తన సొంత సినీ నిర్మాణ సంస్థపై రూపొందించిన తొలి చిత్రం 'లెట్స్ గెట్ మ్యారీడ్'.ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ నిన్న చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో ఓ ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. మహేంద్రసింగ్ ధోనికి తమిళస్టార్ కమెడియన్ యోగిబాబు వీరాభిమాని అని తెలిసిన విషయం తెలిసిందే. వీళ్లిద్దరి మధ్య ఆ ఈవెంట్‌లో జరిగిన సంభాషణ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. లెట్స్ గెట్ మ్యారీడ్‌లో యోగిబాబు ఓ కీలక పాత్రలో నటించారు. ఆయన స్టేజ్‌పై మాట్లాడుతూ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి తనను తీసుకోవాలని ధోనిని కోరారు. దీనికి ధోని కూడా అంతే సరదాగా సమాధానం చెప్పారు. మా ఆటగాడు అంబటిరాయుడు ఇటీవలే ఐపిఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కాబట్టి ఆ స్థానం ఖాళీగానే ఉంది. నేను మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతాను. అయితే మీరు నిలకడగా ఆడాల్సి ఉంటుంది. కానీ మీరేమో సినిమాలతో బిజీగా ఉంటారు కదా. నేను మీకు ముందే చెబుతున్నాను. వాళ్లు మిమ్మల్ని గాయపరచాలని మాత్రమే బౌలింగ్ వేస్తారు అని చెబుతూ నవ్వులు పూయించారు ధోని. ఇక ఈ సినిమా విషయానికొస్తే హరీష్ కళ్యాణ్, ఇవానా ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ ప్రేక్షకాదరణ పొందుతోంది. రమేష్ తమిళమణి దర్శకత్వం వహించిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకురానుంది. ధోనికి ఉన్న అభిమానుల్లో కమెడియన్ యోగిబాబు ఒకరు. ధోనీ గతంలో అతడి కోసం ఆటోగ్రాఫ్ చేసిన బ్యాట్‌ను గిఫ్ట్‌గా పంపిన విషయం



తెలిసిందే. ఈ విషయాన్ని తెలుపుతూ యోగిబాబు చేసిన ట్వీట్ అప్పట్లో వైరలైంది. ఎంతో ఆనందంగా ఉంది స్వయంగా ధోనినే తన బ్యాట్‌ను నా కోసం పంపాడు. ఎప్పటికీ దాచుకుంటాను. థ్యాంక్యూ సర్ అంటూ ఈ కమెడియన్ తన ఆనందాన్ని తెలియజేశాడు. ఇప్పుడు వీరిద్దరి సంభాషణ మరో సారి నెటిజన్లను ఆకర్షిస్తోంది.

# ఎవరెస్ట్ శిఖరం సమీపంలో కూలిన హెలికాప్టర్

## ఐదుగురు మెక్సికన్లు, నేపాలీ పైలట్ మృతి



**ఖాట్మండు, జులై 11:** నేపాల్‌లో మనంగ్ ఎయిర్'కు చెందిన ఓ హెలికాప్టర్ గల్లంతైంది. ఆ సమయంలో దానిలో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. వీరిలో ఐదుగురు విదేశీయులే. వీరంతా మృతి చెందినట్లు తెలిసింది. గాలింపు చేపట్టిన సహాయక బృందాలు పైలట్‌తో పాటు ఐదుగురు మెక్సికన్ల మృతదేహాలను గుర్తించాయి. ఈ హెలికాప్టర్ సోలుకుంభు నుంచి ఖాట్మండుకు ప్రయాణిస్తుండగా దానితో సంబంధాలు తెగిపోయాయి. అధికారులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. 9ఎన్-ఎఎంవి కాల్ సైన్‌తో వ్యవహరించే ఈ హెలికాప్టర్ సోలుకుంభులోని సుర్కి అనే ప్రదేశం నుంచి గాల్లోకి ఎగిరిన 15 నిమిషాల తర్వాత కంట్రోల్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఈ ఘటన మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో చోటు చేసుకొంది. దీనిని సీనియర్ పైలట్ చెట్ గురుంగ్ నడుపుతున్నారు. అతడితోపాటు ఐదుగురు విదేశీయులు కూడా ప్రయాణిస్తున్నారు. ఈ ఘటన చోటు చేసుకొన్న ప్రదేశం ఎవరెస్ట్ శిఖరానికి సమీపంలో ఉంటుంది. ఈ విషయాన్ని నేపాల్ సివిల్ ఏవియేషన్ అధికారి జ్ఞానేంద్ర భుల్ నేపాల్‌కు వెల్లడించారు. ఆ హెలికాప్టర్లో అమర్చిన జిపిఎస్ సంకేతాలు లమ్జురాపాస్ వద్ద నిలిచిపోయినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఆ హెలికాప్టర్ జాడను కనుగొనేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా ఓ విమానం ద్వారా హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ నెలకొల్పే దిశగా యత్నాలు జరుగుతున్నాయి. ఈ హెలికాప్టర్లో ప్రయాణిస్తున్న ఐదురుగు మెక్సికన్ వాసులని తెలుస్తోంది. ఈ యేడాది జనవరిలో రాజధాని ఖాట్మండ్ నుంచి కాస్కీ జిల్లాలోని పొఖారాకు వెళ్తోన్న యతి ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మొత్తం 72 మంది మరణించిన విషయం విదితమే.

# ఉక్రెయిన్ శాంతి సాధనలో భారత్ పాత్రను ఆహ్వానిస్తాం: యుఎస్

**వాషింగ్టన్, జులై 11:** ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు భారత్ కీలక పాత్ర పోషించడాన్ని తాము ఆహ్వానిస్తామని అమెరికా వెల్లడించింది. ఈ విషయాన్ని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. భారత్ లేదా ఆ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా-ఉక్రెయిన్ మధ్య సంఘర్షణ నివారణకు ప్రయత్నిస్తున్నారా? అన్న ప్రశ్నకు సమాధానంగా మిల్లర్ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌తో సహా మరే దేశమైనా ఉక్రెయిన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతతో రాజీపడకుండా శాంతి స్థాపనకు చేసే ప్రయత్నాలను స్వాగతిస్తామని వివరించారు. ఉక్రెయిన్‌లో యుద్ధం రష్యా వ్యూహాత్మక వైఫల్యమని మిల్లర్ అభివర్ణించారు. ఈ యుద్ధంలో మాస్కో భారీ స్థాయిలో ఆయుధ, సైనిక



నష్టాలను చవిచూస్తోందని పేర్కొన్నారు. ఈ సంఘర్షణ మొదటి నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న అంతర్జాతీయ మద్దతును అమెరికా స్వాగతించింది. దీంతోపాటు ఆంక్షల దెబ్బకు రష్యా అతలాకుతలమైందన్నారు. జూన్‌లో ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌లు ఉక్రెయిన్ యుద్ధంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాలు, నియమాలను, ఐక్యరాజ్యసమితి ఛార్టర్, ప్రాదేశిక సమగ్రతలను, సార్వభౌమత్వాలను గౌరవించాలని వీరిద్దరు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. ఇక మే నెలలో జీ7 భేటీ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. యుద్ధం ముగించేందుకు అవసరమైన పరిష్కారానికి భారత్ కృషిచేస్తుందని హామీ ఇచ్చారు.

# ఇజ్రాయెల్ న్యాయ సంస్కరణలకు పార్లమెంట్ ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 11:** దేశ సుప్రీంకోర్టు అధికారాలను నియంత్రిస్తూ ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రాథమికంగా పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని బెంజిమన్ నెతన్యాహు చేపట్టిన న్యాయ సంస్కరణల్లో భాగంగా ఈ బిల్లు పార్లమెంట్ వద్దకు వచ్చింది. ఈ బిల్లు ప్రతిపక్షాల్లో, దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలకు కారణమైంది. అంతర్జాతీయంగా అమెరికా వంటి దేశాలు కూడా దీనిని తప్పుబట్టాయి. మొత్తం 124 మంది సభ్యులున్న పార్లమెంటులో 64 మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. పార్లమెంట్, మంత్రులు ఇతర ఎన్నికైన సభ్యుల నిర్ణయాలు సహేతుకంగా ఉన్నాయనే పేరిట ఇక నుంచి సుప్రీంకోర్టు కొట్టేయడానికి అవకాశం లేదు. ఇక ఈ బిల్లు చర్చకోసం కమిటీ వద్దకు రానుంది. అక్కడచర్చల అనంతరం మార్పులు చేర్పులు చోటు చేసుకొని తిరిగి తుది ఓటింగ్‌కు వెళుతుంది. దీనిపై ప్రధాని నెతన్యాహు మాట్లాడుదూ' ఇది ప్రజాస్వామ్యానికి ముగింపు కాదు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం' అని అభివర్ణించారు. న్యాయవ్యవస్థను సంస్కరిస్తామనే హామీతో తమ కూటమి అధికారంలోకి వచ్చిందని నెతన్యాహు, ఆయన సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాములు మొదటి నుంచి చెబుతూ వచ్చారు. వామపక్ష భావజాలం గల జడ్జీలతో న్యాయవ్యవస్థ నిండిపోయిందన్నది వారి ఆరోపణ. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ నిర్ణయాలను తిరస్కరించే హక్కు ప్రజలు ఎన్నుకోని న్యాయమూర్తులకు ఉండదని నెతన్యాహు వర్గం వాదిస్తోంది. సుప్రీంకోర్టుతో పాటు



దేశంలోని ఇతర కోర్టులకు జడ్జీలను నియమించే అధికారం ప్రభుత్వానికే ఉండాలంటున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాధినేతలూ ఇజ్రాయెల్ న్యాయవ్యవస్థ ప్రక్షాళనపై ఆందోళన వ్యక్తం చేశారు. మీరు వెళుతున్న దారి సరైనది కాదంటూ గతంలో నెతన్యాహుఎను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు.

## ఎస్‌యువి కారును ఢీకొట్టిన స్కూల్ బస్సు.. ఆరుగురి మృతి, పలువురికి గాయాలు



**లక్నో, జులై 11:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఘాజియాబాద్‌లో ఓ కారును స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు మరణించారు. మరికొందరికి గాయాలయ్యాయి. రాహుల్ విహార్ సమీపంలోని ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్ వే మీద మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన భయంకర దృశ్యాలు స్థానిక సిసిటివి ఫుటేజీలో రికార్డయ్యాయి. ఇందులో ఎస్‌యువి కారు, స్కూల్ బస్సు ఎదురెదురుగా రావడం కనిపిస్తుంది. రాంగ్ రూట్‌లో వస్తున్న పాఠశాల బస్సు గురుగావ్ వైపు వెళ్తున్న ఎస్‌యువి కారును ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, ఎనిమిదేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం విడియో నెట్టింట్లో వైరల్‌గా మారడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాంగ్ రూట్‌లో వస్తుంటే ట్రాఫిక్ పోలీసులు ఏం చేస్తున్నారని మండిపడుతున్నారు. బస్సుడ్రైవర్, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఆరుగురి ప్రాణాలు పోయాయని ఆరోపిస్తున్నారు.



## ఆర్టికల్ 370 రద్దు పిటిషన్లు.. ఆగస్టు 2 నుంచి పూర్తిస్థాయి విచారణ

**న్యూఢిల్లీ, జులై 11:** జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం విదితమే. వాటిని మంగళవారం పరిశీలించిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం, ఆగస్టు 2 నుంచి పూర్తిస్థాయి విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. సోమ, శుక్రవారాలు మినహా మిగతా రోజుల్లో పిటిషన్లపై రోజువారీ విచారణ ఉంటుందని తెలిపింది. ఈ కేసులో దస్త్రాలు, రాతపూర్వక వివరణల సమర్పణకు జులై 27ను తుది గడువుగా నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దును సవాలు చేసిన పిటిషనర్ల జాబితా నుంచి తమ పేర్లను తొలగించాలని కోరుతూ ఐఎఎస్ అధికారి షా ఫైజల్, శెహలా రషీద్‌లు చేసిన అభ్యర్థనకు సర్వోన్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. ఇదిలా ఉండగా, ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆ ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయని సుప్రీంకోర్టుకు కేంద్రం సోమవారం ఓ అఫిడవిట్ సమర్పించిన విషయం విదితమే. దీన్ని పరిశీలించిన రాజ్యాంగ ధర్మాసనం తాము విచారించనున్న కేసుపై ఈ అఫిడవిట్ ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దుచేసింది. జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. దీని తర్వాత స్థానికంగా హింసాత్మక ఘటనలు తగ్గిపోయాయని, అభివృద్ధిలో, సుసంపన్నతలో కశ్మీర్ దూసుకుపోతుందని తన అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది.

## విండీస్‌లో కొత్త నీరెక్కువ ,మరి భారత్‌కు పోటీ ఇవ్వగలదా?

**న్యూఢిల్లీ:** భారత్, విండీస్ ఇప్పటివరకు 98 టెస్టుల్లో తలపడ్డాయి. ఇందులో భారత్ 22 మ్యాచ్‌లు, విండీస్ 30 మ్యాచ్‌ల్లో గెలిచాయి. మిగిలిన 46 డ్రాగా ముగిశాయి. ఇదంతా గతం. 1990 వరకు విండీస్ జట్టంటే ప్రత్యర్థికి వణుకు పుట్టేదే. రిచర్డ్స్, క్లైవ్‌లాయిడ్, సోబర్స్, గ్రీనిడ్జ్, ఆంబ్రోస్, కోట్నీ వాల్ష్ వంటి భీకరమైన బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉండేవారు. ఆ తర్వాత చంద్రపాల్, లారా, జిమ్మి ఆడమ్స్,కార్ల్‌హూపర్, శర్వాన్, బ్రావో, గేల్, రామ్‌దిన్ వంటి ఆటగాళ్లు విండీస్ క్రికెట్ చరిత్రను కొనసాగించారు. ఇప్పుడు మాత్రం దాదాపు కొత్తవారితోనే మళ్లీ క్రికెట్‌ను ఆడుతున్నట్లుగా విండీస్ పరిస్థితి తయారైంది. విండీస్ జట్టులో నలుగురు మాత్రమే భారత క్రికెటర్లకు పరియమున్న క్రికెటర్లు. వారిలో కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్, జాసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కీమర్‌రోచ్ ఉన్నారు. బ్లాక్‌వుడ్ కూడా 54 టెస్టులు ఆడినప్పటికీ, మనకు కొంచెం కొత్తే. ఇక భారీకాయుడు రకీమ్ కార్న్‌వాల్ ఆడింది తక్కువ మ్యాచ్‌లే కానీ ఫేమస్ అయిపోయాడు. అల్జారీ, కీమర్, జాసన్‌లను ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు పరీక్షే. మిగతా ఆటగాళ్లు ఎలా ఆడతారనేది టీమిండియా అంచనావేయడం కష్టమే. కాబట్టి భారత ఆటగాళ్లు తేలికగా తీసుకోకుండా





ఆడితేనే విజయం సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. కొత్త ఆటగాళ్లతో కూడిన విండీస్‌తో తలపడటం వల్ల భారత్‌కు కలిగే ప్రయోజనం ఏంటనేది సగటు క్రికెట్ అభిమానికి వచ్చే సందేహం. టీమిండియా జట్టులో అనుభవజ్ఞులే ఎక్కువ. అలాగే యువ క్రికెటర్లకు ఈ సారి అవకాశం దక్కింది. రోహిత్, గిల్, విరాట్, రహానె వంటి సూపర్‌బ్యాటర్లతో పాటు యశస్వి, జైస్వాల్,రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, శ్రీకర్ భరత్ వంటి ఆటగాళ్లుఉన్నారు. తుది జట్టులోకి వచ్చే యంగ్ క్రికెటర్లకు ఇదొక మంచి ఛాన్స్. సిరాజ్ నేతృత్వంలోని పేస్ దళంలో జయ్‌దేవ్ ఉనద్కత్, నవ్‌దీప్ సైని, ముకేష్‌కుమార్ ఉన్నారు. తమను నిరూపించుకుని తదుపరి సిరీస్‌ల కోసం రేసులో ఉండేందుకు అవకాశం ఉంటుంది.

## అకాడెమీలు పథకాలు పండించే ప్రాంగణాలు కావాలి: ఆంజనేయగౌడ్

**హైదరాబాద్,జూలై 11,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు,అకాడమీలు పతకాలు పండించే ప్రాంగణాలుగా మారి అదర్శంగా నిలవాలని స్పోర్ట్‌అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) చైర్మన్ ఆంజనేయగౌడ్ ఆకాంక్షించారు. ఈమేరకు ఎల్బీస్టేడియంలోని తనకార్యాలయంలో స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీలతో రెండోరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మార్గనిర్దేశనం, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచనలను అనుసరిస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచి క్రీడల్లోనే కాకుండా విద్యాపరంగా కూడా మంచి ఫలితాలు సాధించే సంస్థలుగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా క్రీడాకారుల ఎంపిక వివిధరంగాల్లో నిష్ణాతులైలు, అనుభవజ్ఞులచే సెలక్షన్ కమిటీలు ఉండాలని. స్పోర్ట్స్ సూళ్లలో విద్యార్థినీ విద్యార్థులకు రెగ్యూలర్ హెల్త్‌చెకప్ నిర్వహించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి డైట్ విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో స్పోర్ట్ అథారిటీ ఓఎస్‌డీ డా. కె. లక్ష్మీ, డైరెక్టర్ చంద్రారెడ్డి, స్పోర్ట్స్ సూల్ ప్రత్యేక అధికారి హరికృష్ణ, చైర్మన్ ఓఎస్‌డి నర్సయ్య, స్పోర్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్‌కె బోస్‌లతోపాటు వివిధ జిల్లాల డివైఎస్‌ఓలు అధికారులు పాల్గొన్నారు.





యువ ఐపిఎస్‌లతో జరిగిన భేటీలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సీనియర్ అధికారులు అభిలాష్ బిస్త్, శిఖాగోయల్ తదితరులున్నారు.

## యువ ఐపిఎస్‌లతో డిజిపి భేటీ

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** ఇటీవల శిక్షణ పూర్తి చేసుకుని రాష్ట్ర సర్వీసుల చేరిన నలు గురు యువ ఐపిఎస్ అధికారులతో డిజిపి అంజనీ కుమార్ మంగళ వారం భేటీ అయ్యారు. ఈ సం దర్భంగా వారికి తన కార్యాలయంలో వర్క్‌షాప్‌ను నిర్వహించారు. నలుగురు యువ ఐపిఎస్ అధి కారులు శిక్షణ అనంతరం రాష్ట్ర స ర్వీసుల్లో చేరగా వారికి నాలుగుచోట్ల పోలీసు స్టేషన్లకు బాస్‌లుగా నియమించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ఐపిఎస్ అధి కారులు ఎల్లవేళల ప్రజలతో మమేకం కావాలని కోరారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరిం చాలని ఆయన సూచించారు. సామాన్యుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలని ఆయన కోరారు. పోలీసు ఉద్యోగం సవాళ్లతో కూడినదని, ఈ విషయంలో ధైర్యంగా ముందుకు సాగాలని, రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్నందున నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్గనైజేషన్స్ అదనపు డిజి అబిలాష్ బిస్త్, మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్, ఆపరేషన్స్ అదనపు డిజి విజయ్ కుమార్, మల్టీ జోన్ 2 ఐజి షా నవాజ్ ఖాసీం, పి అండ్ ఎల్ ఐజి రమేష్, శాంతి భద్రతల ఎఐజి సన్‌ప్రీత్ సింగ్, పోలీసు అకాడమి డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అభివృద్ధి కోసం కెసిఆర్ సర్కార్ చేసింది శూన్యం

### బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర అభివృద్ధికి కెసిఆర్ సర్కార్ చేసింది ఏమి లేదని బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతలరాంచంద్రారెడ్డి మండి పడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రెండు సెంటిమీటర్ల వర్షానికే హైదరాబాద్ నగరం మునిగిపోతుం దన్నారు. లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేసినా ఎందుకు సిటీ దుస్థితి మారలేదన్నారు. ఎన్నో గొప్పలు చెప్పుకునే కెటిఆరన నగరంలో ఎస్‌టిపిలను ఎందుకు నిర్మాణం చేయడం లేదని ర్పశ్నించారు. దేశంలో మిగితా నగరాలతో పోల్చితే జిహెచ్‌ఎంసి బడ్జెట్ తక్కువగా



ఉంటుందన్నారు. ఎంఐఎం చెప్పగానే మెట్రోపనులు మొదలు పెట్టారన్నారు. తొమ్మిది సంత్సరాలు పాటు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి తాగునీరు ఇస్తామని ఇవ్వలేదన్నారు. మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు. గోదావరి నీటితో నింపుతా అన్నారు అది ఏమైందన్నారు. గోదావరి నీటితో ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లను నింపుతా అన్నారు. అదీ ఏమైందన్నారు. అమృత్, హెరిటేజ్ సిటీల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు.

కెటిఆర్ బిల్డర్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిపోయారన్నారు. కేశవపురంలో కడుతామన్న రిజర్వాయర్ ఏమైందన్నారు. కెటిఆర్ చెప్పేవన్ని బూటకపు మాటలే అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని లక్షల కోట్లు ఇచ్చానా దిగమించుతున్నారని ఆరోపించారు. అవినీతి బిఆర్‌ఎస్ ప్రరభుత్వాన్ని గద్దె దించాలన్నారు. బిజెపికి ఒక అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. కే ట్యాక్స్ పేరుతో 30శాతం కమిషన్ తీసు కుంటున్నారని, యుసిసిసిని ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేస్తామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనం కంటే దేశబాగు కోసం ఆలోచించే పార్టీ బిజెపి అన్నారు.



మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

## డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ పోస్టులను భర్తీ చేయండి

### విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రరెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు లేక విద్యాప్రమాణాలు దెబ్బతింటున్నాయని సబ్జెక్టులు చెప్పే టీచర్లు లేక పాఠశాలలు నిర్వీర్యమౌతున్నాయని కావున ఫ్రభుత్వం వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని అలాగే ప్రభుత్వం ప్రకటించిన విధంగా టెట్ పరీక్షలకు 45రోజుల్లోగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కోరారు ఈమేరకు మంగళవారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 24వేల డిఎస్సీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు.

అలాగే ఎయిడెడ్ పాఠశాలల్లో 4900 , ఆదర్శ పాఠశాలల్లో 2వేలు, కస్తూర్బా పాఠశాలల్లో 1500, 4వేల కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10వేల పిఇటి పోస్టులు, 5వేల ఆర్ట్,క్రాఫ్ట్ ,డ్రాయింగ్, 3వలే లైబ్రేరియన్ ,4వేల జూనియర్ అసిస్టెంట్, 10వేల ఆటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఖాళీగా ఉంటే భర్తీ చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్ అటు నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఒపాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ,బిసి విద్యార్థులే అధికంగా చదువుతున్నారని పాఠశాల్లో టీచర్లు లేక విద్యార్థుల పాఠశాలలకు రావడం లేదన్నారు. ప్రతిక్లాసుకు ర్రపి సబ్జెక్టుకు టీచర్ ఉంటే తప్పా సూళ్ల నడిచే పరిస్థితుల్లో లేవన్నారు. ముఖ్యంగా 70శాతం పాఠశాలల్లో సైన్స్,మ్యాథ్స్ ,ఇంగ్లీష్ బోధించే టీర్లు లేరని వారిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. మంత్రిని కలిసిన వారిలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలవెంకటేష్, జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, అంజి, నందగోపాల్, రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, కిశోర్,శారద, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం

### అవినీతి తారస్థాయికి చేరింది: బిజెపి ఎంపి కె.లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణలో డబుల్‌ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యంత అవినీతి ప్రభుత్వం తెలంగాణ, అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల పాలన ప్రగతి నివేదిక ప్రజల ముందు ఉంచామన్నారు. రాబోయే ఎన్నికలలో సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి బిజెపికి తప్ప ఏ పార్టీకి లేదన్నారు. దక్షిణాదిలో అనేక పర్యాయాలు కర్ణాటకలో అధికారం చేపట్టామన్నారు. తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు జాతీయ నాయకత్వం రంగంలోకి దిగిందన్నారు జాతీయ నాయకత్వం ప్రకాష్ జవదేకర్‌ను రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్‌గా, సునీల్ బన్సాల్‌ను సహ ఇంచార్జ్‌గా నియమించిందన్నారు. వరంగల్ ప్రదాని సభతో తెలంగాణలో అధికారంలోకి వస్తామనే విశ్వాసం ఏర్పడిందన్నారు. బిఆర్‌ఎస్‌న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బహిరంగంగా కడియం శ్రీహరిపై దోచుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ఆరోపణలపై స్పందించలేదన్నారు. కాంగ్రెస్ మళ్లీ బిఆర్‌ఎస్ గూటికి వెళ్తుంది అందుకే ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎన్నికలను ఎదుర్కొనేందుకు వందల రోజుల భవిష్యత్తు కార్యాచరణను రూపొందించా మన్నారు. జూలై 15 నుంచి 31వ తేదీ వరకు కనీసం 30వేల మందిని వ్యక్తిగతంగా కలుస్తామన్నారు. 17 పార్లమెంట్లలో మోడి, అమిత్ షా, జెపి నడ్డాలు పర్యటిస్తారన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి కనీస మానవత్వం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు పూటకోమాట మాట్లాడుతునానరన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ వేరుకాదని నిరూపిస్తామన్నారు. నవయువ ఓటర్ల ఎన్‌రోల్‌మెర్ చేసి వారితో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి పది రోజులకు ఒక అంశంపై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు.



మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

## అనవసరంగా సైరన్‌లు మోగిస్తే కఠిన చర్యలు

### ట్విటర్ ద్వారా అంబులెన్స్ డ్రైవర్లకు డిజిపి హెచ్చరిక

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రోడ్లపై రోగులు లేని సమయంలో అంబులెన్స్‌ల డ్రైవర్లు ఇష్టానుసారం వ్యవహరించి, సైరన్లు మోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిజిపి అంజనీకుమార్ హెచ్చరించారు. హైదరాబాద్‌లోని లక్‌డికాపూల్ ప్రాంతంలో ఓ అంబులెన్స్ డ్రైవర్ తన వాహనంలో రోగి లేకున్నా సైరన్ మోగిస్తూ వెళ్లడం, అనంతరం ఒకచోట వాహనాన్ని ఆపిన డ్రైవర్ రోడ్డు పక్కన వున్న బండిలో మిర్చి బజ్జీ తిన్నాడు. దీనిపై అదే మార్గంలో వెళ్లిన ఓ వాహనదారుడు దీనిని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సోషల్ మీడియాలో వుంచాడు. దీంతో ఇదికాస్త వైరల్‌గా మారింది. దీనిపై ట్విటర్ ద్వారా స్పందించిన డిజిపి అంజనీ కుమార్ ఇటువంటి ఘటనలపై తీవ్రంగా వుంటామని తెలిపారు. రోగులు లేకున్నా సైరన్ మోగించిన వాహనంపై చర్యలకు ఆదేశించారు.

## జిఓ 59 కింద ఇళ్ల క్రమబద్ధీకరణ రుసుం తగ్గించాలి

### బిపిఎల్ వర్గాలకు ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలి
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జీవో 59 క్రింద పేద, మధ్య తరగతి వర్గాలకు నామ మాత్రపు ధరకే నివాసస్థలాలను క్రమబద్ధీకరించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ జీవో కింద క్రమబద్ధీకరణ రుసుంను ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా నిర్ణయించడంతో చెల్లించా ల్సిన మొత్తం కొన్నిచోట్ల పదుల లక్షలల్లో ఉన్నదని అన్నారు. దీంతో జీవో 59 కింద తమ ఇంటి స్థలాలలను క్రమబద్ధీకరించుకోవాలనుకున్న చాలామంది ఆశలు అడియాశలు అయ్యాయని.. ఆ మొత్తాన్ని చెల్లించకపోవడంతో రెవిన్యూ యంత్రాంగం ఆ ఇండ్లను కూల్చి వేసేందుకు పూనుకుంటుందని కూనంనేని తెలి పారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఇలాంటి ఘటనలు చాలా చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని ఇండ్ల కూల్చివేతను నిలిపివేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జీవో 59 కింద క్రమబద్ధీకరణకు మార్కెట్ ధర ఆధారంగా కాకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు ఉండేలా నామమాత్రపు ధరను నిర్ణయించాలని కోరారు. జీవో 59 కింద దరఖాస్తు చేసుకున్న బీపీఎల్ వర్గాల వారికి జీవో 59 కింద ఉచితంగా క్రమబద్ధీకరించేందుకు అవకాశం కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## జిహెచ్‌ఎంసిపై హైకోర్టు సీరియస్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** నగరంలోని జుబ్లీహిల్స్ ఫిల్మ్‌నగర్‌లోని డెక్కన్ కిచెన్ కూల్చివేతపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో ప్రతివాదులు జిహెచ్‌ఎంసి మాజీ కమిషనర్, ప్రొడ్యూసర్ సురేష్‌బాబులు హైకోర్టు హాజరు కాకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు స్టే ఆర్డర్ ఉండగా డెక్కన్ కిచెన్‌ను అధికారులు ఎలా కూల్చివేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఆదివారం అంత అర్జంట్‌గా కూల్చివేయాల్సిన అవసరం ఏమిటని జిహెచ్‌ఎంసిని నిలదీసింది. ఆదివారం, హాలిడేస్‌లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దన సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించింది. ప్రతివాదు లందరూ కోర్టు ధిక్కరణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. జిహెచ్‌ఎంసి మాజీ కమిషనర్‌తో సహా ప్రతివాదులందరూ గురువారం హైకోర్టు ఆదేశించింది. డెమొలిషన్ ఆర్డర్ ఎక్కడుందో చూపించాలని హైకోర్టుకోరింది. కూల్చివేతలు జరిగే ముందు డెమోలిషన్ ఆర్డర్ ఇచ్చారా? కూల్చివేత సమయంలో ఎంత మంది పోలీసులు ఉన్నారంటూ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ చేస్తే ఎలా ఉంటుందో రాష్ట్రంలో ప్రతి అధికారి ఈ కేసులో తెలుసుకోవాలంటూ హైకోర్టు హెచ్చరిం చింది. జిహెచ్ ఎంసి మాజీ కమిషనర్ లోకేష్‌కుమార్, బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ తప్పకుండా హైకోర్టుకు హాజరుకావడంతోపాటు కూల్చివేతపై పూర్తి నివేదిక అందించాలని అధికారులను ఆదేశిస్తూ గురువారానికి కేసును వాయిదా వేసింది.

## రైతులకు 24గంటల కరెంటు ఇవ్వడమే కాంగ్రెస్ విధానం

● ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రైతులకు 24గంటలకు కరెంటు ఇవ్వటమే కాంగ్రెస్ విధానం అని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ 24గంటల కరెంటు పేరుతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. బిఆర్ ఎస్ నేతలు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తుందన్నారు. కెటిఆర్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బషీర్‌బాగ్ విద్యుత్ కాల్పులు జరిగినప్పుడు టిడిపిలో ఉన్న కెసిఆర్ ఎందుకు నోరు మెదపలేదన్నారు. అనాడు టిడిపి సర్కార్ విద్యుత్ కాల్పుల్లో కెసిఆర్ భాగస్వామి అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. 24గంటల కరెంటు వెనుక ఎంత అవినీతి జరిగిందో మా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. విద్యుత్ కొనుగోలు అవినీతిలో కెసిఆర్ కుటుంబ పాత్ర ఉందన్నారు. రైసు మిల్లర్లతో కలిసి దోపిడికి పాల్పడింది కెటిఆర్ కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ సర్కార్ అవినీతిని వెలికి తీస్తామన్నారు. అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాలన్నారు. ఎమ్మెల్యేల ఇళ్ల ముందు కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాలన్నారు. కరెంటు కోతలపై నిలదీయాలంటూ పిలుపునిచ్చారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్

రాహుల్‌గాంధీపై అనర్హత అంశంలో బుధవారం సత్యాగ్రహ దీక్షచేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్‌లు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ గార్డెన్ ఘటనలో ముగ్గురిపై వేటు

### క్లాక్‌రూం నిర్వాహకులకు రూ.2,500 జరిమానా
### హెచ్‌ఎండిఎ పార్కుల్లో సర్వీసుల డిస్‌ప్లే బోర్డులు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ గార్డెన్‌లోని క్లాక్‌రూం నిర్వా హకులు, సెక్యూరిటీ దురుసుగా ప్రవర్తిరించారని ట్విట్టర్‌తోపాటు పలు మీడియాలో వచ్చిన వార్తలపై హైదరాబాద్ మహానగర పాలక సంస్థ అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంది. హెచ్‌ఎండిఎ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఒఎస్‌డి చంద్రారెడ్డి ఎన్‌టిఆర్‌గార్డెన్ సందర్శించి ఘటన తీరును విచారించారు. ఘటనపై ట్విట్టర్‌లో పోస్టుచేసిన ఇక్బాల్ హుస్సేన్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ అనంతరం ఘటనకు బాధ్యురాలిగా గుర్తించిన మహిళ సెక్యూరిటీ సిబ్బందితోపాటు క్లాక్ రూంలో పనిచేస్తున్న ఇద్దరిని విధుల నుంచి తొలగించారు. క్లాక్‌రూం నిర్వాహకులకు రూ.2500లు పెనాల్టీ విధించారు. హెచ్‌ఎండిఎ పరిధిలో ఉన్న అన్ని పార్కుల్లో సేవల ఫీజులపై డిస్‌ప్లేబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్‌కు బిపిసి ఓఎస్‌డి చంద్రారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులకు కుచ్చుటోపీ

● నిందితుడి కోసం రాయదుర్గం పోలీసుల గాలింపు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 11, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులకు మాయమాటలు చెప్పిన ఓ నిందితుడు బాధితుల వద్ద నుంచి భారీ ఎత్తున డబ్బు వసూలు చేసి ఉడాయించాడు. తనవద్ద పెట్టుబడి పెడితే రెట్టింపు ఇస్తానని ఆశ చూపడంతో నిందితుడి వలలో పడి మోసపోయిన ఓ బాధితుడు ఇచ్చిన పిర్యాదు అధారంగా పోలీసులు విచారణ చేపట్టడంతో నిందితుడు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇన్స్‌పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం... రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మజీద్‌పల్లికి చెందిన ఎరకోటి కృష్ణకు తన స్నేహితుడి ద్వారా కోటిపల్లి శ్రీనివాస్ పరిచయమయ్యాడు. గచ్చిబౌలిలోని ఫ్లోరా గ్రీన్స్ అపార్టుమెంట్‌లో నివాసం ఉండే శ్రీనివాస్ మాటలు కలిపి క్రిష్ణతో స్నేహం పెంచుకున్నాడు. అనంతరం తనవద్ద పెట్టుబడి పెడితే సంవత్స రంలో రెట్టింపు డబ్బులు ఇస్తానని శ్రీనివాస్‌ను నమ్మించాడు. దీంతో శ్రీనివాస్ మాటలు నమ్మిన క్రిష్ణ రెండేళ్ల క్రితం 10లక్షల రూపాయలు, అనంతరం మరికొన్ని రోజులకు మరో 8లక్షల రూపాయలను పెట్టుబడిగా ఇచ్చాడు. కాగా రెండేళ్లు దాటుతున్నా క్రిష్ణ ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో తాను మోసపోయానని గుర్తించి రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేశాడు. క్రిష్ణ తన పిర్యాదులో తనతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి శ్రీనివాస్ పలువురు బాధితులను సైతం మోసం చేసినట్లు పేర్కొనడంతో రాయదుర్గం పోలీసులు విచారణ చేపట్టారు. రాయదుర్గం పోలీసులు చేపట్టిన ప్రాథమిక విచారణలో శ్రీనివాస్ చేతిలో మోసపోయిన బాధితులు 20మంది వరకు ఉండవచ్చని అంచనాకు వచ్చారు.



శ్రీనివాస్ (ఫైల్)

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో బాధితుల వద్ద నుంచి దాదాపు కోటి రూపాయల వరకు వసూలు చేసిన శ్రీనివాస్ తప్పించుకు తిరుగుతున్నాడని గుర్తించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, తెలంగాణలోని ఖమ్మం జిల్లాల పరిధిలో శ్రీనివాస్ చేతిలో మోసపోయిన బాధితులు ఉన్నారని, పూర్తి విచారణ చేపడితే బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ మహేశ్ తెలిపారు. శ్రీనివాస్ గత మూడేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు నిందితుడి మీద 406,420 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీనివాస్ కోసం గాలింపు చేపట్టారు. శ్రీనివాస్ చేతిలోఓ మోసపోయిన బాధితులు ఎవ్వరైనా ఉంటే రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఇన్స్‌పెక్టర్ మహేశ్ సూచించారు.

## ఆర్టీసిలో ఉద్యోగభద్రత మార్గదర్శకాలను జారీ చేయాలి

### టిఎంయు రాష్ట్ర కార్యదర్శి థామస్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 11 ప్రభాతవార్త:** ఆర్టీసిలో ఉద్యోగభద్రత మార్గదర్శకలాలను వెంటనే జారీ యాజమాన్యం వేదదింపుల నుంచి కార్మికులను రక్షించాలని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మారంరెడ్డి థామస్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం థామస్‌రెడ్డి నాయకత్వంలో ఆర్టీసి వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ.సజ్జన్నార్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్మికులకు రావాల్సిన ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న 2017, 2021 వేతన సవరణ తక్షణమే అమలు చేయాలని, కార్మికుల కష్టార్జితంతో నిలబెట్టుకున్న సంస్థ సీసీఎస్ అని, ఆ సీసీఎస్ సంస్థ డబ్బులు వాడుకుని ఇప్పటివరకు బాకీ పడ్డ డబ్బును తక్షణమే యాజమాన్యం సీసీఎస్ సంస్థకు చెల్లించాలని, ఆర్థిక అవసరాల కోసం సీసీఎస్‌ను నమ్ముకున్న కార్మికుల ఇబ్బందులను తొలగించాలని, మారిన పరిస్థితుల్లో కిలోమీటర్లు, పనిగంటలు విపరీతంగా పెంచి డ్రైవర్, కండక్టర్‌లను వేదించడం, పాత టిఐఎం మిషిన్‌లను ఇచ్చి వాటివల్ల ఇచ్చే అన్నిరకాల సమస్యలను కార్మికులను బలి చేస్తున్నారని, కొత్తం టిఐఎంమిషిన్‌లను ఏర్పాటు చేసిన పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రెస్ట్‌రూమ్ సౌకర్యం లేకుండా నైటౌట్ డ్యూటీలు వేయడం, సత్వరంగా అప్పీల్ పరిష్కారం, ఆర్‌పిఎస్ బాండ్ మొత్తాలు చెల్లింపు, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిపడ్డ మొత్తాల చెల్లింపు ఇంకా అనేక ఇతర సమస్యలు పరిష్క రించాలని కోరారు. ఆర్టీసి ఎండిని కలిసిన వారిలో ఆర్టీసి టిఎంయు ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి, ముఖ్యసలహాదారఉ బి.యాదయ్య, అధ్యక్షుడు కమలాకర్‌గౌడ్ తదితరులున్నారు.

# గ్యాస్ లీకేజీతో అగ్నిప్రమాదం

### ఏడుగురికి తీవ్రగాయలు, ఐదుగురి పరిస్థితి విషమం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 11, ప్రభాతవార్త:** బోనాల పండుగ సందర్భంగా ఇంట్లో పిండివంటలు చేస్తుండగా గ్యాస్ లీకయి, ఒక కుటుంబం మొత్తం ప్రమాదానికి గురయిన ఘటన దోమలగూడలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలోని రోజ్ కాలనీలో నివసించే పద్మ(50) ఇంటికి బోనాల పండుగ కోసం ఆమె కూతురు ధనలక్ష్మి (26), ఆమె పిల్లలు అభినవ్ (7), శరణ్య(5), విహాన్(4), పద్మ చెల్లెలు నాగమణి (40), మరిది ఆనంద్ (45) వచ్చారు. మంగళవారం ఉదయం పదకొండు గంట ప్రాంతంలో పిండివంటలు చేస్తూ ఉండగా రెగ్యులేటర్ దగ్గర నుండి గ్యాస్ లీకయి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

మంటలలో చిక్కుకున్న పద్మ, ఆమె కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కేకలు వేయటంతో స్థానికులు తలుపులు పగులకొట్టి నీళ్లు, ఇసుక చల్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

అప్పటికే ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. రెగ్యులేటర్ సరిగా అమర్చకపోవటం వల్లనే ఘటన జరిగినట్లు భావిస్తున్నారు. మంటలు ఇల్లంతా వ్యాపించటంతో ఇంట్లో అన్ని వస్తువులు కాలి బూడిద అయ్యాయి. విషయం తెలిసిన వెంటనే ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పోరేటర్ రచనశ్రీ సంఘటనా స్థలికి చేరకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బోనాల పండుగ కోసం ఎంతో ఆనందంగా ఉన్న కుటుంబంలో ఇటువంటి విషాద ఘటన జరగటం పట్ల స్థానికులు సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ

## చిన్నారులను మింగిన ఇసుక ఫిల్టర్ గుంత

### గుంతలో పడి ఇద్దరు మృత్యువాత
### హన్వాడ మండలంలో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 11, ప్రభాతవార్త:** ఫిల్టర్ ఇసుక తయారీ కోసం ఏర్పాటు చేసిన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామ పరిధిలోని హనుమాన్ తండాకు చెందిన మూడావత్ వత్ శివ(9), కడావత్ గణేశ్(9)లు మంగళవారం బోనాల పండుగ సందర్భంగా సెలవు ఉండడంతో ఆడుకునేందుకు సమీపంలోని వాగులోకి వెళ్లారు. అయితే ఇసుక మాఫియాగాళ్లు తండా శివారులో ఇసుక ఫిల్టర్ కోసం తీసిన గుంత తీసి ఉంచారు.

ఇది గమనించిన చిన్నారులు స్నానం చేద్దామని గుంతలోకి వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో గుంతలో నుంచి బయటికి రాలేక నీట మునిగారు. పిల్లలు ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పిల్లల కోసం వెతకగా నీటి కుంట సమీపంలో దుస్తులు కనిపించడంతో గుంతలో దిగి గాలించడంతో ఇద్దరు శవమై తేలారు. పిల్లలను చూసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# నేటినుంచి చంద్రయాన్ 'లాంచ్ రిహార్సల్స్'

## 14న శ్రీహరికోట నుంచి ప్రయోగం

### సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే చంద్రునిపై పరిశోధన



**శ్రీహరికోట (తడ), జులై 11 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో చంద్రయాన్-3కి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ప్రయోగం విజయం కోసం ఇటు ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు అటు ప్రపంచ శాస్త్రవేత్తలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 14న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి తుది ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మంగళవారం గ్లోబల్ తనిఖీలతో పాటు కౌంట్‌డౌన్‌కు సంబంధించిన రిహార్సల్స్ జరిపారు. బుధవారం నుంచి లాంచ్ రిహార్సల్స్, కీలక సమావేశాలు నిర్వహించి ఈ రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. చంద్రయాన్-3 ప్రయోగం చంద్రునిపై పరిశోధనలకు మన దేశం జరుపుతున్న మూడవ ప్రయోగం. గతంలో రెండుమార్లు ఈ పరిశోధన కొంత కుదుపులకు గురైనప్పటికీ శాస్త్రవేత్తలకు చంద్రుని నుంచి విలువైన సమాచారం అందించింది. ఈ ఉత్సాహంతో చంద్ర పరిశోధనలకు మరోసారి ఇస్రో నడుంకట్టింది.

దీనికి ఇతర దేశాల అంతరిక్ష శాస్త్రజ్ఞుల సహకారంకూడా లభించింది. వరుస విజయాలతో దూసుకెళుతున్న ఇస్రో రాకెట్లపై నమ్మకం ఉంచి నాసా వంటి అత్యుత్తమ అంతరిక్ష ప్రయోగ కేంద్రం కూడా తన ఉపకరణాన్ని ఈ చంద్రయాన్-3లో ప్రవేశపెట్టింది. ప్రయోగం పూర్తిగా సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే.. అంటే 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై మన చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన ల్యాండర్, రోవర్‌లు పరిశోధన చేస్తాయి. చంద్రునిపై ఉన్న ఖనిజ నిక్షేపాలు, జల వనరులు, వాతావరణ పరిస్థితులను మనకు తెలియజేస్తాయి. ఈ పరిశోధన కోసం మనం 615 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం.

**ఎదురులేని మన బాహుబలి రాకెట్**

చంద్ర పరిశోధనల కోసం సుమారు 3900 కిలోల బరువైన చంద్రయాన్-3ని మోసుకెళ్లడానికి భారతీయ బాహుబలి రాకెట్ సిద్ధమైంది. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ గువ్వలా ఒదిగి ఉంది. అతి పెద్ద టవర్ల మధ్య రాకెట్‌ను తుది పరీక్షల కోసం శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. కౌంట్‌డౌన్ సమయంలో ద్రవ క్రయోజనిక్ ఇంధనాలు మాత్రం నింపవలసి ఉంది. ప్రయోగ సమయాన 642 టన్నుల బరువుతో ఈ రాకెట్ ఉంటుంది. 43.5 మీటర్ల పొడవు కలిగిన ఈ భారీ రాకెట్ మొదటి దశలో రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కలిగి ఉంది. ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనంతో వీటిని ఇప్పటికి నింపి ఉన్నారు. కోర్ స్టేజిలో 110 టన్నుల లిక్విడ్‌ను నింపనున్నారు.

అప్పర్ స్టేజిలో 25 టన్నుల అతి శీతల క్రయో ఇంధనాన్ని నింపనున్నారు. ఆపైన పేలోడ్ ఫైరింగ్ దశలో.. అంటే రాకెట్ శీర్షభాగాన 3880 కిలోల బరువు ఉన్న చంద్రయాన్‌లోని ముఖ్యమైన ఉపకరణాలను ప్రవేశపెట్టి ఉన్నారు. ఇందులో ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్‌లు ఉన్నాయి. ఈ మూడింటిలోనూ మరో ఆరు ఉపకరణాలు ఉన్నాయి.

ఇవన్నీ చంద్ర పరిశోధనలకు ఉపయోగపడతాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడానికి శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడుతున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే మాట్లాడుతూ గత పరిశోధనలు ఎలా జరిగినప్పటికీ చంద్రయాన్-3ని ఆషామాషీగా తీసుకోవడం లేదన్నారు. ల్యాండర్, రోవర్‌ల విషయంలో కొన్ని మార్పులు చేశామని ఆయన స్పష్టం చేశారు. ఆయనతో పాటు వెహికల్ డైరెక్టర్‌గా విజుసి థామస్, శాటిలైట్ డైరెక్టర్‌గా వీరముత్తువేల్, మిషన్ డైరెక్టర్‌గా ఎస్.మోహన్‌కుమార్, అసోసియేట్ మిషన్ డైరెక్టర్‌గా నారాయణన్, షార్ డైరెక్టర్‌గా ఎ.రాజరాజన్ వంటి వారు ఈ చంద్రయాన్-3 ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు.

# నూతన సచివాలయంలో ఆగస్టు 25న నల్లపోచమ్మ విగ్రహప్రతిష్ఠాపన

### అదేరోజు మసీదు, చర్చిల ప్రారంభం, ముహూర్తం ఖరారుచేసిన సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** సర్వమత సమానత్వాన్ని కొనసాగిస్తూ, రాజ్యాంగం అందించిన లౌకికవాద స్ఫూర్తి ప్రతిఫలించే విధంగా, తెలంగాణ రాష్ట్రంలో గంగా జమునీ తహెజీబ్‌ను మరోమారు ప్రపంచానికి చాటే దిశగా, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక నిర్ణయం తీసుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిర్మాణం పూర్తి చేసుకున్న నల్ల పోచమ్మ దేవాలయం, మసీదు, చర్చిలను ఒకే రోజున ప్రారంభించాలని సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయా మత పెద్దలను సంప్రదించి అందరికీ ఆమోదయోగ్యమైన తేదీని ఖరారు చేశారు.

ఆగస్టు 25వ తేదీన హిందూ సాంప్రదాయాలను అనుసరించి పూజారుల సమక్షంలో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన చేసి దేవాలయాన్ని సిఎం పునఃప్రారంభిస్తారు. అదే రోజున ఇస్లాం, క్రిస్టియన్ మతాల సాంప్రదాయాలను అనుసరించి ఆయా మత పెద్దల ఆధ్వర్యంలో మసీదును, చర్చిని సిఎం కెసిఆర్ ప్రారంభిస్తారు. ఈ మేరకు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సిఎంవో అధికారులు, ఆర్ అండ్ బి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం కార్యవర్గంతో కూడా సిఎం కెసిఆర్ చర్చించారు. ఈ సందర్భంగా హిందూ ముస్లిం క్రిస్టియన్ మతాల పెద్దలతో సంప్రదించి ఒకే రోజున మూడు మతాల ప్రార్థనా మందిరాలను ప్రారంభించే చారిత్రక నిర్ణయాన్ని సిఎం కెసిఆర్ తీసుకున్నారు. తద్వారా సచివాలయ ఉద్యోగులకు ఈ మూడు ప్రార్థనా మందిరాలు అందుబాటులోకి రానున్నాయి.

# జిఓ 342ను అమలు చేయండి

### మంత్రి సబితాఇంద్రారెడ్డికి బిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జీవో 342ను అమలు చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) డిమాండ్ చేసింది. జీవోను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం ఇచ్చినట్టు బీటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్పదర్శి చైతన్య తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం ఉన్నత విద్యను అభ్యసించుటకు అవకాశం ఉన్న జీవో 342ను గత 9 సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పదోన్నతులను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తిరిగి తెలంగాణ రాష్ట్రంలో జీవో 342ను యధావిధిగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని బీటీఏ నాయకులు తెలిపారు.

# రాష్ట్రంలో నేటి నుండి నాలుగు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బుధవారం నుండి గురువారం వరకూ రాష్ట్రంలో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే వీలుంది. బుధవారం ఉదయం వరకూ రాష్ట్రంలోని కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్, మహబూబాబాద్ జిల్లాలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే బుధవారం నుండి గురువారం వరకూ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని వెల్లఇంచింది.

గురువారం నుండి శుక్రవారం ఉదయం వరకూ ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వానలు పడనున్నాయని పేర్కొంది. అదేవిధంగా శుక్రవారం నుండి శనివారం వరకూ జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి జిల్లాలో భారీవర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం ఎల్లోఅలెర్ట్‌ను జారీ చేసింది.

# ఆరేళ్లలో బిజెపికి రూ.10,122 కోట్ల విరాళాలు

### బిఆర్ఎస్‌కు రూ.383 కోట్లు, వైఎస్సార్సీపికి రూ.330 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** రాజకీయ పార్టీలకు వచ్చే విరాళాల్లో సగానికి పైగా కేవలతం ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే వస్తున్నట్లు వెల్లడైంది. గడిచిన ఆరేళ్ల కాలంలో వచ్చిన విరాళాల్లో అత్యధికంగా వీటి నుంచే వచ్చినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వెల్లడించింది. ఇతర జాతీయ పార్టీలన్నీ కలిసి పొందిన విరాళాలు మొత్తం కంటే బిజెపికి వచ్చినవే ఎక్కువని ఏడీఆర్ పేర్కొంది. 2016-17 నుంచి 2021-22 మధ్య కాలంలో ఏడు జాతీయ పార్టీలు, 24 ప్రాంతీయ పార్టీలకు వచ్చిన విరాళాలు మొత్తం రూ.16,437 కోట్లు అని ఏడీఆర్ వెల్లడించింది. ఇందులో 56శాతం అంటే, 9188.35 కోట్లు కేవలం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే వచ్చినట్లు తెలిపింది. ఆయా పార్టీలు వెల్లడించిన వివరాల ప్రకారం బిజెపికి రూ.10,122 కోట్ల విరాళాలు రాగా, కాంగ్రెస్ పార్టీకి రూ.1547.43 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.823.30 కోట్లు వచ్చినట్లు ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. అన్ని జాతీయ పార్టీలు వెల్లడించిన విరాళాల కంటే బిజెపికి వచ్చినవి మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. బిజెపికి వచ్చిన విరాళాల్లో సగానికి పైగా (52శాతం) ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఉండగా, 32శాతం కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చి చేరాయి.

ప్రాంతీయ పార్టీల విషయానికొస్తే ఆరేళ్లలో బిజెడికి వచ్చిన రూ.622 కోట్ల విరాళాల్లో 89.98శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే వచ్చాయి. డిఎంకేకు రూ.431 కోట్లు, టిఆర్ఎస్(ప్రస్తుతం బిఆర్ఎస్)కు రూ.383 కోట్లు, వైఎస్ఆర్‌సీపికి రూ.330 కోట్ల మేర విరాళాలు వచ్చినట్లు వెల్లడించాయని ఏడిఆర్ నివేదిక తెలిపింది.

# మెరుగుపడిన రైతుల ఆర్థిక పరిస్థితి

### 1.7 రెట్లు పెరిగిన సగటు ఆదాయం

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** దేశంలో అన్నదాతల పరిస్థితి గత కొన్నేళ్లలో మెరుగుపడింది. 2017-18 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2022-23 సంవత్సరంలో రైతుల ఆదాయం సగటున 1.3 నుండి 1.7 రెట్ల మేర పెరిగింది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో నిర్దిష్ట పంటలు సాగు చేసే రైతులకు రాబడి రెట్టింపు కంటే ఎక్కువయిందని ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. మహారాష్ట్రలో సోయాబీన్, కర్నాటకలో పత్తి సాగు చేసే వారిని ఇందుకు ఉదాహరణగా పేర్కొంది. ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదికలోని ప్రధాన అంశాలను పరిగణలోకి తీసుకుంటే 2017-18 సంవత్సరంలో దేశ స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)లో 14.2 శాతంగా ఉన్న వ్యవసాయ రంగం వాటా 2021-22 నాటికి 18.8 శాతానికి పెరిగింది. మెజార్టీ రాష్ట్రాల్లో రైతుల వ్యవసాయేతర, అనుబంధ ఆదాయంలో 1.4 నుండి 1.8 రెట్లు వరకూ పెరుగుదల నమోదైంది. 2021-22లో దేశ ఆర్థిక వ్యవస్థ 6.6 శాతం తగ్గగా, వ్యవసాయ రంగంలో మాత్రం వృద్ధి కొనసాగింది. రైతుల ఆదాయాల్లోనూ వృద్ధి కొనసాగింది. ఆహార పంటలు సాగు చేసే వారితో పోలిస్తే, వాణిజ్య పంటలు వేసే రైతుల ఆదాయం ఎక్కువగా పెరిగింది. విధానాల పరంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో పాటు, ప్రజల ఆహార అలవాట్లలో మార్పులు, ముఖ్యంగా పోషకాహారంపై న శ్రద్ధ పెరగడం, పంట మార్పిడిపై అన్నదాతలు ఆసక్తి చూపడం వంటి అంశాలు సాగు రంగ అభ్యున్నతికి దోహదపడ్డాయి. అలాగే 2014 నుండి ఇప్పటి వరకూ చూస్తే కనీస మద్దతు ధర 1.5 రెట్ల నుండి 2.3 రెట్ల వరకూ పెరిగాయి. రైతుల ఆదాయం పెరిగేందుకు అది మరో ముఖ్య కారణం. అదేవిధంగా 2014-2022 సంవత్సరాల మధ్య అర్హులైన 3.7 కోట్ల మంది రైతుల్లో సగం మందికే రుణ మాఫీ సొమ్ము అందింది. కొన్ని రాష్ట్రాల్లో మాత్రం 90 శాతం మంది రైతులకు పైగా దక్కింది. మరోపక్క ఇప్పటి వరకూ కిసాన్ క్రెడిట్ కార్డు పథకంతో పెద్ద సంఖ్యలో రైతులు వడ్డీ రాయితీతో కూడిన రుణాలు పొందారు. నఇక గత ఆర్థిక సంవత్సరం వ్యవసాయ ఎగుమతుల విలువ సుమారు 4 లక్షల కోట్ల రూపాయలకు చేరడం విశేషం.

# పాత పాఠ్యపుస్తకాలతోనే ఇంటర్ విద్యార్థులకు పాఠాలు

**నేటికీ పాఠ్య పుస్తకాలు అందని వైనం**
**పూర్తికాని మరో రెండు సబ్జెక్టుల ప్రింటింగ్**
**నెలాఖరు వరకు విద్యార్థులకు చేరే అవకాశం**

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 1 నుంచి ప్రారంభమైన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాత పుస్తకాలతో పాఠాలు బోధిస్తున్నారు. జులై 1 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా క్లాసులు ప్రారంభం అయ్యాయి. వీరికి కూడా పాత పుస్తకాలతోనే క్లాసులను బోధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకు ఇప్పటి వరకు కూడా కొత్త పాఠ్యపుస్తకాలు అందలేదు. ఇప్పటి వరకు అన్ని సబ్జెక్టుల ప్రింటింగ్ పూర్తి కాలేదు. ఒకేషనల్‌తోపాటు జనరల్ విద్యార్థులకు సంబంధించిన ఒక సబ్జెక్టు ప్రింటింగ్ మరో రెండు మూడు రోజులు పూర్తి అవుతుందని ఇంటర్ బోర్డుకు చెందిన అధికారులు ఒకరు తెలిపారు. ఈ పుస్తకాల ప్రింటింగ్ పూర్తయిన తరువాత పాఠ్యపుస్తకాలను జిల్లాలకు పంపిణీ చేయనున్నారు.

పాఠ్యపుస్తకాలు తెలుగు అకాడమీ నుంచి జిల్లా కేంద్రాలకు అక్కడి నుంచి డివిజన్ కేంద్రాలు.. అక్కడి నుంచి కాలేజీలకు నెలాఖరు నాటికి వెళ్లే అవకాశం ఉంది. అంటే నెలాఖరు వరకు కూడా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలు అందే అవకాశం కనిపించడం లేదు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలతోపాటు ఎయిడెడ్ కాలేజీల్లో చదివే సెంకడియర్ విద్యార్థులు సుమారు 1.80 లక్షల నుంచి 2 లక్షల వరకు ఉంటారు. వారికి ప్రతి ఒక్కరికీ 5 పుస్తకాల చొప్పున పాఠ్యపుస్తకాలను ఇవ్వాల్సి ఉంటుంది. ఇవి కాకుండా మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో చదివే పిల్లలకు కూడా ఉచితంగానే ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాల్సి ఉంటుంది. అంటే సుమారు 13 లక్షల పుస్తకాలు అవసరం ఉంటాయి. అలాగే సేల్ కంపోనెట్ బుక్స్ కూడా ప్రింటింగ్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో చదివే విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో కలిసి సుమారు 6.50 లక్షల నుంచి 7 లక్షల వరకు ఉంటారు. వారికి 30 లక్షల నుంచి 35 లక్షల వరకు పుస్తకాలు అవసరం అవుతాయి. ఇవన్నీ సేల్ కంపోనెంట్‌గా ప్రింటింగ్ చేస్తారు.

ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 47,417 మంది విద్యార్థులు చేరారు. ఈ నెల 27 వరకు అడ్మిషన్లకు అవకాశం ఉండటంతోపాటు.. మొన్ననే టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు వచ్చినందున మరో 20 వేల మంది వరకు చేరే అవకాశం ఉంటుందని ఇంటర్ విద్య అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరంలో 80వేల మంది చేరారు. ఈ ఏడాది అంత మంది చేరే అవకాశం లేనట్టు తెలుస్తోంది.

# ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు

**వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరం లేదన్న కాంగ్రెస్‌పై మండిపడిన మంత్రి కెటిఆర్**
**రేవంత్ వ్యాఖ్యలపై భగ్గుమన్న మంత్రులు, బిఆర్ఎస్ నేతలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత కరెంట్‌పై చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. కాంగ్రెస్ పార్టీ రైతుల్ని చంపుకుతినే రాబందని మరోసారి తేలిపోయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని కాంగ్రెస్ చేసిన ప్రకటన ఆ పార్టీ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు. 24 గంటల కరెంట్ రద్దు చేసి... 3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ దుష్ట విధానాలకు పరాకాష్ట అని తెలిపారు. తెలంగాణ రైతులకు ఉచిత విద్యుత్ ఊపిరిలాంటిదని, రైతుల ఊపిరిని ఆపేస్తామని, అన్నదాత ఉసురు తీస్తామని చెప్పడం కాంగ్రెస్ రాక్షస బుద్ధికి తార్కాణమన్నారు. నిన్నటిదాకా ధరణి రద్దు, రైతుబంధు వద్దు అంటూ ఇప్పటికే రైతు వ్యతిరేక విధానాలు ప్రకటిస్తున్న కాంగ్రెస్, ఇప్పుడు ఏకంగా ఫ్రీ కరెంట్‌ను ఎత్తేస్తామన్న తన క్రూరమైన ఆలోచనను బయటపెట్టుకుందన్నారు. ఉచిత విద్యుత్‌కు ఉరివేసేందుకు గాంధీభవన్ కేంద్రంగా జరుగుతున్న కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలని తెలంగాణ రైతాంగానికి ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కాలంలో తెలంగాణ రైతులు పడ్డ కష్టాలు, అనుభవించిన బాధలను తెలంగాణ ఎప్పటికి మర్చిపోదన్నారు. కాంగ్రెస్ కాలంలో కరువులు, కన్నీళ్లు, కటిక చీకట్లు, అప్పులు.. ఆత్మహత్యలతో అన్నదాతలు అరిగోస పడ్డారన్నారు. కరెంట్ రాకడ, ప్రాణం పోకడ తెలియదన్నట్లుగా అనాడు విద్యుత్ కోతలతో చాలీచాలని 3 గంటల నాసిరకం కరెంట్‌తో రైతులు నరకం అనుభవించారన్నారు. కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లతో ఎండిన పంటలు, రైతుల ధర్నాలు సబ్ స్టేషన్లపై దాడులతో పరిస్థితులు దారుణంగా ఉండేవని, అలాంటి దుర్భరమైన పరిస్థితులు గత 9 ఏళ్లుగా మారిపోయాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతాంగాన్ని రక్షించుకోవడానికి వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి బయటపడేయడానికి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిందని కెటిఆర్ పేర్కొన్నారు. ఇక్కడ సాగురంగానికి కరెంట్ ప్రాణావసరం అని గుర్తించి.. విద్యుత్ రంగంపై వేల కోట్లు వెచ్చించి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించిందని తెలిపారు. రైతుపచ్చగా ఉండే చూసి కళ్లు మండిన కాంగ్రెస్ శక్తులు నిరంతరం ఏవో కుట్రలు చేస్తూనే ఉన్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసి మోటార్లకు మీటర్లు పెట్టాలని రాష్ట్రం మెడపైన కత్తిపెట్టినా ప్రభుత్వం లొంగిపోలేదని కెటిఆర్ పేర్కొన్నారు. 24 గంటల ఉచిత కరెంట్‌ను కాపాడుకోవడం కోసం ఏకంగా రూ.30వేల కోట్లను వదులుకున్నది తప్ప రైతుల ప్రయోజనాలపై రాజీపడబోమన్నారు. ఈ 24 గంటల వెలుగుల్ని వదులుకుందామా? కటిక కాంగ్రెస్ చీకట్ల కాలాన్ని మళ్లీ తెచ్చుకుందామా? చైతన్యవంతమైన తెలంగాణ రైతులు ఆలోచించుకోవాలన్నారు.

**రైతులకు కరెంట్ వద్దన్న కాంగ్రెస్‌కు ఎన్నికల్లో షాక్ ఇవ్వాలి: హరీశ్‌రావు**

కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. టిపిసిసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యపై ట్విట్టర్ వేదికగా హరీశ్‌రావు స్పందించారు. కాంగ్రెస్‌కు ధరణి, రైతుబంధు, ఉచిత కరెంట్ ఏవీ వద్దు, కాంగ్రెస్ రైతు సంక్షేమం గురించి ఏనాడూ ఆలోచించలేదు. రైతులకు కరెంట్ వద్దన్న కాంగ్రెస్‌కు ఎన్నికల్లో షాక్ ఇవ్వాలి అని ట్వీట్ చేశారు. మరో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**రైతులకు కాంగ్రెస్ ప్రథమ శత్రువు: జగదీశ్‌రెడ్డి**

కాంగ్రెస్ నేతలకు ఇంట్లో 24 గంటల విద్యుత్ ఉండాలిగానీ, రైతులకు వద్దా? అని మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. రైతులకు ప్రథమ శత్రువు కాంగ్రెస్ పార్టీయేనని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల దుర్మార్గపు ఆలోచనలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి వ్యతిరేకంగా రైతులతో కలిసి బిఆర్ఎస్ శ్రేణులు నిరసనలు చేస్తారని తెలిపారు.

# భారత్‌లో గణనీయంగా తగ్గిన పేదరికం

### 15 యేళ్లలో 41.5 మంది బయటకు!

**న్యూయార్క్, జులై 11:** భారత్‌లో 15 ఏళ్ల వ్యవధిలోనే దాదాపు 41.5 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. ఐక్యరాజ్యసమితి నివేదికలో ఈ విషయం వెల్లడయింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం, ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్‌లు కలిసి తాజాగా అంతర్జాతీయ బహుళ కోణ పేదరిక సూచిను విడుదల చేశాయి. భారత్, చైనా, కాంగో, ఇండోనేషియా, వియత్నాం తదితర 25 దేశాలు తమ పేదరికాన్ని 15 ఏళ్లలో సగానికి తగ్గించుకున్నాయని పేర్కొంది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ఒకటైన పేదరికం నిర్మూలన దిశగా వేగవంతమైన పురోగతిని సాధించగలమని ఈ గణాంకాలు చాటుతున్నట్లు తెలిపింది. అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గుముఖం పట్టింది. కేవలం 15 ఏళ్ల వ్యవధిలో 41.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. 2005,06లో 55.1 శాతంగా ఉన్న పేదరికం 2019,21 నాటికి 16.4 శాతానికి పడిపోయింది. 2005,06లో దేశంలో దాదాపు 64.5 కోట్ల మంది బహుళ కోణ పేదరికంలో ఉన్నారు. ఈ సంఖ్య 2015,16 నాటికి 37 కోట్లకు, 2019,21 నాటికి 23 కోట్లకు తగ్గారు. ఆయా సూచికల్లో తగ్గుదల నమోదైంది. పేద రాష్ట్రాలు, గ్రూపులు అత్యంత వేగవంతమైన పురోగతి నమోదు చేశాయి అని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది.



110 దేశాల్లో ప్రజల ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాల ఆధారంగా ఈ ఎంపిఐని రూపొందించారు. 2023 ఎంపిఐ గణాంకాల ప్రకారం 110 దేశాల్లో ప్రజల ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాల ఆధారంగా ఈ ఎంపిఐని రూపొందించారు. 2023 ఎంపిఐ గణాంకాల ప్రకారం 110 దేశాల్లోని 610 కోట్ల మంది జనాభాలో 110 కోట్ల మంది తీవ్ర పేదరికంలో నివసిస్తున్నారు. వారిలో 84 శాతం మంది గ్రామీణులే. 110 కోట్ల మందిలో 56 కోట్ల మంది 18 ఏళ్లలోపువారే. మొత్తం పేదల్లో సబ్ ,సహారా ఆఫ్రికాలో 53.4 కోట్ల మంది దక్షిణ ఆసియా 38.9 కోట్ల మంది ఉన్నారు. ప్రతి ఆరుగురు పేదల్లో దాదాపు అయిదుగురు ఇక్కడివారే. మూడింట రెండొంతుల మంది పేదలు మధ్య ఆదాయ దేశాల్లో నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ దేశాల్లో పేదరిక నిర్మూలన చర్యలు ముఖ్యమని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. అయితే పేదరిక తగ్గుదలపై కరోనా పరిస్థితుల ప్రభావాన్ని అంచనా వేయాల్సి ఉందని తెలిపింది.

# ఐజిఎస్టీ సమస్యలు పరిష్కరించాలి

### జిఎస్టీ కౌన్సిల్‌లో ఆర్థికమంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణకు రావాల్సిన జీఎస్టీకి సంబంధించిన అంశాలను పరిష్క రించాలని ఆర్థిక మంత్రి టి హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షతన మంగళవారం జరిగిన 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణకు సంబంధించిన వివిధ అంశాలను గూర్చి మంత్రి ప్రస్తావించారు. తెలంగాణకు రావాల్సిన ఐజీఎస్టీ నిధులు ఇతర రాష్ట్రాలకు చెల్లించాల్సిన అంశాన్ని పరిష్కరించాలని చాలా కాలంగా అడుగుతున్నా ఇంత వరకూ ఒక కొలిక్కి రాలేదన్నారు. ఈ విధంగా మహారాష్ట్రకు చెందిన ఒకరు తెలంగాణకు పన్ను కింద 82 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, ఇటువంటి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని ఉదాహరణగా చెప్పారు. గత జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీన్ని లేవనెత్తిన నేపథ్యంలో అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారని, అయితే అది కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటి వరకూ ఈ విషయంలో ఎలాంటి చర్యలూ లేవని, ఇప్పటికైనా కమిటీని కాని లేదా గ్రూప్ ఆఫ్ మినిష్టర్స్‌ను కాని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని ఒక ప్రకటనలో హరీష్‌రావు తెలిపారు.

# నాణ్యమైన ఉత్పత్తులను ఎంపిక చేసుకోవాలి

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** వ్యవసాయానికి సంబంధించి నాణ్యమైన ఉత్పత్తులను ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి సూచించారు. ప్రధానంగా ఎరువులు, పోషకాలు, క్రిమిసంహారిక మందుల విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తుల వాడకంతోనే మంచి దిగుబడులు సాధ్యమవుతాయన్నారు. ఇదే సమయంలో నాసిరకం మందులు, ఎరువుల వాడకాన్ని నిరోధించాల్సి ఉందని తెలిపారు. వ్యాపారులను నమ్మి రైతులు వాటిని కొంటారని, అటువంటి వారిని ఎవరూ మోసం చేయవద్దన్నారు. కాగా ఎరువులు, పురుగుమందులలో నాణ్యమైన వాటిని గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ సదస్సులో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి మూడుగంటల ఉచిత కరెంటు చాలు

### కమీషన్ల కక్కుర్తికే ఉచిత స్లోగన్ : టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** సన్న చిన్నకారు రైతుల వ్యవసాయంకు మూడుగంటల ఉచిత కరెంటు సరిపోతుందని మొత్తంగా ఎనిమిదిగంటలు విద్యుత్ ఇస్తే చాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమెరికాలో జరుగుతున్న తానా సమావేశాల్లో తన మనసులో మాటను వ్యక్తీకరణ చేశారు. రేవంతర్ రెడ్డి మాటాల్లో ఆయన పదప్రయోగం చదువుకుందాం' తెలంగాణలో 95శాతం మంది మూడెకరాల లోపు రైతులు చిన్న, సన్నకారు రైతులే.ఎకరాకు నీళ్ళు పారించాలంటే ఒక గంట విద్యుత్ చాలు మూడు ఎకరాలలో వ్యవసాయం చేసే రైతుకు మూడుగంటల విద్యుత్ చాలు మొత్తంగా ఎనిమిది గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుంది. కేవలం విద్యుత్ సంస్థల వద్ద కమీషన్లు తీసుకోవడానికి మన ముఖ్యమంత్రి 24గంటల ఉచిత స్లోగన్ తీసుకొచ్చాడు. ఉచిత కరెంటుపేరుతో ముఖ్యమంత్రి ప్రజలను మభ్యపెడుతున్నారు. ఇలాంటి ఉచితం అనేది అనుచితంగా వ్యవహరించొద్దు. దాన్ని మన స్వార్థానికి వాడుకోవద్దని చెప్పి ఉచితకరెంటు విషయంలో స్పష్టంగా చెబుతున్నాం'. అమెరికాలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ గడ్డపై రాజకీయ కాక రేపింది. కాంగ్రెస్ వివరణ ఇచ్చుకొనే ప్రయత్నం చేసింది. సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క అసలు ఉచితకరెంటుకు ఆరాధ్యుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని అన్నారు. ఏదీ ఏమైనా ఎన్నికల ముందు రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యను బలంగా రైతులోకి తీసుకెళ్ళడానికి నిరసనలు ఆయుధంగా విన్యాసాలకు శ్రీకారం చుట్టింది. బిఆర్ఎస్ పార్టీ నుంచి ముప్పేట దాడి మొదలైంది.

### ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం

# ఆగస్టు 5న కలెక్టరేట్ల ముందు ధర్నా

### భవిష్యత్ కార్యాచరణను ప్రకటించిన టిపియుఎస్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) డిమాండ్ చేసింది. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ ఆగస్టు 19న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపట్టనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు ఉషారాణి తెలిపారు. అలాగే జులై 18 నుంచే చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. జులై 18 నుంచి 22 వరు కాంప్లెక్స్ స్థాయిలో సంతకాల సేకరణ, జులై 25న మండల తహసీల్దార్ కార్యాలయాల దగ్గర నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. జులై 31న ఆర్‌డీవో అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని.. ఆగస్టు 5న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని మంగళవారం జరిగిన సమావేశంలో నిర్ణయించినట్టు వారు తెలిపారు.

## నేటి నుంచి రెగ్యులర్ షూటింగ్



ఉస్తాద్ రామ్ ,సెన్సేషనల్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ రెండోసారి కలిసి చేస్తున్న డబుల్ ఇస్మార్ట్.. డబుల్ ఇంపాక్ట్ అందించబోతోంది.. కథ, క్యారెక్ట రైజేషన్, మేకింగ్, స్కేల్, బడ్జెట్ ఇలా సినిమాకు సంబంధించిన ప్రతిదీ ఇస్మార్ట్ శంకర్‌లో చూసిన దానికంటే రెట్టింపు ఉంటుంది.. పూరి కనెక్ట్స్‌పై పూరిజగన్నాథ్, చార్మి కలిసి నిస్తున్నారు.. విషురెడ్డి సిఇఒగా వ్యవహరిస్తున్నారు. డబుల్ ఇస్మార్ట్ లాంచింగ్ తాజాగా హైదరాబాద్‌లో జరిగిన సంగతి తెలిసిందే.. కాగా ఈనెల 12నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది.. ఈలోగా రామ్ తన క్యారెక్టర్‌కోసం ప్రిపేర్ అయ్యారు. తన ట్రాన్స్‌పర్మేషన్‌తో అందరినీ డబుల్ ఇస్మార్ట్ వరల్డ్‌లోకి తీసువెళ్లనున్నారు రామ్.. డబుల్ ఇంపాక్ట్ అందించటానికి రామ్ ఇస్మార్ట్ శంకర్‌గా బంగర్ అవతారేకి తిరిగొచ్చారు. ఈ పాత్ర కోసం చిన్న, స్పైక్డ్ హెయిర్‌స్టైల్‌తో స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కన్పిస్తున్నారు.. ప్రీక్వెల్ అతని మెదడులో చొప్పించిన చిప్‌ను చూపించింది.. తల వెనుక భాగంలో ఉన్న కట్ సూచించినట్టుగా డబుల్ ఇస్మార్ట్ డబుల్ రేంజ్‌లో ఉంటుందని తెలుస్తోంది. ఇది క్యూరియాసిటీని డబుల్ చేస్తోంది.. పూరి జగన్నాద్ చాలా పెద్ద స్పాన్ కలిగి కథ రాశారు.. ఇది అత్యుత్తమ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందనుంది.. ఈచిత్రం పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 8న శివరాత్రికి విడుదల కానుంది.

## కన్నడ సంచలనం 'తారకాసుర' తెలుగులో...


కన్నడలో సంచలన విజయం సాధించిన తారకాసుర. చిత్రం అదే పేరుతో తెలుగు ప్రేక్షకు లను అలరిం చేందుకు సిద్ధమవుతోంది.. శ్రీజా మూవీస్ పతాకంపై విజయ్ భాస్కర్‌రెడ్డి పాళ్యం ఈ చిత్రాన్ని తెలుగులోఅందిస్తున్నారు. రవికిరణ్–మాన్విత హరీష్ జంటగా నటించిన ఈచిత్రంలో ప్రము ఖ హాలీవుడ్ నటుడు డేని సపని ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. పద్మశ్రీ ఫేమ్ చక్రవర్తి తృప్తిశుక్లా సెకండ్ హీరో, హీరోయిన్లుగా నటిస్తు న్నారు.. శాంసన్ యోహాన్ విలన్‌గా నటించారు.. ఈచిత్రానికి చంద్రశేఖర్ బండియప్ప దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో త్వరలో



తెలుగులో విడుదల కానున్న సందర్భంగా ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లోయూనిట్ మీడియాతో మాట్లాడింది.. నిర్మాత విజయ్ భాస్కర్‌రెడ్డి, విలన్ పాత్రధారి శాంసన్ యోహాన్, తృప్తి శుక్లా, చక్రవర్తి తదితరులు మాట్లాడారు. ప్రముఖ దర్శకులు నగేష్ నారదాసి, ప్రముఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్య నారాయణ, సాయి వెంకట్, పద్మిని నాగులపల్లి తదితరులుమాట్లాడుతూ, ఈచిత్రం తెలుగులో కూడ ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## 'నిన్ను చేరే తరుణం'

గీతా సుబ్రహ్మణ్యం వెబ్‌సిరీస్‌లో సుబ్బు పాత్రలో ఆకట్టుకున్న మనోజ్ కృష్ణ తన్నీరు తన తాజా చిత్రం నిన్ను చేరే తరుణం..తో తెరపైకి వచ్చారు.. ఇది ఆహాలో 50లక్షల నిమిషాలతో విజయవంతంగా రన్ అవుతోంది. ప్రేక్షకులందరినీ ఆకట్టుకునే ప్రేమకథగా అలరిస్తోంది.. తాజాగా విడుదలైన ట్రైలర్ రాధ,కృష్ణల అందమైన ప్రేమకథ ప్రపంచాన్ని పరిచయంచేసింది. తన బ్లైండ్



నెస్‌ని దాచిపెట్టిన రాధ,కృష్ణతో గాఢంగా ప్రేమలో పతాడు కృష్ణ. రాధ తన బ్లైండ్‌నెస్‌ని దాచుకోవటానికి చేసే ప్రయత్నాలు , తన సీక్రెట్ ఎపుడు తెలుస్తోందని భయపడటం, అవన్నీమంచి రొమాంటిక్ కామెడీ చూస్తున్న అనుభూతిని కల్గిస్తాయి.. మరి రాధ రహస్యం కృష్ణ పెట్టుకున్న నమ్మకం పోయిందా? నమ్మకం పోయినపుడు ప్రేమ గెలుస్తుందా? అనేది కథాంశంగా ఉంటుంది..

## జామ్ జామ్ జజ్జనక..!

### భోళాశంకర్ నుంచి హుషారుగా సాగే సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి మెగా యాక్షన్, ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. నుంచి ఒక పాట చిత్రీకరణ జరుగుతుండగా ఒక వీడియోను లీక్ చేశారు మెగాస్టార్.. ఆ పాట మేకింగ్‌లోని గ్రాండ్‌నెస్ చూసి అభిమానులు థ్రిల్ అయ్యారు.. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటూ రామబ్రహ్మం సుంకర భారీ కాన్వాస్‌లో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ రోజు మేకర్స్ జామ్ జామ్ జజ్జనక పాటను విడుదల చేశారు. ఇది భోళాశంకర్ గ్రాండ్ సెలబ్రేషన్ సాంగ్,, మహతి స్వరసాగర్ పార్టీ సెలబ్రేషన్ వైబ్‌లను కలిగి ఉన్న పాటను స్వరపరిచారు. అనురాగ్ మంగ్లీ అద్భుతంగా ఆలపించారు. కాసర్ల శ్యామ్ మాస్‌ను ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. మధ్య పాపులర్ ఫోక్ నెంబర్ నర్స ఊపల్లెని మిక్స్ చేయటంతో పార్టీ వైబ్ మరొక స్థాయికి వెళ్లింది... చిరంజీవి డాన్స్ మూమెంట్స్ మెస్మరైజింగా ఉన్నాయి.. పాటలో లైవ్లీగా కన్పించారు మెగాస్టార్.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ పాటలో చిరంజీవితో పాటు తమన్నా భాటియా, కీర్తి సురేష్, సుశాంత్ అలరించారు. సంగీత్, ఇతర వేడుకలకు ఈ పాట ఫస్ట్‌చాయిస్‌గా నిలవనుంది.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. డడ్లీ డీపీఓగా పనిచేసున్నారు.. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.






**ఆనంద్ దేవరకొండ, వైష్ణవి తేజ, విరాజ్ అశ్విన్ నటించిన చ్రిరం 'బేబీ'.. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు. ఈచిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఈనెల 14న విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్ వైష్ణవి చైతన్య మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే...**

నా పేరు వైష్ణవి చైతన్య.. యూట్యూబర్‌గా ,క్యారెక్టర్ ఆర్టిస్టుగా, సోషల్‌మీడియా ఇంఫ్లూయెన్సర్‌గా కొందరికి తెలుసు.. బేబీ అనేది హీరోయిన్‌గా నా మొదటి సినిమా.. సాయి రాజేష్‌గారు నాకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చారు.. హీరోయిన్‌అవ్వాలనే కోరికతోనే ఇండస్ట్రీలోకి వచ్చాను.. ఇప్పటికీ నా ప్రయాణం మొదలుపెట్టి ఎనిమిదేళ్లు అవుతోంది.. కానీ నాకు ఇంత మంచి అవకాశం వస్తుందని అనుకోలేదు. ఈ పాత్ర వచ్చినపుడు ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థంకాలేదు.. కథ విని షాక్ అయ్యాను.. నాకు ఓమంచి అవకాశం లభించిందని అనుకున్నాను.. ఈ పాత్రను పోషిస్తానా; లేదా? అని నా మీద నాకు నమ్మకం లేనపుడు సాయి రాజేష్ గారు నన్ను నమ్మారు.. నా జీవితానికి ఇది చాలా గొప్ప పెద్ద అవకాశం. ప్రతి యాక్టర్ అంతిమ లక్ష్యం సినిమానే. ఇన్‌స్టాలో వీడియోలు, టిక్‌టాక్ వీడియోలు చేస్తే సినిమా హీరోయిన్ అవుతుందా? అని నెగిటివ్ కామెంట్లు వచ్చాయి... ఈ మూవీ చాన్స్ వచ్చినపుడు కూడ నా చుట్టూ వాళ్లు నెగిటివ్ కామెంట్లు చేశారు.. అది నా మీద చాలానే ప్రభావం చూపింది.. నేను యూ ట్యూబ్ వరకేనా? అని అన్పించింది.. కానీ సాయిరాజేష్‌గారు నన్ను నమ్మారు.. నాలో ధైర్యాన్ని నింపా రు.. బేబీ సినిమాలో నాది ఓ బస్తీలో పెరిగే ఓ అమాయకురాలైన అమ్మాయి పాత్ర.. బస్తీ నుంచి బయటకు వచ్చిన ఆ ఆమమ్మాయి జీవితం ఎలా మలుపు తిరిగింది? అనేది కథ.. ఆ జీవితం నుంచి ఏం నేర్చుకుంటుంది? చిన్నప్పటి నుంచే ఓ అబ్బాయితో ప్రేమలో ఉంటుంది.. కాలేజ్‌కి వచ్చాక మరో అబ్బాయి లైఫ్‌లోకి వస్తాడు.. ఆ తర్వాత ఆ అమ్మాయి జీవితం ఎలా ప్రభావితం అయింది అనేది చక్కగా చూపించారు. ఇలాంటిపాత్ర వచ్చినందుకు ఎంతో గర్వపడుతుంటాను.. నా ప్రాణంప ఎట్టి ఈ పాత్రనుచేశా...అమ్మాయి కోణంలోంచి ఈ కథ నడుస్తుంది..తొలి ప్రేమ అనేది జీవితంలో ఎప్పటికీ ఓ అందంగా అద్భుతంగా ఉంటుంది. ఎప్పటికీ జీవితంలో మధురానుభూతిలా మిగిలి పోతుంది.. ఈసినిమాతోనూ అదే చెప్పబోతున్నాం. ఇప్పటి వరకు కొత్త ప్రాజెక్టుకు సైన్‌చేయలేదు. నా ఫోకస్ మొత్తం బేబీ మీదే ఉంది. ఈసినిమా వచ్చాక రెస్పాన్స్ చూడాలి.. నేను ఏం చేయగలనో కూడ అందరికీ ఓ క్లారిటీ వస్తుంది..



**నేను యూట్యూబ్ వరకేనా ? అన్పించింది**

## దళపతి విజయ్ 'లియో' షూటింగ్ కంప్లీట్

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ క్రేజీ ప్రాజెక్టు లియో కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవలే విడుదలైన అచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది..తాజాగా ఈచిత్రం షూటింగ్ పూర్తయింది.. ఈసందర్భంగా హీరో విజయ్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన స్టిల్స్‌ను విడుదల చేశారు. 7 స్క్రీన్ స్టూడియోస్‌పై ఎస్ఎస్ లలిత్‌కుమార్ నిర్మిస్తున్నారు.



జగదీష్ పళనిసామి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో భారీతారాగణం కన్పించనుంది..విజయ్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సంజయ్‌దత్, ప్రియా ఆనంద్, అర్జున్‌సర్జా, గౌతమ్ మీనన్, మిస్కన్, మన్సూర్ ఆలీఖాన్, మాథ్యూ థామస్, శాండీ మాస్టర్ తదితరులు నటించారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. అక్టోబర్ 19న లియో చిత్రం విడుదలకు మేకర్స్ ప్లాన్‌చే స్తున్నారు.

## 'మిషన్ ఇంపాజిబుల్' సీక్వెల్

టామ్ క్రూజ్ సినిమాలు ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్‌ను తెచ్చుకున్నాయి.. పలువురు హీరోలకు స్ఫూర్తిగా ఉన్న ఆయన నటించిన మిషన్ ఇంపాజిబుల్ –డెడ్ రికనింగ్ పార్ట్–1 సినిమా ఈనెల 12న వస్తోంది.. ఇది మిషన్ ఇంపాజిబుల్–ఫాల్‌అవుట్ (2018)కి సీక్వెల్.. 7వ విడత మిషన్ ఇంపాజిబుల్ ఫిల్మ్ సిరీస్.. వయాకామ్ 18 స్టూడియోస్ ద్వారా బుధవారం విడుదల కాబోతోంది..



ఇంగ్లీషు,తెలుగు, హిందీ, తమిళ, భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.. మొదటిభాగం , టామ్ క్రూజ్ పర్వంత నుంచి మోటార్‌బైక్‌పై స్వారీ చేస్తూ కన్పించాడు.. ప్రత్యేకంగా కస్టమ్ మేడ్ హోండా వైపున ఉద్దేశ్యంతో నిర్మించిన ర్యాంప్‌పై నార్వేలోని హిల్‌సెబ్‌కోపెన్ పర్వతం, సముద్రం నుంచి దాదాపు 1200 మీటర్ల ఎత్తులో ఉన్న రాతిపై నుంచి అతను తనపారాచూట్ తెరవటానికి ముందు 4వేల అడుగుల దిగువ లోయలో పడిపోయాడు..ఇప్పటి వరకు చేయని అత్యంత ప్రమాదకర స్టంట్‌ను టామ్ క్రూజ్ చేశారు. వెండితెరపై మరోసారి మిషన్ ఇంపాజిబుల్ పార్ట్1 ఈ ఏడాదిలో అత్యంత ఊహించిన విడుదలల్లో ఒకటిగా నిలుస్తుందని యూనిట్ తెలిపింది.

## 'సుందరం మాస్టర్' టీజర్

హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన తారాగణంగా ఆర్‌టి టీమ్ వర్క్స్, గోల్ డెన్ మీడియా బ్యానర్స్‌పై సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు, నిర్మాతలుగా రూపొందుతున్న చిత్రం సుందరం మాస్టార్.. సుందర్ అనే టీచర్ చుట్టూ నడిచే కథ ఇది. తను గవర్నమెంట్ టీచర్, అయితే మిర్యాల మెట్ట అనే మార్మూల పల్లెలో ఇంగ్లీషు టీచర్‌గా వెళ్ళాల్సిన పరిస్థితి వస్తుంది.. అందులో అన్ని వయసులవారు ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా వస్తారు. మరి



సుందరం మాస్టార్ వారికెలా ఇంగ్లీషు బోధించారు. అనే విషయం ఎంటర్‌టైనింగ్‌గా రూపొందిన చిత్రమిది.. ఈసినిమా టీజర్‌ను సుప్రీమ్ హీరో సాయితేజ్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో హర్ష చెముడు, ప్రశాంత్, చిత్ర దర్శకుడు కల్యాణ్ సంతోష్, సుధీర్‌వర్మ, చందు మొండేటి, హీరోయిన్ దివ్య శ్రీపాద తిదతరులు మాట్లాడారు.


# నేరేడులో పోషకాలు పుష్కలం



**నేరేడు పండ్లు పుష్కలంగా దొరికే కాలం ఇది. నల్లగా నిగనిగలాడే అల్ల నేరేడు పండ్లు రుచిలో వగరూ, తీపి, పులుపు కలగలిపి ఉంటాయి. వీటిల్లో పోషకాలు మాత్రం పుష్కలంగా లభిస్తాయి. వీటితో పాటు ఈ చెట్టు ఆకులూ, బెరడుల్లోనూ ఔషద గుణాలు మెండుగా ఉంటాయి.**

- నేరేడులో కెలోరీలు తక్కువ. ఎ,సి-విటమిన్లూ ఖనిజాలూ ఫైటోకెమికల్సూ పుష్కలంగా ఉంటాయి. అందుకే సీజన్‌లో వచ్చే ఈ పండ్లు నేరుగా తినడమే కాదు. ఐస్‌క్రీములూ స్మూదీలూ జామ్‌లూ సలాడ్‌ల తయారీలోనూ వాడుతుంటారు.
- వానాకాలంలో వచ్చే అతిసారం, కలరా వ్యాధులతోపాటు ఇతరత్రా ఇన్ఫెక్షన్లనీ నేరేడు అరికడుతుంది. దంతాలు, చిగుళ్ల వల్ల సమస్యల్నీ జలుబు వైరస్‌ల్నీ అడ్డుకుంటుందని చెబుతోంది. ఆయుర్వేద శాస్త్రం.
- క్యాన్సర్, గుండె, కాలేయ చికిత్సలో వాడే మందుల ప్రభావాన్ని తగ్గించే గుణం నేరేడులోని పోషకాలకి ఉంది. నేరేడులోని ఫైటో కెమికల్సూ పాలీఫినాలిక్ ఆమ్లాలూ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
- కడుపులో పేరుకుపోయిన మలినాలను, శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఇందులోని పోషకాలు చక్కగా పనిచేస్తాయి. పిండి, పదార్థాలు, కొవ్వు భయం ఉండదు. కనుక నేరేడు పండ్లను అధిక బరువు ఉన్నవారు. మధుమేహ బాధితులు సైతం వీటిని రోజుకు ఆరు నుంచి ఎనిమిది దాకా తినవచ్చు.
- రక్తహీనత ఉన్నవాళ్లు తింటే.. హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరాని పెంచి చురుగ్గా ఉండేట్టు చేస్తుంది.
- ఈ పండ్లలోని ఆమ్లాలు జీర్ణక్రియకు తోడ్పడే ఎంజైమ్‌లను స్రవించేలా చేసికాలేయం పనితీరుని మెరుగుపరుస్తాయి. నేరేడులోని పొటాషియం రక్తనాళాల్లో క్యాల్షియం పేరుకోనీయదనీ తద్వారా హృద్రోగాలనీ నియంత్రించుకోవచ్చనీ పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ❑

# ప్రతి రైతు సాగుని లాభసాటిగా..



**'కోటి విద్యలూ కూటి కోసమే' కదా! అయినా ఏసి గదుల్లో కూర్చుని ఉద్యోగాలెన్ని చేసినా.. గుప్పెడు మెతుకుల్ని మాత్రం పుట్టించలేం. కోట్లాది మంది కడుపులు నిండాలంటే.. అన్నదాత ఆరుగాలం శ్రమించాల్సిందే. కానీ, అదెప్పుడూ రైతుకి లాభసాటి కావడం లేదని ఆవేదన చెందిన ఆమె.. సాగు ఉత్పత్తును వ్యాపారంగా ఎలా మార్చుకోవచ్చో రైతన్నలకు నేర్పించాలనుకున్నారు. ఇందుకోసమే.. 'అగ్రిఘర్' పేరుతో పరిశ్రమ ఏర్పాటు చేశారు హైదరాబాద్‌కి చెందిన డా.సౌమిని సుంకర. ఆమె గూర్చి తెలుసుకుందాం..**

రైతులంతా బతుకుదెరువు కోసం పట్టణాలకు, ఉద్యోగాల కోసం యువత నగరాల బాట పడితే, దేశానికి తిండి పెట్టేదెవరు?.. ఈ ఆలోచనే కాస్త భయం పుట్టించింది. నిజానికి గ్రామాల్లో వ్యవసాయ రంగంతో ముడిపడ్డ ఉపాధి అవకాశాలెన్నో ఉన్నాయి. వాటిపై అవగాహన వస్తే.. ప్రతి కర్షకుడూ సాగుని లాభసాటిగా మలచుకోగలడన్న నమ్మకమే నన్ను అగ్రిఘర్ ఏర్పాటు దిశగా నడిపించింది. వరంగల్‌లో పుట్టి పెరిగా. డిగ్రీలో కాకతీయ విశ్వవిద్యాలయం బంగారు పతక విజేతను. హైదరాబాద్ కోఠీ ఉమెన్స్ కాలేజీలో బయో కెమిస్ట్రీలో పిజి చేశా.

2003లో కనపర్తి కల్యాణ్‌తో పెళ్లయ్యింది. ఆయనకు సాఫ్ట్‌వేర్ సంస్థ ఉంది. అత్తింటి వారు ప్రోత్సహించడంతో జెఎన్‌టియూలో బయోటెక్నాలజీలో ఎంటెక్ చదివా. ఇక్రిశాట్‌లో టిష్యూకల్చర్‌పై పిహెచ్‌డి చేశా. వేరుశెనగకు బూజు పట్టినప్పుడు టాక్సిన్స్ విడుదల అవుతాయి. వాటిని నిలువరించడం మీద నా పరిశోధన సాగింది.

**ధైర్యం చేయకపోవడంతో..** ల్యాబ్‌లో పరిశోదనల కంటే, క్షేత్ర స్థాయిలో ప్రయోగాల ద్వారానే ఫలితాలు త్వరగా లబ్ధిదారులకు చేరతాయనిపించింది. ఆ సమయంలోనే తెలంగాణ 'సెర్ప్'లో వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టు కన్సల్టెంట్‌గా చేరాను. 14 మండలాల్లో నిర్వహించిన ఈ పైలట్ ప్రాజెక్టు ద్వారా 18 నెలల్లో వేల మందికి సాగు విధానాలు, ప్రభుత్వ పథకాలు వంటి ఎన్నో విషయాలపై అవగాహన కల్పించా. ఈ క్రమంలోనే రైతుల బాధలు, మహిళల స్థితిగతులు అర్థం చేసుకున్నా. రైతులూ, మహిళలూ, యువతనీ ఆహారరంగ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోమని ఎంత ప్రోత్సహించినా ధైర్యం చేసేవారు కాదు. దాంతో అందరికీ ఆదర్శంగా నిలబడాలని నేనే ఆ పని చేయాలనుకున్నా. ఈలోగా సీడ్ సెక్టార్‌లో ఇండో-జర్మన్ ప్రాజెక్టుకి తెలంగాణలో 'నేషనల్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్'గా అవకాశం వచ్చింది. ఆ విధులు నిర్వర్తిస్తూనే, మరో పక్క పరిశ్రమకు పునాదులు వేసుకున్నా. ఎన్నో బ్యాంకులకు తిరిగా. చివరికి నా ఆలోచనల్ని పరిగణనలోకి తీసుకుని.. పూచీకత్తు లేకుండానే ఓ ప్రైవేట్ బ్యాంక్ రూ.1.95 కోట్లు రుణంగా ఇచ్చింది. నా సొంత సొమ్ము 35 లక్షలు జోడించి చౌటుప్పల్‌లోని మల్కాపురం హరిత పారిశ్రామిక పార్కులో అగ్రిఘర్‌ని ఏర్పాటు చేశా.


**విలువ పెంచుతాం..** పంటలకు విలువ పెరగాలంటే వాటిని వివిధ రూపాల్లోకి మార్చి అమ్ముకోవాలి. మా దగ్గరికొస్తే ధాన్యం, పప్పులు, గింజలు, పండ్లు, కాయలు.. వంటి వాటిని ఎన్నిరకాలుగా మార్చొచ్చో చూపిస్తాం. వారే సొంతంగా ఎలా చేసుకోవచ్చో నేర్పిస్తాం. వాళ్ల ఊళ్లోనే సొంతంగా చేసుకోవడాన్నీ. మధ్యవర్తులు లేకుండా అమ్ముకునే విధానాల్నీ చెబుతాం. పండ్లు, కూరగాయలు నిల్వ ఉంటే కుళ్లిపోతాయని రైతులు తక్కువ రేటుకే అమ్ముతుంటారు. ఆ భయం లేకుండా ఎండబెట్ట నిల్వ చేసే పద్ధతులను నేర్పిస్తాం. ఆసక్తి ఉన్న వారికి సొంత యూనిట్ ఏర్పాటుకు బ్యాంకు రుణం ఎలా పొందాలీ. వ్యాపార ప్రణాళిక వంటివీ సూచిస్తాం. ఉచితంగా వ్యాపార మెలకువలు నేర్పిస్తే విలువుండదని, నామమాత్రపు రుసుము వసూలు చేయాలని నిర్ణయించుకున్నా. మా పరిశ్రమను మోడల్ యూనిట్‌గా మార్చి.. దీని ద్వారా రైతుల ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి నా సొంతంగా 'నెయిశా' బ్రాండ్‌ని తీసుకొచ్చా. ఈ పేరుతో సోలార్‌తో డ్రై, రెడీ టు ఈట్, రెడీ టు కుక్ ఉత్పత్తులెన్నో చేస్తున్నాం. మా పరిశ్రమ ద్వారా 30 మందికి ఉపాధి కల్పించడం సంతోషాన్నిస్తుంటుంది. ఇప్పటికే రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు శిక్షణ ఇచ్చా. రైతులు లాభాల బాట పట్టాలి. యువతకు ఊళ్లే ఉపాధినివ్వాలన్న లక్ష్యంతో మరిన్ని ప్రాంతాల్లో ఈ తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసే పనిలో ఉన్నా. ❑

# గంట నిద్ర తగ్గినా..

**రోజుకి ఒక వ్యక్తికి 8 గంటల నిద్ర అవసరం. దానిలో ఒక్క గంట తగ్గినా శరీరానికి మనం నిద్ర బాకీ పడ్డట్టే! ఏదో ఒక్కసారి అంటే ఎలాగోలా భర్తీ చేయొచ్చు. రోజూ అలాగే సాగుతోంటే.. అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అంటున్నారు నిపుణులు.**

❖ పనిపై అనాసక్తి.. చిన్నవాటికే కోపం.. గమనించారా? నిద్ర సరిపోకపోయినా ఈ సమస్యలొస్తాయి. పనులన్నీ పూర్తవ్వాలంటే ఉదయాన్నే లేవాలి. ఇక నిద్ర ఎలా సరిపోతుంది. అంటారా? ఉదయం తప్పనిసరి అయితే రాత్రి వేళలను మార్చుకోండి. మామూలుగా కంటే కనీసం గంట ముందు నిద్రకు ఉపక్రమించినా బాకీ తగ్గుతుంది కదా!

❖ మధ్యాహ్న వేళ నిద్ర మంచిదే! రోజంతా బిజీగా గడిపేవారైతే వీలు చూసుకొని కొద్దిసేపు నిద్రపోవడానికి ప్రయత్నించండి. ఇంట్లో ఉండేవారైతే మధ్యాహ్న భోజనమయ్యాక పడుకునే అలవాటుంటే ఆ సమయాన్ని వీలైనంత తగ్గించుకోండి. రాత్రి నిద్రే దేహానికి మేలు. శరీరం తనకు తాను రిపేర్ చేసుకునేదీ ఆ సమయంలోనే కాబట్టి. ఎక్కువ ప్రాధాన్యం దీనికే ఇవ్వండి మధ్యాహ్న నిద్ర మనం కునుకులానే ఉండాలి.



❖ ఒక్కోరోజు ఒంట్లోంచి జీవమంతా తీసేసినట్లు అలసటగా ఉంటుంది. పక్కమీద నుంచి లేవబుద్ధి అవదు. సరిపడని నిద్రా కొన్నిసార్లు నీరసానికి దారితీస్తుంది. అయినా బలవంతంగా లేస్తుంటాం. రోగనిరోధక శక్తి తగ్గి ఆరోగ్యంపై ప్రభావం పడగలదు. ఆ రోజుకి బాధ్యతలు ఎవరికైనా అప్పగించి నిద్రను భర్తీ చేసుకోండి. శరీరానికి ఉత్సాహం.. కుటుంబసభ్యులకీ ఇంటి బాధ్యత అలవాటు అవుతుంది. ❖ వారాంతాల్లో ఆలస్యంగా లేవడం.. ఉద్యోగినులకు అలవాటే? మిగతారోజుల్లో కరవైన దాన్ని ఆరోజు భర్తీ చేసుకుంటారు. అంత మాత్రాన శరీరమేమీ పుంజుకోదు. మిగతా రోజుల్లో పోగుపడిన బాకీ అలాగే ఉంటుంది. ఇది పెరగొద్దంటే రోజూ నిర్ణీత సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. ఇన్నిచేసినా కునుకు రావడం లేదు. నిద్ర సరిపోవడం లేదు అనిపిస్తే.. చిన్నవిషయమే అని తేలిగ్గా తీసేయక.. వైద్యులను సంప్రదించడం మేలు. ❑

## చెలి చిట్కా



నల్లదుస్తులపై సబ్బు మరకలు నివారించాలంటే. ఉతికాక వెనిగర్ కలిపిన నీళ్లలో జాడించి ఆరేయాలి.

# సహజ పరిమళాలివి..



ఈ కాలంలో చెమటకు తడిచిన దుస్తులు, మేజోళ్ల వాసనలు ఇబ్బంది పెడుతుంటాయి. వాటిని తొలగించడానికి మార్కెట్లో దొరికే రసాయన ఫ్రెషనర్లను వాడుతుంటాం. బోలెడంత ఖర్చేకాదు. గాఢత ఎక్కువై అనారోగ్యాలనూ తెచ్చిపెడతాయి. వంటింట్లో దొరికే కొన్ని వస్తువులతో ఇంట్లోనే ఎయిర్ ఫ్రెషనర్లను తయారు చేసుకోండిలా...

**కర్పూరం..** నాలుగైదు కర్పూరాలను తీసుకుని మెత్తగా పొడి చేసి సీసాలో వేసి.. దానిలో నాలుగైదు చుక్కల గులాబీనీరు వేసి గిలక్కొట్టండి. దీనికి కాస్త నీళ్లు కలిపి వాసనలు వచ్చే చోట స్ప్రే చేస్తే చాలు. ఇల్లు తాజా సువాసనలతో నిండిపోతుంది.

**అరోమా థెరపీ...** యాంటీ బ్యాక్టీరియల్, ఫంగల్, వైరల్ గుణాలు ఉండే యూకలిప్టస్, నిమ్మ, లావెండర్ నూనెలను తీసుకోండి. మరిగించిన నీటిలో రెండు మూడు చుక్కల నూనెను వేయండి. దాని నుంచే వచ్చే సువాసనలకు గదంతా పరిమళిస్తుంది.

**కాఫీ..** చెడు వాసనలను ఎదర్కొవడానికి కాఫీ మంచి ఆయుధం. కాఫీపొడిని అవెన్‌లో వేడిచేయండి. తర్వాత అవెన్ తలుపు తెరిచి ఉంచితే సరి. ఉల్లి, వెల్లుల్లి, చెత్త దుర్వాసనలు. ❑

# అందానికి బియ్యంపిండి

చర్మాకాంతికి బియ్యంపిండి చాలువనని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

రెండు టేబుల్ స్పూన్ల బియ్యం పిండిలో అదే పరిమాణంలో టీ డికాక్షన్, టేబుల్ స్పూన్ తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. గంట తర్వాత ముఖాన్ని గోరు వెచ్చని నీటితో కడుక్కుకంటే మృత కణాలు తొలగి చర్మం మృదువుగా మారుతుంది.



చల్లటి పాలతో కొంత బియ్యం పొడి కలిపి పేస్టులా చేసి.. ముఖానికి పట్టించాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. ఆపై చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. వారానికి ఒకసారైనా ఇలా చేస్తే.. ఒకటి లేదా రెండు నెలల తర్వాత చర్మం కాంతివంతం కావడాన్ని గమనించ వచ్చు. ఇలాచేస్తే కంటి కింద నల్లటి వలయాలు తొలగి పోతాయి.

అలాగే ముప్పావు కప్పు గులాబీ నీటిలో పావుకప్పు గ్లిజరిన్, ఒకటేబుల్ స్పూన్ చొప్పున వెనిగర్, తేనె కలిపి సీసాలో బద్ర పరచండి. దీన్ని సన్ స్క్రీన్ లోషన్‌గా ఉపయోగిస్తే మంచి ఫలితం వుంటుంది. టేబుల్‌స్పూన్ పాల పొడిలో, కొద్దిగా కీర దోసరసం, చెంచా పెరుగు కలిపి ముఖానికి రాసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే చర్మంపై మచ్చలు తొలగిపోతాయి. ❑

# జంతికలు కరకరలాడేలా ..

**జంతికలంటే చాలా మందికి ఇష్టం చేస్తుంటే మెత్తగా వస్తాయి. ఒక్కోసారి మరీ వేగిపోయి.. నములుతుంటే నోరు నెప్పెడుతుంది. గుల్లగా, కరకరలాడే జంతికలు రావడానికి చిట్కాలు..**

జంతికలు కరకలాడే రావడానికి చాలా పద్ధతులు ఉంటాయి. అందులో ఒక పద్ధతి ఇది. కప్పు బియ్యప్పిండికి.. రెండు కప్పుల సెనగపిండి తీసుకుని ఉండల్లేకుండా జల్లెడ పట్టుకోవాలి. రెండు చెంచాల వెన్నపూసని కాచి వేడిచేసి పిండిలో వేయ్యాలి. జంతికల పిండిని చన్నీళ్లతోకాక గోరువెచ్చని నీళ్లతో కలిపి చూడండి. పిండిని మరీ గట్టిగా, మరీ జారుగా కాకుండా కలపాలి. అలాగే ముద్ద కలిపిన



తర్వాత తడి వస్త్రంతో కప్పేయాలి. ఓ పదిహేను నిమిషాలు ఉంచిన తర్వాతే ఆ పిండిని వాడాలి. అలాగే వేయించేటప్పుడు జంతికలని ఎక్కువ సేపు నూనెలో ఉంచొద్దు. అలా ఉంచితే జంతికలు గట్టిగా ఉంటాయి. రంగుమారగానే జంతికల్ని బయటకు తీసేయాలి. జంతికలు మరీ లావుగా ఉండే గొట్టం నుంచి వేయొద్దు. అవి సరిగా వేగక మెత్తగా ఉంటాయి. పిండిలో చెంచా వాము వేసి చూడండి. చాలా రుచిగా ఉంటాయి. అజీర్తి సమస్యలు రాకుండా ఉంటాయి. ❑



# గాంధారి శాపం

**యుద్ధభూమిలో విగతజీవులై** పడి ఉన్న పుత్రులను, ఇతర కౌరవ వీరులను చూసిన గాంధారి దుఃఖానికి అంతులేకపోయింది. కృష్ణుణ్ణి చూసిరోదిస్తూ కౌరవ పాండవ యుద్ధాన్ని నివారించ లేకపోయావు. న్యాయాన్యాయాలు తెలిసిన సమర్థుడిని అయ్యుండీ మృదుమధుర మాటలతో పనులు చక్కబెట్టలేదు. దుర్యోధనుణ్ణి నాశనం చేయడానికే రాయబారం చేశావు. రాజ్యం బీడువారింది. నువ్వు చేసిన దారుణానికి నీ వైభవమంతా ఎలా నాశనమైపోతుందో చూడు! దాయాదులు వాళ్లలో వైరం పెంచుకుని చనిపోయేట్టు చేశావు. నీ దాయాదులు కూడా ఇలాగే కలహించుకుని నశిస్తారు. సరిగ్గా 36 సంవత్సరాల తర్వాత.. నీ దగ్గర ఎవరూ లేని సమయంలో దిక్కుమాలిన చావు చస్తావు. యాదవ స్త్రీలు భర్తల్ని, బంధువుల్ని పోగొట్టుకొని ఇలాగే కుమిలి కుమిలి ఏడుస్తారు. ఇది సత్యం అంటూ సుదీర్ఘ కాలం పతివ్రతగా గడిపిన పుణ్యఫలం వల్ల కలిగిన తపశక్తితో శపించింది గాంధారి. శ్రీకృష్ణుడు చిరునవ్వుతో యాదవులకు మునీశ్వరులు ఇచ్చిన శాపాన్నే మళ్లీ ఇచ్చావు. ఇదేమీ కొత్తది కాదు. యాదవులకు నాశనమె లాగూ తప్పదు. వాళ్లను దేవతలు కూడా చంపలేరు. కానీ వాళ్లలో వాళ్లు కొట్టుకుని మరణిస్తారని మునులు శాపమిచ్చారు అంటూ శాంతవదనంతోనే వివరించాడు. అటు మునులూ, ఇటు గాంధారీ ఇచ్చిన శాప ఫలితంగా ముసలం పుట్టుకతో యాదవ వంశం అంతమయ్యింది. ❑



ఆధ్యాత్మికం


# అభిప్రాయ భేదాలు సహజం

**భార్యాభర్తలన్నాక ఏదో విషయంలో** ఎప్పుడో ఒకప్పుడు అభిప్రాయ భేదాలు రావడం సహజం. ఒక్కోసారి గట్టిగా గద్దించినట్లు మాట్లాడినా.. అది క్షణికావేశం మాత్రమే. ఆ సందర్భం దాటగానే వాతావరణం మామూలైపోతుంది. అందుకే అది ఆత్మీయ బంధం. ఒకరు లేనిదే రెండోవారు లేనట్టే ఉంటుంది. ఆ ప్రేమ ఇంకిపోకుండా జీవితాంతం కొనసాగాలంటే కొన్ని సూత్రాలు పాటించ మంటున్నారు ఫ్యామిలీ కౌన్సెలర్లు...

**ఆశలు కుదించుకోవాలి..** భాగస్వామి నుంచి అతిగా ఆశిస్తున్నారా? పుట్టిన రోజుకు భారీ కానుక ఇవ్వాలి. దేశవిదేశాలకు పర్యటనకు తీసుకెళ్లాలిలాంటి కోరికలు తీరడంలేదా? అవేమీ దురాశలు కాదు, నిజమే. కానీ సెలవు రీత్యా, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కోసారి కుదరకపోవచ్చు. అనుకున్నది సాధ్యం కానంతలో నిరాశా నిస్పృహలకు గురికావద్దు. ఇచ్చింది చిరుకానుకైనా అందులో ఉన్న ఆత్మీయతను ఒడిసిపట్టుకోండి. వీలైనంత బడ్జెట్‌లో అవకాశం ఉన్న ప్రాంతానికి వెళ్లి ఆనందంగా గడపండి.

**చిరాకులూ పరాకులూ...** పనులూ బాధ్యతలతో అలసిపోతున్నారా? ఈ భారం మోయలేకపోతున్నానంటూ విసుక్కుంటున్నారా? పైగా మన అశాంతి భాగస్వామి మీదే చూపగలం కానీ పక్కింటి వాళ్ల మీద కాదుగా అనుకుంటున్నారా?! కానీ తరచుగా కోపతాపాలు చూపితే పర్యవసానంగా అవతలి వ్యక్తికీ అసహనం కలుగుతుంది. అప్పుడిక గొడవలూ ఘర్షణలూ తప్పవు. అందుకే నెమ్మదించండి. కోపానికి బదులు మీ బాధను, అంతర్మథనాన్ని వ్యక్తం చేయండి. పనుల్లో సాయం కావాలని అడగండి. చేయూత దొరుకుతుంది. ప్రశాంతత చేకూరుతుంది.

**పెళ్లి తర్వాత ప్రేమ..** భార్యాభర్తలంటే ఒకర్నొకరు నిందించుకోవడం, నిష్ఠూరాలాడటం ఉంటూనే ఉంటుంది. ప్రేమికులకు మల్లే సరసల్లాపాలు కుదరదులే. అనేవాళ్లూ ఉన్నారు. కొన్ని జంటల్ని చూస్తే అది నిజమే అనిపించినా వాళ్లనే ఎందుకు ఆదర్శంగా తీసుకోవాలి? పెళ్లయ్యాక ప్రేమెందుకు ఉండదు? పెళ్లి కోసం ఆత్మీయతను తాకట్టు పెట్టాలా ఏంటి? కనుక ఆదేం అసాధ్యం కాదు. అధిపత్యం చెలాయించడం, అవమానించడం, అవహేళన చేయడం అనే మూడు లక్షణాలను వదిలించుకోండి చాలు. ఎంచక్కా అన్యోన్యంగా ఉండొచ్చు. ❑



# జుట్టుకు గోరింటాకు !

పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి.. వీటన్నింటి ప్రభావం జుట్టుపై పడుతుంది. ఫలితంగా చుండ్రు, జుట్టు పొడిబారడం, రాలడం, నెరవడం, లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నియంత్రించాలంటే ఈ ప్రత్యేకమైన పూతలను ప్రయత్నించండి.

**ఒత్తుగా పెరిగేందుకు..** గోరింటాకుపొడి (హెన్నా) లో కొద్దిగా ఆలివ్‌నూనె కలిపి రాత్రంతా నానబెట్టాలి. మర్నాడు కాస్తంత చక్కెరవేసి తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత కడిగేయాలి. చుండ్రు పోయేందుకు హెన్నాలో కాస్తంత టీపొడి, నీళ్లు పోసి ఏడెనిమిది గంటలపాటు ఉంచాలి. ఆ తర్వాత తలకు రాయాలి. ఇలా చేసే ముందు కొబ్బరినూనె రాసుకుంటే మంచిది.

**నెరపు తగ్గేందుకు..** ఈ సమస్య తగ్గాలంటే.. కాస్తంత గోరింటాకు పొడిలో కొద్దిగా మెంతిపొడి వేసి, కొన్ని నీళ్లు పోసి బాగా కలిపి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత జుట్టుకు పట్టించి గంటాగి కడిగేయాలి. దీన్ని క్రమం తప్పకుండా వేసుకోవడం వల్ల నెరుపు క్రమంగా తగ్గుతుంది. ❑




**E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.**

**AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA:** (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. **VARUN:** (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. **PAVAN:** (NALGONDA) CALL: 8790902131. **SRI JAYARAMA:** (MEHABUBNAGAR) CALL: 8096998841. **WIN MOTORS:** (WARANGAL) CALL: 8688828002. **E-OUTLETS: ADARSHA:** (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. **PAVAN:** (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. **SRI JAYARAMA:** (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. **MITHRA AUTO:** (KHAMMAM) CALL: 8886063524. **SAI SERVICE:** (ZAHEERABAD) CALL: 7331168888. **HYDERABAD: ADARSHA:** (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. **KALYANI MOTORS:** (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. **GEM MOTORS:** (KONDAPUR) CALL: 9272506060. **ACER:** (TIRUMALGIRI) CALL: 9154073240. **AUTOFIN:** (BOWENPALLY) CALL: 040-67292222. **JAYABHERI:** (GACHIBOWLI) CALL: 8100823456. **PAVAN:** (SERILINGAMPALLY) CALL: 7093711199. **VARUN:** (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. **RKS:** (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. **MITHRA:** (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. **SAI SERVICE:** (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. **E-OUTLETS: SAI SERVICE:** (SANGAREDDY) CALL: 7331168888. **ADARSHA:** (SIDDIPET) CALL: 9581656633. **VARUN:** (MEDAK) CALL: 9703656111. **AUTOFIN:** (MEDCHAL) CALL: 8885040034. **PAVAN:** (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (Petrol- all variants except AGS). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. The Limited edition is due to the addition of the Accessories kit. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. The black glass shade on the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st July 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.